అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :297 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 10 - మే - 2026

## అందుకే సువేందుకు సీఎం పీఠం
### కుల, సంస్థాగత సమీకరణాల వ్యూహం



- బంగాల్ తొలి ఓబీసీ సీఎంగా సువేందు
- కమలదళానికి ఓటుబ్యాంకుగా మారిన మహిష్యులు, మతువాలు, రాజబన్షీలు
- ఇక నుంచి ఈ వర్గాలపై బీజేపీ అధిక ఫోకస్- సువేందు సారథ్యంలో బీజేపీ సంస్థాగత బలోపేతమే లక్ష్యం

ఢిల్లీ : బంగాల్ ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో శనివారం సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో బంగాల్ లో తొలి బీజేపీ సీఎంగా ఆయన రికార్డు సృష్టించారు.

### పార్టీలను చీల్చడానికే ఈడీ, సీబీఐ దాడులు
## బీజేపీపై కేజ్రీవాల్ ఫైర్

- పంజాబ్ మంత్రి సంజీవ్ అరోరా నివాసంలో ఈడీ దాడులు
- రాజకీయ నేతలను బెదిరించి బీజేపీలో చేర్చడమే ఈ దాడుల ఉద్దేశం

- అరవింద్ కేజ్రీవాల్ ఆరోపణలు



ఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) వంటి ఏజెన్సీలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని, వారిని బీజేపీలో చేరాలని బలవంతం చేస్తోందని మండిపడ్డారు. శనివారం పంజాబ్ మంత్రి సంజీవ్ అరోరా నివాసంలో ఈడీ దాడుల నేపథ్యంలో కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను, అవినీతి నిరోధానికి కాకుండా ప్రతిపక్ష పార్టీలను విచ్ఛిన్నం చేయడానికి వినియోగిస్తున్నారని కేజ్రీవాల్ ఆరోపించారు. రాజకీయ నేతలను బెదిరించి బీజేపీలో చేర్చడమే ఈ దాడుల అసలు ఉద్దేశమని ఆరోపించారు. సంజీవ్ అరోరాపై మిగతా..2లో

### ఎక్కువ సీట్లు గెలిచినా ప్రతిపక్షంలోనే‘- తమిళనాట ‘హంగ్‘ వేళ
## 1997 నాటి బీజేపీ నేత ప్రసంగం

- తమిళనాడులో అనిశ్చిత వేళ బీజేపీ నేత ప్రమోద్ మహాజన్ ప్రసంగం వీడియో వైరల్
- నాది అతిపెద్ద పార్టీ, ప్రతిపక్షంలో ఉన్నానని వ్యాఖ్యలు



ఢిల్లీ: తమిళనాడులో హంగ్ అసెంబ్లీ ఏర్పడటంతో అనూహ్య రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. హీరో విజయ్‌కు చెందిన టీవీకే 107 సీట్లతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించినా, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118ని చేరుకునేందుకు చెమటోడ్చాల్సి వచ్చింది. చివరకు 5 సీట్లు కలిగిన కాంగ్రెస్, 2 సీట్లు కలిగిన సీపీఐ, 2 సీట్లు కలిగిన సీపీఎం, 2 సీట్లు కలిగిన వీసీకేలతో చేతులు కలపాల్సి వచ్చింది. 59 సీట్లతో రాష్ట్రంలో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచిన డీఎంకే ఈ ప్రభుత్వంలో భాగం కాలేదు. 47 సీట్లు కలిగిన మూడో అతిపెద్ద పార్టీ అన్నా డీఎంకే సైతం ప్రతిపక్షంలో కూర్చునేందుకే రెడీ అయింది. ఈ తరుణంలో దివంగత బీజేపీ నేత ప్రమోద్ మహాజన్ 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో చేసిన ప్రసంగం వీడియో వైరల్ అవుతోంది. అందులోని అంశాలు హంగ్ సర్కారులోని సమీకరణాలను తేటతెల్లం చేసేలా, మిగతా..2లో

## కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు అంటే కాంగ్రెస్ అని సీఎం చెబుతున్నాడు



- కాంగ్రెస్ అంటే ముస్లింలు, ముస్లింలు అంటే కాంగ్రెస్ అని సీఎం స్పష్టంగా చెబుతున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఫైర్ అయ్యారు.
- వాళ్ల నాయకత్వం మెప్పుకోసం ఒక ఎజెండాగా తీసుకుని రేవంత్ రెడ్డి పదే పదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.
- కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు అంటే కాంగ్రెస్ అని సీఎం చెబుతున్నాడు: ఎంపీ లక్ష్మణ్ ఫైర్

### పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు
## అభివృద్ధి చేయాలన్న సీఎం

- ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ సరిపోదు
- ఆధునీకీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని సవాళ్లు
- నగరాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా అభివృద్ధిని మూడు విభాగాలుగా విభజించుకున్నట్లు వెల్లడి



హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని అన్నారు. అండర్‌పాస్, సర్ఫేస్ ఎలివేటెడ్ అనే త్రీ లెవల్ విధానాన్ని తీసుకురావాలని అన్నారు. మల్టీ ట్రాన్స్ పోర్ట్ సిస్టంను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు మల్టీ లెవల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామని అన్నారు. మిగతా..2లో

### అకాల వర్షాలతో నష్టాల్లో రైతులు..
## ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

- రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు.
- ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కోతల సీజన్ వచ్చినప్పుడల్లా రివ్యూ మీటింగ్‌లు పెట్టి రైతుల అవసరాలన్నీ తీర్చేవారని గుర్తుచేశారు.



సిద్దిపేట, మే 9: అకాల వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని.. కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ మండిపడ్డారు. శనివారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మిగతా..2లో

## ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ



ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు.
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న శశి భూషణ్ కుమార్‌కు జలవనరుల శాఖ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది.

అమరావతి, మే 9: ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఐఏఎస్ అధికారుల బదిలీలు, అదనపు బాధ్యతలపై శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న శశి భూషణ్ కుమార్‌కు జలవనరుల శాఖ బాధ్యతలు అప్పగించింది. జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్, మిగతా..2లో

## ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తున్నప్పుడు, బీసీలను ఎందుకు విస్మరిస్తున్నారు?



- బీసీ కులగణన కోసం నిరాహారదీక్షకు కూర్చున్న వీహెచ్
- జనగణలో బీసీల కోసం ఒక కాలమ్ చేర్చాలని డిమాండ్
- మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీలకు సబ్ కోటా కేటాయించకపోవడాన్ని తప్పుబట్టిన వీహెచ్

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు బీసీ కులగణన డిమాండ్‌తో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ రేపటి తెలంగాణ పర్యటనను లక్ష్యంగా చేసుకుని వీహెచ్ ఈ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీల కోసం ప్రత్యేకంగా ఒక కాలమ్‌ను చేర్చాలని, వారి జనాభా ప్రాతిపదికన న్యాయం చేయాలని వీహెచ్ డిమాండ్ చేశారు. మిగతా..2లో

## విధ్వంసం నుంచి వికాసం వైపుకు ఏపీ



- 23 నెలల కూటమి పాలనలో భయపెట్టే రాజకీయాలకు ముగింపు పలికి, భరోసా కలిగించే పరిపాలన అందుతోందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు.
- వైజాగ్ అంటే ఒకప్పుడు గంజాయి గుర్తొచ్చేదని.. నేడు గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు గుర్తుకొస్తున్నాయన్నారు.

### ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని
## కొనసాగిస్తున్నాం

వీఎంఆర్డీఏ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్‌పై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్ విషయంలో అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.



విశాఖపట్నం, మే 09: వీఎంఆర్డీఏ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్‌పై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మిగతా..2లో

### గిరిజనులకు గుడ్ న్యూస్..
## 699 ప్రాజెక్టులకు అనుమతులు



విశాఖపట్నం సర్కిల్‌లోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది...

అమరావతి : విశాఖపట్నం సర్కిల్‌లోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అటవీ సంరక్షణను పాటిస్తూనే, మారుమూల ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు వీలుగా మొత్తం 699 ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసింది. పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా గిరిజన గ్రామాల పురోభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టింది.

అబద్ధపు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు: మాజీ మంత్రి రోజా హెచ్చరిక

రవాణా రంగానికి ప్రాధాన్యత మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

## ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ

ఫుల్ అడిషనల్ ఛార్జ్ బాధ్యతల నుంచి సీఎస్ సాయి ప్రసాద్‌కు ప్రభుత్వం రిలీఫ్ ఇచ్చింది. పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు జీఓ ఆర్టీ నెంబర్ 918ను సీఎస్ జి.సాయి ప్రసాద్ జారీ చేశారు.

## గిరిజనులకు గుడ్ న్యూస్..

## 699 ప్రాజెక్టులకు అనుమతులు

ఈ అనుమతుల్లో భాగంగా రవాణా రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ 528 రోడ్డు పనుల కోసం 372.056 హెక్టార్ల అటవీ భూమిని కేటాయించారు. అలాగే కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు 132 టవర్ల నిర్మాణానికి (14.185 హెక్టార్లు), ఇంటర్నెట్ సౌకర్యాల కోసం 18 ఆప్టికల్ ఫైబర్ కేబుల్ ప్రాజెక్టులకు (3.120 హెక్టార్లు) గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

పొన్నూరులో సంచలనం.. ఒకేసారి 31మంది టీడీపీ నేతలపై కేసు

### త్వరగా పూర్తికి ప్రణాళికలు

వీటితో పాటు ప్రజారోగ్యం, తాగునీటి అవసరాల కోసం 21 పథకాలకు 4.201 హెక్టార్ల స్థలాన్ని అటవీ శాఖ కేటాయించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా గిరిజన ప్రాంతాల్లో రవాణా, సమాచార మార్పిడి, స్వచ్ఛమైన తాగునీటి సమస్యలు పరిష్కారం కానున్నాయి. అటవీ నిబంధనలకు లోబడి ఈ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించారు.

## పార్టీలను చీల్చడానికే ఈడీ, సీబీఐ దాడులు

## బీజేపీపై కేజ్రీవాల్ ఫైర్

ఈడీ చర్యలు కూడా అదే దిశలో భాగమని పేర్కొన్నారు. ఇక, సంజీవ్ అరోరాకు సంబంధించిన పలు ప్రాంతాల్లో ఈడీ అధికారులు శనివారం సోదాలు నిర్వహించారు. రూ.100 కోట్ల మనీలాండరింగ్ కేసుకు సంబంధించిన విచారణలో భాగంగా ఈ దాడులు చేపట్టినట్లు సమాచారం. దిల్లీ, గురుగ్రామ్, చండీగఢ్ ప్రాంతాల్లోని ఐదు ప్రాంగణాల్లో ఈ దాడులు నిర్వహిస్తున్నారు.

### 'ఈడీ దాడుల అనంతరం మిత్తల్ ను బీజేపీలో చేర్చుకున్నారు'

మరోవైపు, గత నెలలో అశోక్ మిత్తల్ ఇంటిపై జరిగిన ఈడీ దాడుల గురించి కూడా కేజ్రీవాల్ ప్రస్తావించారు. ఈడీ దాడులు చేసిన మరుసటి రోజే అశోక్ మిత్తల్ ను బీజేపీలో చేర్చుకున్నారని ఆయన గుర్తు చేశారు. అంటే, ఈడీ సోదాల అసలు ఉద్దేశం అక్రమ సంపద వెలికితీయడం కాదని, కేవలం ఆయన్ను దెబ్బతీసి, బీజేపీలోకి చేర్చుకోవడం కోసమే ఆ దాడులు జరిగాయని ఆరోపించారు. అయితే, సంజీవ్ అరోరా ఇంట్లో కూడా కొద్ది రోజుల క్రితం సోదాలు జరిగాయని, అయితే ఆయన బీజేపీలో చేరకపోవడంతో మళ్లీ మరోసారి ఈడీ దాడులు నిర్వహిస్తోందని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

## పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా

## మౌలిక వసతులు అభివృద్ధి చేయాలన్న సీఎం

ఔటర్ రింగు రోడ్డు క్యూర్ ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. ఓఆర్ఆర్ బయట, ఆర్ఆర్ఆర్ లోపల ఉన్న ప్యూర్ ఏరియాను తయారీ రంగంగా, ఆర్ఆర్ఆర్ బయట ఉన్న రేర్ ఏరియాను అగ్రికల్చర్ సెక్టారుగా గుర్తించామని తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని అన్నారు.

## కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు

## అంటే కాంగ్రెస్ అని సీఎం చెబుతున్నాడు

ఢిల్లీ: కాంగ్రెస్ అంటే ముస్లింలు, ముస్లింలు అంటే కాంగ్రెస్ అని సీఎం స్పష్టంగా చెబుతున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఫైర్ అయ్యారు. వాళ్ల నాయకత్వం మెప్పుకోసం ఒక ఎజెండాగా తీసుకుని రేవంత్ రెడ్డి పదే పదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. వారి మంత్రి వర్గ సభ్యులు కూడా అదే రీతిలో ప్రవర్తిస్తున్నారని అన్నారు. జాతీయ స్థాయిలో ఉన్న కాంగ్రెస్ నాయకత్వం సైతం హిందువులను కించపరిచేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. గుజరాత్ ప్రభుత్వం సోమనాథ్ ఆలయ సమగ్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తూ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోందని ప్రశంసించారు. ఇదిలా ఉంటే ఇటీవల జరిగిన ఓ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అంటే ముస్లింలు, ముస్లింలు అంటే కాంగ్రెస్ అంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణలో ముస్లిం వ్యతిరేఖ పార్టీలకు అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో బీజేపీ వల్ల ముస్లింలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఏపీలో చంద్రబాబుతో పొత్తు ద్వారా బీజేపీ అడుగుపెట్టిందని వ్యాఖ్యానించారు. దీంతో రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. బీజేపీ నేతలు ఆయన వ్యాఖ్యలకు కౌంటర్లు ఇస్తున్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తున్నప్పుడు,

## బీసీలను ఎందుకు విస్మరిస్తున్నారు?

ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తున్నప్పుడు, బీసీలను ఎందుకు విస్మరిస్తున్నారని ఆయన కేంద్రాన్ని ప్రశ్నించారు. బీసీలకు కూడా ఉద్యోగ, విద్యా రంగాల్లో సరైన వాటా దక్కాలని స్పష్టం చేశారు. బీసీల కులగణనపై స్పష్టమైన నిర్ణయం తీసుకున్న తర్వాతే ప్రధాని మోదీ తెలంగాణలో అడుగుపెట్టాలని ఆయన అల్టిమేటం ఇచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీలకు సబ్-కోటా కేటాయించకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలు ఈ విషయంపై కేంద్రంపై ఒత్తిడి తేవాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా పర్యటించి బీజేపీ తీరును ఎండగడతానని ఆయన హెచ్చరించారు.

## అధికారానికి మించి ఆదర్శం..

## తమిళ రాజకీయాల్లో స్టాలిన్ ప్రత్యేకత

తమిళనాడులో అధికారం కంటే ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యం ఇస్తూ, కక్ష రాజకీయాలకు దూరంగా ఆదర్శ నాయకుడిగా నిలుస్తున్న ఎం.కే. స్టాలిన్ రాజకీయ వైఖరిపై ప్రత్యేక విశ్లేషణ.

తమిళనాడులో విజయ్ సృష్టించిన రికార్డు విశేషాలనే మనం చెప్పుకొంటున్నాం, చర్చిస్తున్నాం. నిజానికి స్టాలిన్ గురించి కూడా అంతకంటే గొప్పగానే మాట్లాడుకోవాలి. పూర్వ కాలంలో రాజ్యాలను మలుపుకొన్నట్టుగా, వర్తమాన కాలంలో రాష్ట్రాలను సాధించుకో వడంలో ఎన్నెన్నో అనైతికథలు వింటున్నాం. ఆ ప్రకారం తిరిగి అధికారం చేజిక్కించుకునే అవకాశం ఉన్నప్పటికీ స్టాలిన్ ఆ దిశగా ఏమాత్రం ధ్యాస పెట్టకుండా పాలిటిక్స్‌లో ఆరోగ్యకరంగా, ఆదర్శ ప్రాయంగా వ్యవహరిస్తున్నారు. ఎంతో ఫెయిర్‌గా తమిళనాట నవీన రాజకీయాలకు చిరునామాగా నిలుస్తున్నారు స్టాలిన్.

కక్షపూరిత రాజకీయాలకు పోకుండా..

తాను 2021లో ముఖ్యమంత్రి అయి అవడంతోనే చాలా హుందాగా, బాధ్యతాయుతంగా, నిర్మల విధానాలు అవలంబించారు స్టాలిన్. తమిళనాడులో అమ్మగా పేరొందిన జయలలిత పేరిట ఉన్న అమ్మ క్యాంటీన్లను అలానే ప్రజలకు అందుబాటులో ఉంచారు. పేరు, ఫొటోలు మార్చలేదు. జయలలిత ఫొటోలు గల సంక్షేమ పథకాల సామగ్రిని కూడా యథావిధిగా పంపిణీ చేయించారు. రాజకీయ ప్రచార యావ కోసం ప్రజా ధనాన్ని ఎక్కడా వృథా కానివ్వలేదు. జయలలిత ఫొటోలపై ఈర్ష్య అసూయ ద్వేషాలు తనలో పొడ సూపనీయలేదు. ఆ విధంగానే కాదు, తమిళనాట 40 ఏళ్ల సాధారణమైన కక్ష, ద్వేషపూరిత రాజకీయాల జోలికి పోలేదు.

ఓడిన మరుదినమే ప్రజల వద్దకు..!

తన పరిపాలనలో సామాజిక సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే నీటి ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్లు వంటి సౌలభ్యాలను దరిచేర్చారు. కొన్ని అంశాల్లో విభేదిస్తూ తన కచ్చితత్వంతో విమర్శలు ఎదుర్కొన్నారే కానీ, తమిళనాట పాలన, రాజకీయాలను భ్రష్టు పట్టించలేదు. ఇప్పుడు అధికారం కోల్పోయి, తన పార్టీ డీఎంకే ప్రధాన ప్రతిపక్షం స్థితిలోకి చేరింది. ఇక్కడ మరీ విషాదం, బాధాకరం ఏమంటే.. అసెంబ్లీకి పోటీలో తాను స్వయంగా ఓటమి పాలవడం.

అనైతిక ఎత్తులపై ఆసక్తి లేని నేత!

అయినప్పటికీ తాను పోటీ చేసి, పరాజయం పాలైన నియోజకవర్గానికి మరుసటి రోజే వెళ్లారు. ప్రజలను కలిశారు. ఓటేసిన పౌరులకు కృతజ్ఞతలు చెప్పారు. ఓడిపోయినప్పటికీ తమ వద్దకు స్టాలిన్ రావడంతో కార్యకర్తలు, ప్రజలు కన్నీటి పర్యంతం అయ్యారు. పేరుకు తగ్గట్టుగానే ఉక్కు మనిషి అయినా స్టాలిన్ కూడా ఆ క్షణాల్లో భావో ద్వేగానికి లోనయ్యారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో, ముఖ్యమంత్రి పీఠం ఎక్కడంలో టీవీకే విజయ్‌కి 11 మంది ఎమ్మెల్యేలు తక్కువై తమిళనాట రాజకీయ అనిశ్చితి ప్రస్తుతం నెలకొంది. ఈ స్థితిలో తనకు అవకాశం ఉన్నప్పటికీ రాజకీయంగా సొమ్ము చేసుకునే అనైతిక ఎత్తులపై స్టాలిన్ ఆసక్తి చూపడం లేదు.

విజయ్‌కి సలహాలు ఇస్తూనే...

కూటమి ధర్మాన్ని విస్మరించి కాంగ్రెస్ పార్టీ స్టాలిన్‌ను సంప్రదించకుండానే విజయ్‌కి మద్దతు ప్రకటించింది. వామపక్షాలు, ఇతర రెండు పార్టీలతో స్టాలిన్ సమావేశమై టీవీకేకు మద్దతు అంశంలో స్వేచ్ఛగా నిర్ణయం తీసుకోవాలని తేల్చి చెప్పడం ద్వారానూ తన పెద్ద మనసును చాటుకున్నారు. అత్యధిక స్థానాలు సాధించిన పార్టీయే పాలన చేయాలనే సూక్ష్మాన్ని, తమిళ ప్రజల తీర్పు సారాన్ని మనసా, వాచా కర్మణా గౌరవిస్తూ అందుకు అనుగుణంగానే ఆయన ప్రతి దశలోనూ మెదులుతున్నారు. పైగా ఇప్పటి దాకా చేసిన ముఖ్యమంత్రి అనుభవం, వాస్తవ ఖజానా పరిస్థితి ప్రకారం విజయ్‌కి చక్కని సలహాలు ఇస్తున్నారు..

# విధ్వంసం నుంచి వికాసం వైపుకు ఏపీ: మంత్రి సంధ్యారాణి

## మొదటి పేజి తరువాయి



అమరావతి, మే 9: విధ్వంస పాలన నుంచి వికాస పాలన వైపు రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... 23 నెలల కూటమి పాలనలో భయపెట్టే రాజకీయాలకు ముగింపు పలికి, భరోసా కలిగించే పరిపాలన అందుతోందన్నారు. వైసీపీ హయాంలో ప్రజల సమస్యలు చెప్పుకోవడానికే భయపడేవారని.. నేడు ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. వైజాగ్ అంటే ఒకప్పుడు గంజాయి గుర్తొచ్చేదని.. నేడు గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు గుర్తుకొస్తున్నాయని మంత్రి అన్నారు. అరకు, పాడేరు ప్రాంతాల్లో గంజాయి తోటల స్థానంలో కాఫీ తోటలు విస్తరిస్తున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రకు రైల్వే జోన్ సాధించడం కూటమి ప్రభుత్వ చరిత్రాత్మక విజయంగా చెప్పుకొచ్చారు. యువత చేతిలో ఆయుధాలు కాదు.. ఉద్యోగాలు, నైపుణ్యాలు, అవకాశాలు ఉండాలనేదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడం రాష్ట్ర చరిత్రలో గొప్ప సంఘటనన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కేంద్ర సహకారంతో వేల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని సంధ్యారాణి అన్నారు. గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి కఠిన చర్యలు చేపట్టామని తెలిపారు. జగన్‌కు ఇంట్లో వారిపైనే గౌరవం లేదని.. ఇక ప్రజలపై గౌరవం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. అధికార దాహం కోసం యువత చేతికి కత్తులు, గొడ్డళ్లు ఇచ్చే వైసీపీ నేతల మోసపూరిత మాటలకు బలికావొద్దని.. కోడికత్తి శ్రీను ఉదంతాన్ని గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. సూపర్ 6 పథకాలు గిరిజనులకు ఎంతగానో తోడ్పడుతున్నాయని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.

# అకాల వర్షాలతో నష్టాల్లో రైతులు.. ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

## మొదటి పేజి తరువాయి

అల్లిపూర్ సొసైటీ వద్ద పొద్దు తిరుగుడు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని విమర్శించారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కోతల సీజన్ వచ్చినప్పుడల్లా రివ్యూ మీటింగ్‌లు పెట్టి రైతుల అవసరాలన్నీ తీర్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం సీఎంతో పాటు మంత్రులు కూడా రివ్యూ చేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. వడ్లు, పొద్దు తిరుగుడు, మక్కలు ఎలా కొనుగోలు చేస్తున్నారో చూడడానికి ఒక్క మంత్రి కూడా రైతుల దగ్గరికి రాలేదని మాజీ మంత్రి ఫైర్ అయ్యారు. ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైన పని మరేముంటుందని ప్రశ్నించారు. సిద్దిపేట, చిన్నకోడూరు మండలాల్లో సన్‌ఫ్లవర్ రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అని తేడా లేకుండా రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయాలని చెబుతున్నారని.. పంట మార్పిడి చేస్తే కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి రైతులపై పట్టింపు లేదని.. మూడు పంటలకు రైతుబంధు కూడా ఇవ్వలేదని హరీశ్ విమర్శించారు. ఢిల్లీకి లేఖలు రాయడం మాని, వెంటనే పండిన పంటను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సూర్యాపేట, సిద్దిపేట, జాలి తదితర ప్రాంతాల్లో వడ్లను బి గ్రేడ్ పేరుతో, తరుగు పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి.. మాటలు బంద్ చేసి ఐకేపీ సెంటర్ దగ్గరికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలి. 40 రోజులుగా సన్‌ఫ్లవర్ కొనుగోలు చేయకపోవడంతో పంటకు చెదలు పడుతున్నాయి' అని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఎక్కువ సీట్లు గెలిచినా ప్రతిపక్షంలోనే'- తమిళనాట 'హంగ్' వేళ 1997 నాటి బీజేపీ నేత ప్రసంగం

## మొదటి పేజి తరువాయి



తమిళనాడు ప్రస్తుత పరిణామాలకు అద్దంపట్టేలా ఉన్నాయి. ఆ వివరాలను తెలుసుకుందాం.

13 రోజుల్లోనే వాజ్‌పేయి రాజీనామా

హెచ్‌డీ దేవెగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో ప్రమోద్ మహాజన్ ప్రసంగించారు. ఆ ప్రసంగంలో ఆయన పదునైన పరిశీలనలతో పాటు హాస్యభరిత వ్యాఖ్యానాలూ ఉన్నాయి. ఈ ప్రసంగం గురించి తెలుసుకునే ముందు మనం ఆనాటి రాజకీయ సమీకరణాలపై ఒక అవగాహనకు రావాలి. 1996 లోక్‌సభ ఎన్నికలలో ఏ పార్టీ కూడా సంపూర్ణ మెజారిటీని సాధించలేదు. బీజేపీ 161 సీట్లతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ అటల్ బిహారీ వాజ్‌పేయిని ఆహ్వానించారు. శివసేనతో సహా అప్పటికే ఉన్న తన మిత్రపక్షాలతో కలిసి బీజేపీ సుమారు 194 సీట్లను సాధించగలదని వాజ్‌పేయి అంచనా వేశారు. తమకు టీడీపీ, డీఎంకే, ఏజీపీ వంటి ప్రాంతీయ పార్టీల మద్దతు సైతం లభిస్తుందని ఆయన ఆశించారు. అయితే, ఆ పార్టీలు లౌకికవాదాన్ని సాకుగా చూపించి బీజేపీకి మద్దతు ఇచ్చేందుకు నో చెప్పాయి. ఇక తమ ప్రభుత్వానికి మెజారిటీ లేదని స్పష్టమైనప్పుడు, వాజ్‌పేయి ఒక ముఖ్యమైన ప్రసంగం చేసి 13 రోజుల తర్వాత (1996, మే 28న) రాజీనామా చేశారు.

దేవెగౌడ సర్కారు కూలుతున్న వేళ ప్రసంగం

ఈనేపథ్యంలో కాంగ్రెస్ సహా అన్ని ప్రాంతీయ పార్టీలు కలిసి యునైటెడ్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేశాయి. ఈ కూటమికి కాంగ్రెస్ పార్టీ బయటి నుంచి మద్దతు ఇచ్చింది. ఈ కూటమి తరఫున ప్రధానమంత్రి అయ్యే అవకాశం కన్నడ రాజకీయ దిగ్గజం హెచ్‌డీ దేవెగౌడకు లభించింది. 1996 జూన్ 1న భారత ప్రధానమంత్రిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. 1997లో నాటి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు సీతారాం కేసరి, అప్పటి ప్రధాని దేవెగౌడ మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. దేవెగౌడ తనకు తగినంత గౌరవం ఇవ్వడం లేదని సీతారాం కేసరి భావించారు. తనపై ఉన్న పాత కేసులలో దేవెగౌడ ప్రభుత్వం సీబీఐని రెచ్చగొడుతోందని సీతారాం కేసరి అనుమానించారు. ఈ ఒత్తిడిని తగ్గించుకోవడానికి మద్దతు ఉపసంహరించుకోవడమే సరైన మార్గమని ఆయన నిర్ణయించుకున్నారు. 1997 మార్చి 30న కాంగ్రెస్ మద్దతును ఉపసంహరించుకోవడంతో దేవెగౌడ ప్రభుత్వం పడిపోయింది. ఏప్రిల్ 11న దేవెగౌడ విశ్వాస తీర్మానంలో ఓడిపోయి రాజీనామా చేశారు. ఈ విశ్వాస తీర్మానం సందర్భంగానే దివంగత బీజేపీ నేత ప్రమోద్ మహాజన్ లోక్‌సభలో అద్భుత ప్రసంగం చేశారు.

'నాది అతిపెద్ద పార్టీ.. ప్రతిపక్షంలో ఉన్నాను'

'నేను ప్రమోద్ మహాజన్. లోక్‌సభ సభ్యుడిని. నేను అతిపెద్ద పార్టీకి చెందినవాడిని, అయినా ప్రతిపక్షంలో ఉన్నాను. కాంగ్రెస్ ఎంపీ బల్లవ్ పాణిగ్రాహి రెండో అతిపెద్ద పార్టీకి చెందినవారు. ఆ పార్టీ ప్రభుత్వంలో లేకపోయినా దానికి మద్దతు ఇస్తోంది. సీపీఐ(ఎం) ఎంపీ ఎంఏ బేబీ మూడో అతిపెద్ద పార్టీకి చెందినవారు. యునైటెడ్ ఫ్రంట్ కూటమిలో ఉన్నా, ఆయన ప్రభుత్వంలో లేరు. ఎంపీ రమాకాంత్ ఖలప్ ఆయన పార్టీ (మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ)లోని ఏకైక సభ్యుడు. అయినప్పటికీ ఈ ప్రభుత్వంలో భాగంగా ఉన్నారు. ఇదెంతో విచిత్రమైన వైరుధ్యం. ఎందుకంటే అతిపెద్ద పార్టీ ప్రతిపక్షంలో ఉంది. కేంద్ర మంత్రి మండలిలో ఒకే ఒక ఎంపీని కలిగిన పార్టీ ఉంది. అంటే చిన్నచిన్న పార్టీలు కూడా ప్రభుత్వాన్ని శాసిస్తున్నాయి. ఇకపై ఇలాంటి మరిన్ని ఆశ్చర్యకరమైన పరిణామాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి. పెద్దదే అయినప్పటికీ విచ్ఛిన్నమైన కూటమికి నాయకుడిగా దేవెగౌడ నిలిచారు' అని ప్రమోద్ మహాజన్ పేర్కొన్నారు.

విచిత్ర వివాహంలా యునైటెడ్ ఫ్రంట్ కూటమి

'ఈ కేంద్ర ప్రభుత్వం మనుగడ గురించి ఆందోళన వ్యక్తమవుతున్నప్పటికీ, ప్రధానమంత్రిగా ఉన్న దేవెగౌడ నిశ్చింతగా నిద్రపోతున్నట్లు చాలాసార్లు కనిపించారు. యునైటెడ్ ఫ్రంట్ కూటమి ఏర్పాటే ఒక విచిత్రమైన వివాహంలా కనిపించింది. ఇందులో పెళ్లికొడుకు (దేవెగౌడ), పెళ్లికూతురి తండ్రి (కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం కేసరి) మొదటి రోజు నుంచే ఒకరితో ఒకరు తలపడటం మొదలుపెట్టారు. హనీమూన్ మొదలుకాకముందే, వారు విడాకుల అంచుకు చేరుకున్నారు. బయటి నుంచి మద్దతు ఇవ్వడం అంటే, ఎవరో మీ నిచ్చెనను పట్టుకొని, మీరు చివరి మెట్టుకు చేరుకోగానే దాన్ని లాగేయడం లాంటిది. ఇది మద్దతులా కాకుండా, ప్రభుత్వాన్ని కూలదోయడానికి చేస్తున్న సన్నాహంలా కనిపిస్తోంది' అని ప్రమోద్ మహాజన్ వ్యాఖ్యానించారు.

# అందుకే సువేందుకు సీఎం పీఠం- కుల, సంస్థాగత సమీకరణాల వ్యూహం

## మొదటి పేజి తరువాయి

బంగాల్ బీజేపీలో ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన ఎమ్మెల్యేలు చాలామందే ఉన్నారు. కానీ ఆర్ఎస్ఎస్ నేపథ్యం లేని సువేందు అధికారినే సీఎంగా బీజేపీ పెద్దలు ఎంపిక చేయడానికి కారణం ఏంటి? రాజకీయ, వ్యూహాత్మక, సామాజిక సమీకరణాలు ఏంటి? పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు సువేందు సారథ్యంలో ఇప్పుడు బీజేపీ ఏ వర్గాలు, ప్రాంతాలపై ఫోకస్ పెట్టనుంది? అసలు ఇప్పుడు బీజేపీ ముందున్న లక్ష్యాలు ఏంటి 2021లో నందిగ్రామ్‌లో, 2026లో భవానీపూర్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీని ఓడించడం ద్వారా రాజకీయాల్లో తన స్థాయిని సువేందు పెంచుకున్నారు. ఈ సంచలన విజయాలకు బహుమతిగా ఇప్పుడు సీఎం పదవి ఆయన్ను వరించింది. దీంతోపాటు సామాజిక సమీకరణాల పరంగా, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలనే దీర్ఘకాలిక లక్ష్యంతో సువేందుకు కమలదళం పట్టం కట్టింది.

### తొలి ఓబీసీ సీఎంగా సువేందు

బయటి పార్టీ, ఉన్నత వర్గాల పార్టీ అనే రాజకీయ అపవాదును బంగాల్‌లో చెరుపుకునే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఈ రాష్ట్రంలో తొలి బీజేపీ సీఎం అయ్యే అవకాశాన్ని ఓబీసీ వర్గంలోని మహిష్యా కులానికి చెందిన సువేందు అధికారికి ఇచ్చింది. దీంతో బంగాల్ తొలి ఓబీసీ సీఎంగా ఆయన రికార్డును సృష్టించారు. శుక్రవారం కోల్‌కతాలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్వయంగా ప్రకటించారు. సువేందు అధికారి ముఖ్యమంత్రి అయితే బంగాల్‌లో బీజేపీ పూర్తిస్థాయిలో సంస్థాగతంగా బలోపేతం అవుతుందని నాయకత్వం భావిస్తోంది. బంగాల్ జనాభాలో సుమారు 10 శాతానికిపైగా మహిష్యా కులస్తులు ఉన్నారు. సువేందు అధికారి ఈ కులానికి చెందిన నాయకుడే. ఆయనకు సీఎంగా అవకాశాన్ని ఇవ్వడం ద్వారా మహిష్యా కులస్తులతో పాటు యావత్ ఓబీసీ వర్గం మనసులను బీజేపీ గెల్చుకుంది. ఇప్పటివరకు బంగాల్‌కు సీఎంలు అయిన నేతల జాబితాను చూస్తే, దాదాపు అందరూ బ్రాహ్మణ, కాయస్థ లేదా బైద్య వంటి అగ్రవర్ణాలకు చెందినవారే ఉన్నారు.

### బీజేపీ విజయానికి కారణం ఈ వర్గాలే!

2026 బంగాల్ ఎన్నికల తీర్పుతో ఒక విషయం స్పష్టమైంది. ఇప్పుడు బంగాల్ సచివాలయానికి దారిని చూపించేది ఓబీసీ కులాలు, వ్యవసాయ వర్గాల ప్రజలేనని వెల్లడైంది. సువేందు అధికారి ప్రాతినిధ్యం వహిస్తున్న మహిష్య సామాజిక వర్గం (ఓబీసీ) దక్షిణ బంగాల్‌లో బీజేపీకి అండగా నిలిచింది. మహిష్యులు ఒక ఆధిపత్య వ్యవసాయ కులం. వీరు మేదినీపూర్ ప్రాంతంలో, దక్షిణ బంగాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఉన్నారు. మైనారిటీల ఏకీకరణ వైపు టీఎంసీ మొగ్గు చూపడంతో తాము పక్కకు నెట్టబడ్డామని వారు భావించారు. అందుకే టీఎంసీ కంచుకోటలుగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో ఈసారి బీజేపీ విజయానికి ఓబీసీ వర్గాలు అండగా నిలిచాయి. సువేందు అధికారి తనను తాను ఒక సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన భూమిపుత్రుడిగా చిత్రించుకోవడంలో సఫలమయ్యారు. ఇక ఎస్సీ వర్గాలైన నమశూద్ర (మతువా), రాజబన్షీ వంటి వర్గాలు తమ పౌరసత్వం, ఆత్మగౌరవం కోసం బీజేపీని ఎంచుకున్నాయి. దాదాపు 68 ఎస్సీ రిజర్వుడ్ స్థానాల్లో బీజేపీ క్లీన్ స్వీప్ చేయడం దీనికి నిదర్శనం.

### ఓబీసీ, మతువా, రాజబన్షీలపై ఫోకస్

బంగాల్‌లో బీజేపీ కేవలం భద్రలోక్ సామాజిక వర్గానికే పరిమితమని తొలుత భావించేవారు. భద్రలోక్ వర్గంలో బ్రాహ్మణ,



కాయస్థ, బైద్య కులాలు ఉన్నాయి. బంగాల్ రాజకీయాలను దశాబ్దాల పాటు భద్రలోక్ వర్గం నేతలే శాసించారు. జ్యోతి బసు నుంచి మమతా బెనర్జీ వరకు సీఎంలు అయిన వారిలో సింహభాగం మంది భద్రలోక్ వర్గీయులే. మమతా బెనర్జీ బంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. జ్యోతి బసు సంపన్న బంగాలీ కాయస్థ కుటుంబంలో జన్మించారు. ఇప్పుడు బీజేపీ బంగాల్ రాజకీయాల్లో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. సీఎం పదవిని తొలిసారిగా ఓబీసీ వర్గం నేత సువేందు అధికారికి కేటాయించింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీని ఆశీర్వదించిన ఓబీసీల రుణాన్ని ఈవిధంగా కమలదళం తీర్చుకుంటోంది. తాము భద్రలోక్ వర్గానికే పరిమితం కాదని, అన్ని వర్గాలకూ రాజకీయ అవకాశాల్ని కల్పిస్తామనే సంకేతాల్ని షెడ్యూల్డ్ కులాల(ఎస్సీ) కేటగిరీలోని నమశూద్ర (మతువా), రాజబన్షీ వర్గాల్లోకి పంపింది. రాష్ట్రంలోని మొత్తం 294 అసెంబ్లీ స్థానాల్లో సుమారు 80 నుంచి 100 సీట్లలో గెలుపోటములను నమశూద్ర (మతువా), రాజబన్షీ వర్గాలే నిర్ణయిస్తాయి. ఈ రెండు కీలక వర్గాల మద్దతు లభించబట్టే ఈ ఎన్నికల్లో బీజేపీ 207 సీట్లను గెల్చుకోగలిగింది.

# ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం

## మొదటి పేజి తరువాయి

మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామని మంత్రి వెల్లడించారు. నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు రాగా రెండవ సారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. 'హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి



నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న జనసేన యువనేత మండలనేని చరణ్ తేజ





**విజేత,చిలకలూరిపేట :** చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ యువ నాయకులు, ప్రముఖ ప్రదాత మండలనేని చరణ్ తేజ శనివారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రముఖ సినీ దర్శకుడు, నిర్మాత మెహర్ రమేష్ ఆహ్వానం మేరకు తిరుపతి బోర్డు సభ్యులతో కలిసి చరణ్ తేజ ప్రోటోకాల్ దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా చరణ్ తేజ మాట్లాడుతూ కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సమాజ హితం కోసం, జనసేన పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషిని కొనసాగిస్తానని, స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఇతర ముఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు.

## ఏజిపి ఈవూరి బ్రహ్మానందం కి శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాటి





**విజేత చిలకలూరిపేట :** చిలకలూరిపేట పట్టణానికి చెందిన సీనియర్ అడ్వకేట్ ఈవూరి బ్రహ్మానందం ని చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్లీనరీ (ఏజిపి) గా నియమించటం జరిగింది. ఈ సందర్భంగా చిలకలూరిపేట టీడీపీ న్యాయవాదులు మాజీమంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు ఈవూరి బ్రహ్మానందం ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు , మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్ , మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని , పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు , సొసైటీ చైర్మన్ కోడె హనుమంతరావు, టీడీపీ నాయకులు వహబ్, కొండ వీరయ్య, అడ్వకేట్ లు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే..



**విజేత:జయశంకర్ భూపాలపల్లి :** భూపాలపల్లి నియోజకవర్గంలోని శాయంపేట మండలం లోనీ నేరేడుపల్లి,ప్రగతి సింగారం,కాట్రపల్లి,వసంత పూర్ గ్రామాలలో పి.ఎ.సి.ఎస్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిచిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లిగండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389/- రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు,వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పీఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు,కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సివిల్ సప్లై అధికారులు, సంబంధిత అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు,స్థానికప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి :** భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లి గోరి మండలంలోని విజయయ్యపల్లి గ్రామంలో భూలక్ష్మి మహాలక్ష్మి మరియు ఆంజనేయ స్వామి ఆలయం లో నవ గ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ దేవతల అనుగ్రహం, దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు.గ్రామ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. గ్రామంలో శాంతి, సుఖసంతోషాలు, ఐకమత్యం నెలకొని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయ ఆగ్రో ఇండస్ట్రీస్ కాటన్ జిన్నింగ్ మిల్లు యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి..

### మక్కల కొనుగోలు లైసెన్స్ రద్దు చేయాలి...

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్....



**విజేత:చిట్యాల :** భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ఆంజనేయ కాటన్ మిల్ లైసెన్స్ రద్దు చేయాలని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మా రపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల మండలంలోని ఆంజనేయ కాటన్ మిల్ యజమాని మక్కల కొనుగోలు లైసెన్స్ తీసుకొని తన ఇష్టానుసారంగా ఒక ట్రాక్టర్ లోడ్ తీసుకొస్తే ఒక లోడుకు ఒక క్వింటాల్ మక్కలు తరుగు పేరుతో కోస్తున్నాడు ఒక ట్రాక్టర్ లోడ్ అన్లోడ్ చేస్తే ఒక బస్తాకు 30 రూపాయలు తీసుకుంటున్నారు తరుగు పేరుతో అమాలి ఖర్చు పేరుతో విపరీతంగా దోచుకుంటున్నాడు టాక్టర్స్ లారీలు వచ్చి వారం రోజులు అవుతున్న అన్ లోడ్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు డ్రైవర్లకు కనీసం ఎర్ర టెండలో రాత్రనకా పగలనకా వారం రోజులు ఉంటున్న మిల్లు దగ్గర పడిగాపులు కాస్తూ ఉపవాసం ఉంటున్న వారికి తిండి దొరకక నానా ఇబ్బందులు పడుతున్న వారికి కనీసం మంచినీళ్ల సౌకర్యం కల్పించిన దాఖలు లేవు . నా ఇష్టమైతే కొంటా లేకపోతే లేదు అని రీతిలో మిల్లుయజమాని వ్యవహరిస్తున్నారు మక్కల కొనుగోలు లైసెన్స్ తీసుకొని వచ్చి తన ఇష్టం వచ్చినట్టు దోసుకుంటున్నాడు జిల్లా ఉన్నత అధికారులు స్పందించి తక్షణమే యజమానిపైక్రిమినల్ కేసులు నమోదు చేయాలని లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం జిల్లా ఉన్నతాధికారులను నిర్లక్ష్యం మండల అధికారులను నిర్లక్ష్యం కనబడుతోంది.... ఆరు కాలం కష్టపడి పండించిన రైతు తన పంట చేతికి వచ్చిన తర్వాత మధ్య దళారులు వాళ్ళ శ్రమను గద్దలాగా తన్నుకు పోతున్నారు రైతుకు మిగిలింది ఏమీ లేదు కన్నీరు తప్ప పెట్టిన పెట్టుబడి రాదు అమ్మితే తరుగు పేరుతో క్వింటాలు క్వింటాలు కోత విధిస్తున్నారు రైతు నిట్ట నిలువుగా దోపిడీ చేస్తా ఉన్నారు తక్షణమే నిర్లక్ష్యం చేస్తున్న జిల్లా ఉన్నత అధికారులను మండల వ్యవసాయ అధికారులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూన్నామని రైతులను ఆదుకొని మిల్లును సందర్శించి కోత విధిస్తున్నమిల్లు యజమానిపై చర్యలు చేపట్టాలని రైతుల పక్షాన కోరుతున్నాం ఒకపక్క ఐకెపి కేంద్రాల్లో మంచినీటి సౌకర్యం లేదు టెంట్లు వేసిన దాకాలు ఎక్కడ కానరావడం లేదు గోనె సంచులు ఇచ్చిన దాఖలు లేవు అక్కడ కూడా ఒక రైతు మక్కలు ఆన్లైన్ చేస్తే ఐదు వందల నుండి 1000 రూపాయలు తీసుకుంటున్నారు ఒక సంచి నింపితే 15 రూపాయలు ఒక బస్తా లోడ్ చేస్తే 15 రూపాయలు తీసుకుంటున్నారు ఇక్కడికి వస్తే మిల్లు వాళ్ళు క్వింటాల్ కోతవిస్తున్నారు తక్షణమే అక్రమ దందాను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## వరకట్న నిర్మూలనకు ఆదివాసీ గ్రామస్తుల వినూత్న నిర్ణయం





**విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ౹ా :** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని మోతిరంగూడా (తాండ్ర) గ్రామంలో ఆదివాసీ సమాజంలో వరకట్న నిర్మూలనకు గ్రామస్తులు ఐక్యంగా ముందుకొచ్చి ఆదర్శంగా నిలిచారు. గ్రామానికి చెందిన మెస్రం శ్యాంబాయి-- దేవురావు దంపతుల కుమారుడు మెస్రం జాంగు వివాహ సందర్భంగా గ్రామ పటేల్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటి నుంచి రూ.500 చొప్పున సేకరించి మొత్తం రూ.21 వేల ఆర్థిక సహాయాన్ని వరుడికి అందజేశారు. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెండ్లిళ్లు భారంగా మారుతున్నాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వరకట్నం అనే సామాజిక దురాచారాన్ని అరికట్టడంతో పాటు పెండ్లి ఖర్చుల్లో కుటుంబాలకు భారం తగ్గించాలనే ఉద్దేశంతో గ్రామస్తులంతా స్వచ్ఛందంగా సహాయం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్ మెస్రం సీతారామ్ మాట్లాడుతూ ఆదివాసీ సమాజంలో వరకట్నం లేకుండా సాదాసీదా వివాహాలు జరగాలని, గ్రామస్తుల ఐక్యతతో మంచి మార్పు తీసుకురావచ్చని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటి నుంచి సహాయం అందించడం ఆనందంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో దేవరి ఆత్రం, మెస్రం సోనేరావు టీచర్, మెస్రం ధర్మారావు, ఊర్వేత సోము, గేడం ఈశ్వర్, మెస్రం దేవురావు, అర్కా అశోక్, ఆత్రం సుంగు, ఆత్రం వెంకటేష్, మెస్రం భీంరావు, మెస్రం కోసు, చిక్రం శంకర్, మెస్రం లింబరావుతో పాటు శ్రీ జై హనుమాన్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## పొదుపు సంఘంలో అవకతవకలు జరిగాయని కార్యాలయానికి తాళం వేసిన మహిళలు







### మేనేజర్ ఓం ప్రకాష్ కొత్త రుణాలు ఇవ్వడం లేదని మహిళల ఆందోళన.

### ప్రధాన కార్యాలయం రద్దు అయినప్పటి నుండి అవకతవకలు జరుగుతున్నాయని తెలిపిన గ్రామస్తులు.

**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ సేవా మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు (పరిమిత) సంఘంలో అవకతవకలు జరిగాయని గ్రామంలోని మహిళలు, గ్రామ పెద్దలు శనివారం సంఘం వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. మహిళలతో పొదుపు కట్టించుకోవడం జరుగుతుంది కానీ కొత్త రుణాలు ఇవ్వడం లేదని మేనేజర్ ఓం ప్రకాష్ పై మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తూ సంఘానికి తాళాలు వేశారు. గత 30 సంవత్సరాల నుండి రాయపోల్ గ్రామంలో ఈ పొదుపు సంఘం నడుస్తుందని అందులో దాదాపు 2000 కు పైగా మహిళలు ప్రతినెల డబ్బులను పొదుపు చేస్తూ ఆ డబ్బును తమ అవసరాలకు రుణాలు ఇవ్వడం జరుగుతుంది. మహిళ పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం ప్రధాన కార్యాలయం రద్దు చేయబడింది కానీ రాయపోల్ మేనేజర్ ఓం ప్రకాష్ గత కొన్ని సంవత్సరాలుగా తమ ప్రధాన కార్యాలయం కానీ ఈ సంస్థను రాయపోల్ తో సహా ఇతర గ్రామాలలో నడిపిస్తున్నారు. బాధ్యురాలు జయమ్మ మాట్లాడుతూ... నేను గత 30 సంవత్సరాలుగా పొదుపు సంఘంలో పొదుపు డబ్బులు జమ చేస్తూ లోన్ తీసుకొని కట్టడం జరుగుతుంది. గత ఎనిమిది నెలల క్రితం నాలోను మొత్తం కట్టి మళ్లీ కొత్తగా లోన్ అడగగా 6 నెలల నుంచి నాకు లోన్ ఇవ్వడం లేదని, ఎందుకు ఇవ్వడంలేదని అడగగా లోన్ తీసుకున్న వారు డబ్బులు ఇవ్వడం లేదని డబ్బులు ఎవరైనా ఇస్తేనే కదా మీకు లోన్ ఇచ్చేది అని మేనేజర్ ఓం ప్రకాష్ చెబుతున్నాడు. ఎవరు ఇవ్వాలో మనమందరం వెళ్లి అడుగుదాం సార్ అని చెబితే పట్టించుకోకుండా మమ్మల్ని ఇబ్బందికి గురి చేస్తున్నాడు. ఇలా నాతోపాటు చాలామందికి లోన్లు ఇవ్వకుండా అవకతవకలు చేస్తున్నారని మాకు వెంటనే మాము జమ చేసిన పైసలైన ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జగదాంబ సేవాలాల్ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉంది





### సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**విజేత,సంగారెడ్డి ప్రతినిధి :** కొండాపూర్ మండలం శివన్న గూడెం తండాలోని జగదాంబ సేవాలాల్ ఆలయ 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు తండా ప్రజలు, యువకులు లంబాడ సంప్రదాయ వస్త్రధారణతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో లంబాడ సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా తండాలో నెలకొన్న పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహకారం, మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో తండా ప్రజలు తనకు మంచి మెజార్టీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, తండా అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. అలాగే జగదాంబ సేవాలాల్ ఆలయ అభివృద్ధికి కూడా తన వంతు సహాయం అందిస్తానన్నారు.జగదాంబ సేవాలాల్ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినోద్, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, దేవేందర్, మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని 5 పాడి గేదలు మృతి

### రైతుకు భారీ నష్టం యజమాని కన్నీరు మున్నీరు





**విజేత. వెంకటాపురం. నూ గూరు./:** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాత్ర పురం గ్రామపంచాయతీ బల్లకట్టు వాగు దాటిన తర్వాత ప్రధాన రహదారిపై మేతకు వెళుతున్న పాడి గేదెల గుంపు పై వేగంగా వచ్చిన వాహనం దూసుకెళ్లినట్టు స్థానికులు తెలిపారు. ప్రమాదంతో గేదల గుంపు చెదురు మదురుగా పరుగులు తీయగా ఐదు బలిష్టమైన పాడి గేదలు అక్కడికక్కడే మృతి చెందాయి సమాచారం తెలుసుకున్న పాత్ర పురం గ్రామ సర్పంచ్ పుష్పావతి ఉప సర్పంచ్ గ్రామస్తులు సంఘట స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతి చెందిన గేదలు వాగు అవతల ఉన్న ఉప్పేడు వీరాపురం పంచాయితీ గొల్లగూడెం గ్రామానికి చెందిన రైతువిగా భావిస్తున్నారు.ఈ ఘటనపై వెంకటాపురం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం గేదలు మృతి చెందడంతో యజమాని కన్నీరు మున్ని రు గా విలపించారు.వాగు వద్ద సేద తీరిన గేదలు రోడ్డు ఎక్కి మేతకు వెళ్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగినట్టు స్థానికులు వాపోతున్నారు..

# కాబోయే అమ్మ ఆరోగ్యం గా ఉండాలి

### తెలుగు రైతు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పూర్ణచంద్రరావు









**విజేత,అమరావతి :** కాబోయే అమ్మ ఆరోగ్యంగా ఉండాలని,వివిధ గ్రామాల నుండి ప్రతినెల తొమ్మిదవ తేదీన పలు రకాల వైద్య పరీక్షలకు వచ్చే గర్భిణీలకు రెండు సంవత్సరాలుగా జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు మరువలేని వని తెలుగు రైతు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ,బుచ్చయ్య పాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోగులపాటి రమాదేవి,రాజు దంపతుల సహకారంతో శనివారం గర్భిణీలకు వారి సహాయకులకు భోజనంతోపాటు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈసందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అన్న సంకల్పంతో గర్భిణీలకు రెండు సంవత్సరాల నుండి పోషకాహారాన్ని అందిస్తున్న జన చైతన్య సమితి నిర్వాహకులు అభినందనీయులని అన్నారు.గర్భిణీలకు పౌష్టికాహారం అందించటానికి మంచి మనసుతో ముందుకు వచ్చిన గోగులపాటి రాజు కుటుంబ సభ్యులు ఆదర్శనీయులని అన్నారు.రాజు మాట్లాడుతూ సామాజిక సేవలో జనచైతన్య సమితి దశాబ్దాల కాలంగా చేస్తున్న సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో జనచైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు దాసరి విజయ్ బెన్నిబాబు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, వాకా ప్రవీణ్ కుమార్,అందే నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు. భోజనంతోపాటు కోడిగుడ్లు,యాపిల్ కాయలు,దానిమ్మకాయలు, అరటి పండ్లు,డ్రైఫ్రూట్ లడ్లు,కొబ్బరితో తయారుచేసిన ఉండలు,ఖర్జూర పళ్ళు వేరుశనగ విత్తనాలతో తయారుచేసిన వేరుశనగ ఉండలను పంపిణీ చేశారు.

# పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీకి నూతన అధ్యక్షులుగా లింగంపేట నరేందర్ గౌడ్

### రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటించే అవకాశం



**విజేత,పాపన్నపేట :** కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలో పేతం చేసేందుకు పిసిసి-డిసిసి లు నిర్ణయించాయి. వివిధ జిల్లాల్లోని మండలాలకు నూతన మండల అధ్యక్షులను నియమిస్తున్నారు. అందులో భాగంగా మెదక్ నియోజకవర్గంలోని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులకు సమన్వయ కమిటీ సూచనల మేరకు అభ్యర్థులను పార్టీ అధిష్టానం ఖరారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. మెదక్ నియోజకవర్గంలో 4 బీసీ, 1 ఓసి, 1 యస్సి, 1 ఎస్టీ లకు సముచిత ప్రాధాన్యత అవకాశం కల్పించారు. మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మందుగుల గంగాధర్ (యస్సి), మెదక్ మండలం రూరల్ అధ్యక్షులుగా రాచపల్లి నాగరాజు (బిసి), పాపన్నపేట మండల అధ్యక్షులుగా లింగంపేట నరేందర్ గౌడ్ (బిసి), నిజాంపేట మండల అధ్యక్షులుగా వెంకట్ గౌడ్ (బిసి), హావేలి ఘన్ పూర్ మండల అధ్యక్షుడిగా కిరణ్ గౌడ్ (బిసి), చిన్న శంకరంపేట మండల అధ్యక్షులు గా మోహన్ నాయక్ (ఎస్టీ), రామాయంపేట మండల అధ్యక్షులుగా మహేందర్ రెడ్డి (ఓసి) లను ఖరారు చేసినట్లు తెలిసింది. రెండు, మూడు రోజులలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# అసెంబ్లీ టైగర్ ఓంకార్ శతజయంతి సభ పోస్టర్లు విడుదల



**నల్లబెల్లి, విజేత :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, "అసెంబ్లీ టైగర్"గా పేరుగాంచిన ఎంసీపీఐ(యూ) వ్యవస్థాపకులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి ముగింపు సభ పోస్టర్లను నల్లబెల్లి మండల కేంద్రంలో ఎంసీపీఐ(యూ) మండల కమిటీ ఘనంగా విడుదల చేసింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మే 12న నర్సంపేట సిటిజన్ క్లబ్ ఆవరణలో సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్న శతజయంతి సభను రైతులు, కార్మికులు, కూలీలు, యువజనులు, మహిళలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి దామ సాంబయ్య, సహాయ కార్యదర్శి మార్తా నాగరాజు మాట్లాడుతూ, "ఓంకార్ వరుసగా ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ప్రజల సమస్యలపై గళమెత్తిన ప్రజానాయకుడు. పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఆయన ఆశయాలను కొనసాగించేందుకు శతజయంతి సభను చారిత్రాత్మకంగా నిర్వహించాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్తా సుధ, కనకం కోర్నల్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో రెచ్చగొట్టే ప్రకటనలు వద్దు ఏసిపి



**విజేత, కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలో శాంతి భద్రతలకు విగాతం కలిగించేలా రెచ్చగొట్టే ప్రకటనలు వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏసిపి శనివారం హెచ్చరించారురాజకీయ పార్టీల నేతలు వ్యక్తులు సామజిక మధ్యమాల్లో బహిరంగ సభల్లో ఉద్రేక పూరిత వ్యాఖ్యలు చేయవద్దని సూచించారు ప్రజల మధ్య రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన షేర్ చేసిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు శాంతి యుత వాతావరణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఉల్లంగించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఏసిపి స్పష్టం చేసారు.

# సామ్ ట్రస్ట్ చారిటీ మరియు వెల్ఫేర్ జాతీయ అవార్డు కార్యక్రమము




**విజేత,సంగారెడ్డి ప్రతినిధి :** సదాశివపేట పట్టణంలో శనివారం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ యందు సామ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక సామాజిక కార్యక్రమం నిర్వహించారు.సామ్ ట్రస్ట్ చైర్మన్ షేక్ అంజుమ్ ఆధ్వర్యంలో చింత ప్రభాకర్ శాసనసభ్యులు సంగారెడ్డి చేతుల మీదుగా అవార్డు పంపిణీ చేయడం జరిగింది మెహందీ డిజైన్ విజేతలు మరియు టైలరింగ్ శిక్షణ సర్టిఫికెట్లు కుట్టు మిషన్ పంపిణీ చేయడం జరిగింది అదే విధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన సాధించిన విద్యార్థులకు కూడా సన్మానించడం నగదు బహుమతులు అందించడం జరిగింది. సామ్ ట్రస్ట్ సదాశివపేట వాళ్లు సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయం అని చింత ప్రభాకర్ వారిని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో శ్రీ అక్బర్ హుస్సేన్ ఈద్గా కమిటీ అధ్యక్షులు మరియు కౌన్సిలర్లు సోమశేఖర్, ఫణి కృష్ణ, మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, టిఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్, లతేఫ్ నసీరుద్దీన్, శ్రీహరి,హాజీ, చింత సాయినాథ్, మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

# సామరస్యానికి నారక్కపేట ఉదాహరణ హనుమాన్ భక్తులకు ముస్లిం సోదరుడి సేవ



**నల్లబెల్లి, విజేత :** నారక్కపేటలో హనుమాన్ స్వామి భక్తులకు ప్రతిరోజూ ఉచితంగా నీటిని అందిస్తూ ముస్లిం సోదరుడు ఎండి బషీర్ చూపుతున్న సేవాభావం అందరినీ ఆకట్టుకుంటోంది.నవమి నుండి నిరంతరంగా వాటర్ సప్లై చేస్తూ భక్తుల అవసరాలను తీర్చడంలో ఆయన ముందుంటున్నారు.మతానికి అతీతంగా మానవతను నిలబెట్టిన బషీర్ సేవలు గ్రామంలో సామరస్యానికి ప్రతీకగా మారాయి.భక్తుల సేవలో నిజమైన అంకితభావం ఎలా ఉండాలో బషీర్ చూపిస్తున్నారని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు.నారక్కపేట హనుమాన్ భక్త మండలి ఆయన సేవలను ప్రత్యేకంగా అభినందించింది.

# లింగాలగడ్డ త్రికుటాలయం విలాపం మన సాంస్కృతిక వారసత్వానికి ఎవరు కాపాడువారు?



**నల్లబెల్లి, విజేత :** మండలం బజ్జు తండాలోని లింగాలగడ్డ త్రికుటాలయం నేడు శిథిలాల గుప్పెట్లో విలవిలలాడుతోంది. కాకతీయుల కాలంలో వేలాదిమంది శిల్పుల చెమట చిందించి నిర్మించిన ఈ ఆధ్యాత్మిక క్షేత్రం, తరాల మార్పుతో మరచిపోయిన చరిత్రగా మారిపోవడం హృదయవిదారకం. మూడు శివలింగాలు, మూడు ఉపాలయాలతో వెలిగిన పవిత్ర స్థలం, నేడు మట్టి దిబ్బగా కూలిపోయి, మౌనంగా మన పాపాలను ప్రశ్నిస్తున్నట్టు కనిపిస్తోంది. మన సాంస్కృతిక సంపదను కాపాడాల్సిన వారు నిర్లక్ష్యం చూపగా, గుప్తనిధుల కోసం వచ్చిన దుండగులు ఆలయాన్ని బెదిరించిన తీరు హృదయాన్ని కలిచివేస్తోంది.ఓ యుగంలో భక్తులు, రాజులు, శిల్పులు కలిసి నిర్మించిన దేవాలయం... ఈ యుగంలో మాత్రం రక్షించే వారు ఒక్కరైనా లేకపోవడం విచారకరం. నాటి శిల్పులు ఉంచిన కళా వైభవం, శిలా శైలులు, మూర్తుల వెలుగు నేడు చీకట్లో కలిసిపోతున్నాయి. మన తరం కొత్త ఆలయాలు కట్టకపోయినా పర్లేదు... కానీ నాటి వారసత్వాన్ని సంరక్షించకపోవడం మాత్రం మానవత్వానికి మచ్చ.మట్టి దిబ్బ కింద పడి ఉన్న శివలింగాన్ని చూసిన భక్తులకు కళ్లలో నీళ్లు తిరగడం సహజం."మన సంస్కృతిని మనమే కాపాడకపోతే ఎవరు కాపాడతారు?" అనే ప్రశ్నను ఈ శిథిలాలు ప్రతి క్షణం మన ముందుంస్తున్నాయి. లింగాలగడ్డ త్రికుటాలయం నేడు కాపాడమని వేడుకుంటోంది...మనకోసం కాదు, మన భవిష్యత్ తరాల కోసం.

# మరో 36రోజులుం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక

### నేరుగా సమస్యలు పరిష్కరిస్తున్న అధికార యంత్రాంగం

### క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్యంపై దృష్టి: కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి



**విజేత మహేశ్వరం :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మొదలై నేటికి 63 రోజులు పూర్తయిందని కేఎల్ఆర్. తెలిపారు,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 99 రోజుల బృహత్తర కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, హర్షం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో రాష్ట్రంలో అమలు అవుతున్న పలు సంక్షేమ పథకాలతో పాటు అధికారులు క్షేత్రస్థాయి సమస్యలు పరిష్కరించాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు.అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ... వైద్య, విద్య, సాగు, పారిశుద్ధ్యం, రోడ్డు భద్రత, మహిళా సాధికారత పలు అంశాలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని అధికార యంత్రాంగాన్ని కొనియాడారు.ప్రజలు సైతం సమస్యలను నేరుగా గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సదస్సులో వివరిస్తున్నారని లక్ష్మారెడ్డి, చెప్పారు.మరో 36రోజుల పాటు కొనసాగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా నేరు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాల ని తెలిపారు.

# సింగిల్ విండో చైర్మన్ గా కన్నెబోయిన కుమార్ యాదవ్ బాధ్యతల స్వీకరణ





**విజేత ,గణపురం :** గణపురం మండలం భూపాలపల్లి శాసనసభ్యులుగండ్రసత్యనారాయణ రావు ఆదేశాలతో సింగిల్ విండో చైర్మన్ గా కన్నెబోయిన కుమార్ యాదవ్ గణపురం మండల కేంద్రంలోబాధ్యతలు స్వీకరించడం జరిగింది. భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు ఆదేశాలతో అప్పయ్యపల్లి గ్రామంలో పిఎసిఎస్ ద్వారా వడ్ల కొనుగోలు కన్నెబోయిన కుమార్ యాదవ్ ప్రారంభోత్సవం చేశారు.ఈకార్యక్రమంలో అప్పయ్యపల్లె గ్రామ సర్పంచ్ ఎలకపల్లి రమేష్, ఉపసర్పంచ్ కనపర్తి వినయ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లెడ్ల ప్రభాకర్ రెడ్డి, మార్నేని ఉపేందర్ రావు, కొడాలి రవి, దోమల రవీందర్,కొత్తగట్టు రమేష్,వార్డు సభ్యులు దేవేందర్, రైతులు ఎల్లబోయిన భద్రయ్య సాంబయ్య పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా గ్రహ సభను విజయవంతం చెయ్యాలి

### బీజేవైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్



**విజేత, గణపురం :** గణపురం మండలం భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాగ్రహ సభను విజయవంతం చెయ్యాలని బిజే వైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ కోరారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ కేంద్రం ప్రభుత్వం సుమారు 7823 కోట్ల రూపాయల నిధులను వెచ్చించందని,ఈ క్రమంలో ప్రధాని మోడీఈ నెల 10 వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ కి సాయంత్రం6 గంటలకు భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. ఈ పర్యటన లో భాగంగా కాకతీయ టెక్స్టైల్ పార్క్ (1965) కోట్లు, ఏయిమ్స్ బిబినగర్ (2000) కోట్లు వంటి ప్రాజెక్టులతో పాటు కాగజ్ నగర్ - విజయవాడ హైవేనుప్రధానిప్రారంభించానున్నారు. వాటితో పాటు ములుగు జిల్లా లోని సమ్మక్క సారక్క వర్సిటిని వర్చువల్ గా ప్రారంభించానున్నారు.ఈ సభను విజయవంతం చేసేందుకు గణపురం మండలం నుండి భారీ ఎత్తున బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు,మహిళలు,యువకులు, అందరు పాల్గొని ఈ భారీ బహిరంగ సభ ద్వారా తెలంగాణ లో బీజేపీ కి వున్నా ఆధారణను చాటి చెప్పాలని అన్నారు.

# అనారోగ్య బాధితుడికి అండగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్

### సీఎంఆర్ చెక్కు అందజేత



**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామానికి చెందిన మాల అబ్రహాం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో చికిత్స పొందుతున్నారు. చికిత్స ఖర్చుల కారణంగా కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు.బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఎమ్మెల్యే ఎల్వోసీ మంజూరుకు కృషి చేసి, సంబంధిత చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాల అబ్రహాం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## బొల్లోనిపల్లిలో ఘనంగా కంఠ మహేశ్వరుని విగ్రహాల ప్రతిష్ఠాపన ఉత్సవాలు



**నల్లబెల్లి, విజేత :** మండలం బొల్లోనిపల్లి (అర్షనపల్లి)లో శ్రీ కంఠ మహేశ్వరుని ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.శనివారం శ్రీ కంఠ మహేశ్వరా స్వామి, సూరమాంబ దేవి, రేణుక ఎల్లమ్మ, వనం మైసమ్మ, పోతారాజు విగ్రహాల ప్రతిష్ఠాపన ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమాలకు గౌడ జన హక్కుల పోరాట సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోకుదెబ్బ అనంతుల రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ ప్రత్యేకంగా హాజరయ్యారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తుల సందడి అలరించింది.ఉదయం 6 గంటలకు ఆలయాన్ని మామిడి తోరణాలతో అలంకరించగా, 9 గంటలకు గౌడ సభ్యులకు మాలధారణ కార్యక్రమం జరిగింది. విగ్రహాదాతలు తిప్పని యశోద, సాయిలు గౌడ్ దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుటుంబసభ్యులు తిప్పని విజయ--సాంబయ్య గౌడ్, తిప్పని లక్ష్మి--రవీందర్ గౌడ్, తిప్పని రజిత--మహేందర్ గౌడ్, తిప్పని సృజన--లింగమూర్తి గౌడ్ కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేశారు.గౌడ సంఘం పెద్దమనుషులు తిప్పని సాంబయ్య గౌడ్, మేడిపల్లి ప్రసాద్ గౌడ్, కోటగిరి దేవేందర్ గౌడ్, గాజర్ల రాజు గౌడ్, కోటగిరి రమేష్, బోడిగె రాజు గౌడ్ తదితరులు పాల్గొని ఉత్సవాలకు విశేష శోభ తీసుకువచ్చారు.

## బాలామృగన్ కాటన్ మిల్లును సందర్శించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



**విజేత: భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :** భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి చిట్యాల నుండి భూపాలపల్లికి వెళ్తున్న క్రమంలో చిట్యాల సమీపంలోని బాలమృగన్ కాటన్ మిల్లు వద్ద సుమారు 200 ట్రాక్టర్లలో మొక్కజొన్న ధాన్యంతో వేచి ఉన్న రైతులను గమనించి తన వాహనాన్ని ఆపి కాటన్ మిల్లును సందర్శించారు.ఈ సందర్భంగా మిల్లు యాజమాన్యంతో మాట్లాడిన ఎమ్మెల్యే రైతులు పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని గోదాముల్లో నిల్వ చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే సూచనలకు స్పందించిన మిల్లు యాజమాన్యం రైతుల మొక్కజొన్న ధాన్యాన్ని గోదాముల్లో నిల్వ చేసుకునేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.దీంతో అక్కడ ఉన్న రైతులు వెంటనే స్పందించి తమ సమస్య పరిష్కారానికి ముందుకొచ్చిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ బట్టు కరుణాకర్ , భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ శ్రీ బుర్ర కొమురయ్య గౌడ్ , చిత్రాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి గుమ్మడి శ్రీదేవి , స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు వారోత్సవాలు



**విజేత ఇల్లంతకుంట :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని అనంతారం గ్రామ చెరువు వద్ద రైతు వారోత్సవాలు నిర్వహించారు.సర్పంచ్ వొల్లాల రచిత వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు ఉపయోగపడే పలు అంశాలపై అవగాహన కల్పించారు. చెరువుల పరిరక్షణ,గ్రామాభివృద్ధి,వ్యవసాయానికి నీటి వనరుల ప్రాధాన్యతపై చర్చించారు.అలాగే చెరువులో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడం,చెరువు పూడిక సమస్యను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్,ఉపాధి హామీ పనుల కూలీలు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఫిషరీ చైర్మన్ చొప్ప రామచంద్రం,మత్స్య పారిశ్రామిక సంఘ సభ్యులు,ఇరిగేషన్ శాఖ ఏఈలు రాధిక,దిలీప్,సిబ్బంది పాల్గొన్నారు.

## పేద కుటుంబ ఆడబిడ్డ వివాహానికి 10000 వేల రూపాయల టేకు మంచాలు వితరణ



**విజేత ఇల్లంతకుంట :** మండలంలో జంగంరెడ్డి పల్లె గ్రామంలో పేద కుటుంబానికి చెందిన నాంపల్లి తిరుపతి - రమ కుమార్తె భార్గవి ( ఆరాధ్య) - రాకేశ్ వివాహానికి టేక్ మంచాలు 10,000 పది వేల రూపాయల వస్తువులను బిటిఆర్ ( బెంద్రం తిరుపతి రెడ్డి ) ఫౌండషన్ ద్వారా సహాయం చేశారు, ఈ సందర్భంగా బెంద్రం తిరుపతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబల కుమార్తెల వివాహలకి ఎల్లపుడు కళ్యాణ కానుకలు, సహాయాలు అందిస్తూనేవుంటామన్నారు. గ్రామాలలోని సేవా ప్రతినిధులు , యువకులు సమాచారమాందించలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు, నాయకులు సర్పంచ్ పండుగ సునీత -తిరుపతి, నాంపల్లి బాలయ్య , పండుగ మహేష్, మల్లయ్య, విజయ్ , శ్రీనివాస్, తదితరులు, పాల్గొన్నారు.

## తూర్పులక్ష్మీపురంలో శ్రీకృష్ణుని ఆలయానికి శంకుస్థాపన





**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** ఏలేశ్వరం మండలం తూర్పులక్ష్మీపురం గ్రామంలో కృష్ణుని మెట్టపై వేంచేసియున్న శ్రీకృష్ణుని ఆలయ పునర్నిర్మాణానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మచారి నాగ మృత్యుంజయశర్మ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10 ఆలయాలు నిర్మాణం చేపట్టాలని అనుకున్నామని ఇప్పటివరకు ఐదు ఆలయాలు పూర్తయినవని ఆరో ఆలయం శ్రీకృష్ణుని ఆలయమని, దాతల సహకారంతో ఆలయం మూడు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి కృష్ణాష్టమి రోజు భక్తులకు స్వామివారి దర్శనం చేసుకునే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యుడు పతివాడ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణుని మెట్టకు చాలా చరిత్ర ఉందని,అప్పట్లో రాత్రి వేళల్లో కొండపై భజనలు చేస్తూ ఉండేవారని ఆ శబ్దాలు కొండ పక్క నుంచి ఎడ్ల బండ్ల పై వెళ్లే వారికి వినబడేవని,అంతేకాకుండా శ్రీకృష్ణుని ఆనవాళ్లు ఉన్న కొండని అన్నారు. ఈ కార్యక్రమంలో నైనాలశెట్టి బాబ్జి, పతివాడ రవికుమార్, బూర్లు రాఘవ, వెలుగుల జగన్,చక్రధర్,రౌతు అశోక్, సాయికుమార్, సతీష్, వీరబాబు, రామదుర్గ, త్రినాధ్, ప్రసాద్, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం భూమి లో బోర్డు మాయం

**విజేత గోపాలపట్నం::** ఇది సింహాచలం దేవస్థానం భూమి అంటూ దేవస్థానం ల్యాండ్ ప్రొటెక్షన్ సిబ్బంది మార్చి నెలలో వేసిన బొర్డు ను మాయం చెసెసారు, సుమారు ఎకరా స్థలం లొ అక్రమ లేఔట్ వేసి అమ్మకానికి ప్రయత్నిస్తున్నారని స్థానికులు చేసిన పిర్యాదు తొ దేవస్థానం భూమి పరిరక్షణ అధికారులు క్షుణ్ణంగా సర్వె చేసి ఇది దేవస్థానం భూమి ఆక్రమించిన వారు శిక్షార్హులు అంటూ ఒక బొర్డు ను పాతారు,అయితె ఆ హెచ్చరిక బోర్డు నేడు మాయమయింది,దీనితొ స్థానికులు ఇది ఎవరిపని గతంలొ లేఔట్ వేసి అమ్మకానికి ప్రయత్నించిన వారిదా లేదా దేవస్థానం అధికారులె తొలగించారా అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు,అలాగే గతంలొ స్థానికుల పిర్యాదు మేరకు ఇది పక్కా దేవస్థానం భూమి అంటూ సర్వె చేసి వేసిన బోర్డు ను భూపరిరక్షకులు ఎలా తోలగిస్తారనీ,అలాగే ఇది పక్కా దేవస్థానం భూమి అని అధికారులు నిర్ధారించిన తరువాత అ ప్రాంతంలొ ఏర్పాటు చేసిన బోర్డు ను ఇతరులు ఎలా తొలగిస్తారు అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు, ఒకవైపు ఇది జిరాయితీ భూమి అంటూ రెవెన్యూ అధికారులు సెలవిస్తున్నారు,మరో పక్క ఇది దేవస్థానం భూమి అంటూ దెవస్థానం సిబ్బంది బోర్డు పాతారు,ఇది




పక్కా దేవుని భూమి అయితే ఆ అప్పన్న స్వామి కాపాడుకుంటాడని లేదా పక్కా జిరాయితీ అయితె దేవస్థానం అధికారులు ఎలా బోర్డు పాతెస్తారని స్థానికులు దేవస్థానం భూమి పరిరక్షణ అధికారులను ప్రశ్నిస్తున్నారు,ఇప్పటికైనా ఈ భూమి ఎవరికి చెందినదొ పక్కా సర్వే



ద్వారా నిర్ధారించి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కోతల్లేని విద్యుత్ అపరిమిత సంక్షేమం అవధుల్లేని అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : ప్రత్తిపాటి







ఎన్డీయే ప్రభుత్వంలో చంద్రబాబు,
పవన్, లోకేశ్ లే బెస్ట్ టీమ్.
వారి సమర్థతకు ప్రధాని
సహకారం ఉన్నందునే వేగవంతమైన అభివృద్ధి.
జగన్ దురాశతో విద్యుత్ వ్యవస్థను నాశనం చేస్తే,
చంద్రబాబు అనుభవంతో గాడిన పెట్టాడు.
దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రజలకు
ట్రూడౌన్ కానుక అందించారు.
నాణ్యమైన, మెరుగైన వైద్యసేవలు
ప్రజలకు అందించేందుకే హెల్త్ క్లినిక్ లు.
రూ.5 కోట్లతో నిర్మించే సబ్ స్టేషన్, బోయపాలెంలో
రూ45 లక్షలతో చేపట్టిన విలేజ్ హెల్త్
క్లినిక్ కు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి

**విజేత,ఎడ్లపాడు ,సొలస బోయపాలెం :** ప్రజలకు కోతల్లేని నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు.. అపరిమిత సంక్షేమం.. అవధుల్లేని అభివృద్ధితో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని, దేశాన్ని పాలిస్తున్న ఎన్డీయే ప్రభుత్వంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లే తమ సమర్థతతో బెస్ట్ టీమ్ గా నిలిచారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.శనివారం ఆయన యడ్లపాడు మండలంలో పర్యటించారు. తొలుత సొలస గ్రామంలో రూ.5 కోట్లతో నిర్మించ తలపెట్టిన సబ్ స్టేషన్ నిర్మాణానికి, స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి అనంతరం బోయపాలెంలో రూ.45 లక్షలతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. సొలసలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించిన తర్వాత మీడియావారితో మాట్లాడారు.

**విద్యుత్ సంస్కరణల అమలు.నాణ్యమైన విద్యుత్ అందించడంలో చంద్రబాబు దేశానికే మార్గదర్శి**

అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న కూటమి ప్రభుత్వంలో నేడు ప్రజల సమక్షంలో ప్రధానమైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, జగన్ తన దురాశతో రాష్ట్ర విద్యుత్ రంగాన్ని భ్రష్టుపట్టిస్తే, చంద్రబాబు అనుభవంతో స్వల్పకాలంలోనే గాడిన పెట్టాడని ప్రత్తిపాటి తెలిపారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్ ప్రజలపై భరించలేని విద్యుత్ ఛార్జీల భారం మోపితే.. ఇప్పటివరకు చంద్రబాబు ప్రజలపై రూపాయి భారం వేయకుండా విద్యుత్ వ్యవస్థను సంస్కరించాడన్నారు. విద్యుత్ సంస్కరణలు..వాటి అమల్లో చంద్రబాబు దేశానికే మార్గదర్శిగా నిలిచాడన్నారు. దేశంలోనే తొలిసారి ట్రూడౌన్ చేసిన ఘనత కూడా ఏపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రధాని మోదీ సహకారంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ లు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. అభివృద్ధి, సంక్షేమమే తమ ధ్యేయంగా పనిచేస్తున్న ఈ టీమ్ సుదీర్ఘకాలం అధికారంలో ఉంటేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని ప్రజలు నమ్ముతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధిని ఆచరణ సాధ్యం చేయడంలో చంద్రబాబు ఎప్పుడూ ముందే ఉంటారన్నారు. యడ్లపాడు మండల 6, 7 గ్రామాల ప్రజలు లో వోల్టేజ్ సమస్య ఎదుర్కొంటున్నారని, దాన్ని పరిష్కరించడానికే కొత్త సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు.

**ఆరోగ్య అసమానతలు తగ్గించేందుకే విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణం...**

నాణ్యమైన మెరుగైన వైద్యసేవల్ని పేదల ముంగిటకు చేర్చాలన్న సంకల్పంతోనే ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్ లకు శ్రీకారం చుట్టిందని ప్రత్తిపాటి చెప్పారు. వ్యాధుల నిర్ధారణ, తక్షణ చికిత్సలు.. అవసరమైన మందుల అందించడం,ఆరోగ్యంపై అవగాహన పెంచడమే ఈ క్లినిక్ ల ఏర్పాటు వెనకున్న ప్రధానో ఉద్దేశమన్నారు. గ్రామీణుల్లో ఆరోగ్య అసమానతలను తగ్గించి, సమాజాన్ని, రాష్ట్రాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో విలేజ్ క్లినిక్ లు ప్రధాన భూమిక పోషిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బోయపాలెంలో నిర్మించనున్న నూతన విలేజ్ క్లినిక్ కు నేడు శంకుస్థాపన చేశామని, అది పూర్తయితే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మేలైన ఉచిత వైద్యసేవలు లభిస్తాయని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కుర్రా రత్తయ్య, కందిమల్ల రఘురామారావు, మద్దినేని సుబ్బారావు, పోపూరి వెంకయ్య, మాణిక్యాలరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కరెంట్ ఎస్.ఈ శ్రీనివాసరావు, ఈ.ఈ. టెక్నికల్ హరిబాబు, ఈ.ఈ. ఏడుకొండలు , ఏ.డి.ఈ అశోక్ కుమార్ , అధికారులు కూటమి నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎస్ రామ కృష్ణా రావు..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :** ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై శనివారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాలు, విద్యా, డిఆర్డీఓ తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ అన్ని జిల్లాలలో వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు ఒక్క రోజే మిగిలి ఉండడంతో ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వీరంతా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సిఎస్ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పౌర సరఫరాలు, విద్యా, డిఆర్డీఓ తదితర అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. సెన్సెస్ పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు శిక్షణా సమావేశాలు నిర్వహించి సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, డీఈఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఉండి ఆదుకుంటా

### అర్సపల్లి షార్ట్ సర్క్యూట్ బాధితులకు అర్బన్ ఎమ్మెల్యే పరామర్శ



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వం కోల్పోయిన బీజేపీ నాయకురాలు మీరా వైచల్ కుటుంబానికి అండగా ఉంటానని, భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని అర్సపల్లి లో గల జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించి, కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మీరా వైచల్ పిల్లల విద్యాభ్యాసానికి తన వంతు సహాయం ఉంటుందన్నారు. షార్ట్ సర్క్యూట్ తో సర్వం కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయం కూడా వీలైనంత తొందరగా అందేలా చూడాలని ఆర్డిఓ రాజేంద్రప్రసాద్ ను ఆదేశించారు. అనంతరం ధన్ పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నెలవారి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్ మఠం పవన్, బీజేపీ నాయకులు గడ్డం రాజు, పవన్ ముందడ, బంటు ప్రవీణ్, మేధరి శేఖర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కై ఇతర ప్రాంతాల నుండి వచ్చే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇతర రాష్ట్రాలు, జిల్లాలు లేదా ప్రాంతాల నుండి వచ్చి పని చేసుకునే కార్మికులు, అద్దెదారులు, ఉద్యోగుల విషయంలో గృహ యజమానులు, వ్యాపార సంస్థలు, కాంట్రాక్టర్లు, యాజమాన్యాలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు. వారి పూర్తి వివరాలు సేకరించడం ద్వారా భద్రతా పరమైన సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి కోసం వచ్చే వ్యక్తుల పేరు, శాశ్వత చిరునామా, ఆధార్ కార్డు ప్రతులు, మొబైల్ నంబర్లు, కుటుంబ వివరాలు, పని చేసే స్థలం, వచ్చిన తేదీ వంటి వివరాలను తప్పనిసరిగా నమోదు చేసి తమ వద్ద భద్రపరచుకోవాలని సూచించారు. అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌లో కూడా వారి వివరాలు నమోదు చేయించాలని తెలిపారు. అద్దె ఇళ్లలో నివసించే వారు, నిర్మాణ పనుల్లో పనిచేసే కార్మికులు, హోటళ్లు, లాడ్జీలు, పరిశ్రమలు, ఇతర వ్యాపార సంస్థల్లో పనిచేసే వారి వివరాలను యాజమాన్యాలు నిరంతరం పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా, వారి ప్రవర్తనలో మార్పులు గమనించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ప్రజల అప్రమత్తతతోనే నేరాలను అరికట్టడం, శాంతిభద్రతలను కాపాడడం సులభమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించి సమాజ భద్రతకు తోడ్పడాలని అన్నారు.

## వారం రోజుల వ్యవధిలో 151 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గడిచిన వారంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో 151 మందిని పట్టుకున్నట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య శనివారం తెలిపారు. 151 మందిని నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ కోర్టులలో హాజరు పరచగా 11 మందికి వారం రోజుల జైలు శిక్ష విధించారని, మిగిలిన వారికి రూ.10,40,000 జరిమానా విధించారని ఆయనన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాదారులు వాహనానికి సంబంధించినటువంటి పత్రములు సక్రమముగా తమ వద్ద ఉంచుకోగలరని అన్నారు. డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన వారి లైసెన్స్ 6 నెలల పాటు సస్పెండ్ చేయబడుతుందని, మద్యం త్రాగి వాహనం నడిపి అనుకోని రోడ్ ప్రమాదం జరిగినట్లయితే ఇన్సూరెన్సు లభించదని తెలిపారు. మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ వారికి దొరికినట్లైతే మైనర్, వెహికల్ ఓనర్ పైన ఛార్జ్ షీట్ నమోదు చేయబడునని, అలాగే జైలు శిక్ష విధించే అవకాశం కలదని హెచ్చరించారు.

# "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా విద్యా వారోత్సవాలు విజయవంతం చేయాలి





రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.

**విజేత మామడ:** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యాశాఖ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం, సీఎస్ రామకృష్ణారావు 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక విద్యా వారోత్సవాలు, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, జనగణన సెల్ఫ్ ఎన్యుమరేషన్, ఫార్మర్ రిజిస్ట్రీ, తదితర అంశాలపై, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలు ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు ఏడు రోజుల పాటు ప్రణాళికకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా విద్యాసంస్థల్లో పనుల శంకుస్థాపనలు, ఎస్ ఎస్ సి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థుల ఉత్తీర్ణత కోసం ప్రత్యేక విద్య శిబిరాల నిర్వహణ, వర్క్ షాప్ ల ఏర్పాటు, జయశంకర్ బడిబాట కార్యక్రమం, పోషకుల సమావేశాలు, విద్యా వేడుకల కార్యక్రమాలు నిర్ణీత ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. జనగణన ప్రక్రియకు సంబంధించి, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే తరలింపు చేపట్టాలని వివరించారు. తగినన్ని గన్ని సంచులు, లారీలు, తగినంతమంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ వీసి లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఈఓ భోజన్న, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, పౌర సరఫరాల అధికారి, మేనేజర్ లు రాజేందర్, సుధాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి

సమిష్టి కృషితో విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి.

కలెక్టర్ ఇలా త్రిపాఠి.






**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, జనాభా గణన, విద్యా వారోత్సవాలపై శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ అన్ని జిల్లాలలో వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు ఒక్క రోజే మిగిలి ఉండడంతో ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వీరంతా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని సిఎస్ దిశా నిర్దేశం చేశారు. వీ.సీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు కీలక సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాలకు రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉంటే వెంటనే తూకం జరిపించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యం లోడింగ్ అన్ లోడింగ్ లో జాప్యం జరగకుండా సరిపడా సంఖ్యలో హమాలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వారికి భోజన సౌకర్యం కల్పించాలని కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, వాతావరణ పరిస్థితుల గురించి రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. జనాభా గణన ప్రక్రియలో భాగంగా కొనసాగుతున్న స్వీయ నమోదును అన్ని వర్గాల వారు స్వీయ గణన చేసుకునేలా కృషి చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అంగన్వాడీ, ఆశా వర్కర్లను కూడా భాగస్వాములు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువు లోపు జిల్లాలో అత్యధిక మంది స్వీయ గణన పూర్తి చేసుకునేలా చొరవ చూపాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న విద్యా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ బడులపై ఆసక్తిని పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ జిల్లాలో వంద శాతం పూర్తయ్యేలా చొరవ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ప్రవీణ్, డీఆర్డీఓ సాయన్న, డీఏఓ వీరస్వామి, డీఈఓ అశోక్, డీసీఓ శ్రీనివాస్, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కేంద్రంలో అందుబాటులో ఉన్న తలసేమియా సేవలను బాధితులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి



**విజేత,భీమవరం ;** ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం మరియు ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భీమవరం రాయలం బ్లడ్ బ్యాంక్ కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డ్యూనంట్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదానం చేసిన సూర్యమిత్ర ఎగ్జిమ్స్ కంపెనీ సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఐ.ఆర్.సి.ఎస్ జిల్లా శాఖ అనేక సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. ఈ ఏడాది కూడా జిల్లాకు అవార్డు రావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. 24 లక్షల రూపాయల నిధులను సమీకరించి, వాటితో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వరుసగా మూడోసారి అవార్డు సాధించడం అందరి సమిష్టి కృషి ఫలితమని అన్నారు. భీమవరం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించడం జరిగిందని, దీని ద్వారా సేవలను మరింత విస్తృతం చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. పకృతి వైపరీత్యాలు సమయంలో దుప్పట్లు, నిత్యావసర వస్తువుల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రెడ్ క్రాస్ సమాజానికి అండగా నిలుస్తోందన్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి సమాజ సేవ పట్ల చైతన్యం కల్పించాలని సూచించారు. జిల్లాలో తలసేమియా సేవలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో రెడ్ క్రాస్ సేవలు సమర్థవంతంగా కొన సాగుతున్నాయని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని రెడ్ క్రాస్ ప్రతినిధులు, సిబ్బందిని అభినందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ చైర్మన్ ఎం.ఎస్.వి. శివరామభద్రిరాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు ఐ.ఆర్.సి.ఎస్ అధ్యక్షుల ప్రోత్సాహంతో జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రెడ్ క్రాస్ సేవలలో ఉత్తమ జిల్లాగా గుర్తింపు పొందడం, జిల్లా కలెక్టర్‌కు మూడవసారి గోల్డ్ మెడల్ లభించడం గర్వకారణమన్నారు. రెడ్ క్రాస్ సంస్థ స్థాపించిన నాటి నుండి మూడుసార్లు ప్రపంచ నోబెల్ శాంతి బహుమతిని అందు కోవడం విశేషమన్నారు. జిల్లాలో ప్రస్తుతం 45 మంది తలసేమియా బాధిత చిన్నారులు ఉన్నారని, వారికి ప్రతి శుక్రవారం చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.మౌనిక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్యాక్టరీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ కంపెనీలకు చెందిన సుమారు 40 మంది జిల్లావ్యాప్తంగా రక్తదానం చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ వైస్ చైర్మన్ వబిలిశెట్టి కనకరాజు, ట్రెజరర్ తిరుపతి రాజు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జి. స్వాతి, డీఈవో ఇ.నారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, భీమవరం తహసిల్దార్ రావి రాంబాబు, ఐ.ఆర్.సి.ఎస్ సీనియర్ కోఆర్డినేటర్ ఎస్. మల్లేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు గోపిశెట్టి మురళీకృష్ణ, ఏలేటి న్యూటన్, రఘు సీతారామరాజు, ఫణి కుమార్, మెడికల్ అధికారులు డాక్టర్ శివ వర్మ, డాక్టర్ కె. సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# కారణజన్ముడు దంతులూరి నారాయణ రాజు

క్విట్ ఇండియా స్థూపం వద్ద స్వాతంత్ర్య సమరయోధులు దంతులూరి సంస్మరణ సభ....

ఎమ్మెల్యే, ఎంపీ చేతుల మీదుగా అనాకోడేరు డిఎన్నార్ హైస్కూల్ అభివృద్ధికి రూ లక్ష విరాళం....





**విజేత,భీమవరం ;** స్వాతంత్ర్య సమర యోధులు, మాజీ ఎమ్మెల్యే దంతులూరి నారాయణ రాజు కరుణజన్ములు, యుగ పురుషుడని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ అన్నారు. భీమవరం క్విట్ ఇండియా స్థూపం వద్ద శనివారం క్విట్ ఇండియా స్థూప పునః నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్య సమర యోధులు దంతులూరి నారాయణ రాజు సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా దంతులూరి నారాయణ రాజు విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ దంతులూరి నారాయణ రాజు స్వాతంత్రోద్యమ ఘట్టాలు చరిత్రలో మిగిలి పోయాయని, నారాయణ రాజు భీమవరంలో కళాశాల నిర్మించకపోతే భీమవరం ఇంతా చరిత్ర లేదన్నారు. క్విట్ ఇండియా పునః నిర్మాణ కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి, ఇందుకూరి ప్రసాద్ రాజు, అరసవల్లి సుబ్రమణ్యం, కాస్మో పాలిటన్ క్లబ్ అధ్యక్షులు చేకూరి రామభద్ర రాజు మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమానికి 1942 లో దంతులూరి నారాయణ రాజు శ్రీకారం చుట్టారని, క్విట్ ఇండియా స్థూపం వారి సేవలకు గుర్తింపుగా నెలకొల్పమని అన్నారు. అనాకోడేరు దంతులూరి నారాయణ రాజు జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధికి దంతులూరి నారాయణ రాజు మనవడు దంతులూరి గోపి రూ లక్ష సహాయం అందించారని అన్నారు. అనంతరం రూ లక్ష విరాళాన్ని హైస్కూల్ ఉపాధ్యాయులు రాపాక వెంకన్న బాబు కు ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో దంతులూరి గోపి, దంతులూరి మురళి కృష్ణంరాజు, అల్లు శ్రీనివాస్, బీఎస్ ఎన్ ఎల్ రాజు, బోండా సుబ్బారావు, జేమ్స్, సీతారామరాజు, వెంకట పతిరాజు, సాగి అప్పలరాజు, కే రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల జెండాలతో నినాదాలు



**విజేత, కరీంనగర్ :** కరీంనగర్ లో ఎం ఎల్ ఏ గంగుల కమలాకర్ నివాసం వద్ద బిఆర్ఎస్ బంద్ పిలుపు నేపథ్యంలో ఉద్రిక్తత నెలకొంది పోలీసుల ఆంక్షలు, గంగుల హౌస్ అరెస్ట్ కు నిరసనగా కార్యకర్తలు నల్ల బ్యాడ్జిలు ధరించి ప్రభుత్వానికి బిజెపి కి వ్యతిరేకంగా నినాదాలు చేసారు ఈ క్రమంలో పోలీసులు నీరసనకారులను అడ్డుకోవడంతో తోపులాట జరిగి శాంతి భద్రతల పరిరక్షణకు భారీగా బల గాలను మొహరించారు

# జహంగీర్ కుటుంబానికి స్నేహితుల అండ



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన జహంగీర్ మృతి పట్ల ఆయన స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రజా ఉద్యమ గాయకుడిగా, సామాజిక చైతన్య కళాకారుడిగా ఎన్నో పోరాటాల్లో తన గళాన్ని వినిపించిన జహంగీర్ సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు స్నేహితులు కలిసి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. జహంగీర్ ఆశయాలు, ప్రజల కోసం చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని, ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తామని స్నేహితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండెం జ్ఞానేశ్వర్, ఇమ్మడి మల్లప్ప, కళ్యాణం కృష్ణ, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సునీత, మంజుల, ఆంజనేయులు, ప్రభాకర్, గోపి, దుగ్యాల పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసాయి వినాయక స్వీట్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు





**విజేత,భీమవరం ;** భారతీయ సంప్రదాయంలో స్వీట్స్ కు కూడా ప్రాముఖ్యత ఉందని, నోరూరించేలా స్వీట్స్ అంటే అందరికీ ఇష్టమేనని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం అంబేడ్కర్ సెంటర్ లో శ్రీసాయి వినాయక స్వీట్స్ ను శనివారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ 12 ఏళ్ల అనుభవం కలిగిన వినాయక స్వీట్స్ మన ప్రాంతంలో 3వ బ్రాంచ్ ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఎన్నో రకాల స్వీట్స్ ను అందుబాటులోకి తీసుకుని రావడం సంతోషకరమన్నారు. నిర్వాహకులు వినాయక శ్రీనివాస్ మాట్లాడుతూ స్వీట్స్ రంగంలో 12 ఏళ్ల అనుభవంతో అన్ని రకాల స్వీట్స్ ను అందుబాటులో ఉంచుతున్నామని, పెండ్లి సారే మా ప్రత్యేకత అని అన్నారు. కార్యక్రమంలో వడుపు గోపి, కొత్తపల్లి నాగరాజు, ఏఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గృహిణిగా, ప్రజా ప్రతినిధిగా రాణిస్తున్న చాట్ల విజయకు మాతృ దినోత్సవ శుభాకాంక్షలు

మొగుళ్లపల్లి మండల ప్రజలు..



**విజేత:మొగుళ్ళపల్లి :** పుట్టింది సామాన్య కుటుంబంలో..పెరిగింది బీద కుటుంబంలో..ఉన్నత విద్యనభ్యసించిన గృహిణిగా..పిల్లలకు తల్లిగా..భర్త అడుగుజాడల్లో కుటుంబాన్ని చక్కదిద్దడంలో ఆమె క్రియాశీలక పాత్ర పోషించింది. ఆమె మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ..భర్త చాట్ల రవీందర్ ఆర్ఎంపీ వైద్యుడిగా మండలంలో నిరుపేద ప్రజానీకానికి వైద్య సేవలందిస్తూ..మంచి పేరు ప్రఖ్యాతులు పొందాడు. ఆయనకు చేదోడు వాదోడుగా ఉంటూ..గృహిణిగా కన్న పిల్లలను తీర్చిదిద్దడంలో ఆమె ముఖ్య భూమిక పోషించారు. ఈ క్రమంలో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న చాట్ల విజయను గ్రామ ప్రజలు గుర్తించి ఆమెను గ్రామ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలిపించుకున్నారు. ఆమె సర్పంచ్ గా గెలిచినప్పటి నుండి 24 గంటలకు 18 గంటల పాటు ఊరికి సేవలందిస్తూ..ప్రజల మన్ననలు పొందుతున్నారు. నేడు ఆదివారం జరిగే మాతృ దినోత్సవం సందర్భంగా మొగుళ్లపల్లి మండల ప్రజలు ఆమెకు మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ మందిరంలో ఏడ వ వార్షికోత్సవం





**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** సదాశివపేట మండలంలోని ఆరూరు గ్రామంలో హనుమాన్ మందిరం 7వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఉదయాన్నే ఆంజనేయ స్వామికి అభిషేకం నిర్వహించి, చంద్రం దిద్ది స్వామి వారిని అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరూర్ సర్పంచ్ నాయి కోటి లావణ్య మధు దంపతులు ఆలయంలో యజ్ఞం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరూ, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది.

# సత్తుపల్లి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర చేతుల మీదుగా అందజేత



**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మంలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చొరవతో, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజుతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నిరుపేదలకు ఆరోగ్యశ్రీతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా పెద్దఎత్తున ఆర్థిక సహాయం అందేదని గుర్తుచేశారు. గతంలో లక్షల రూపాయల నుంచి రూ.15 లక్షల వరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన సందర్భాలు ఉన్నాయని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రూ.10 లక్షల వరకు వైద్య ఖర్చులు అయిన వారికి కేవలం రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు మాత్రమే చెక్కులు విడుదల చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ పథకాన్ని పునరాలోచించి, నిరుపేదలకు నిజమైన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బెల్లం వేణు, పగడాల నాగరాజు, పేరా వెంకటేశ్వరరావు, పాషా, అప్పారావు, బలుసు మురళీకృష్ణ, లింగన్నబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సృష్టిలో అమ్మకు మించిన అద్భుతం లేదు

మిత్ర హాస్పిటల్లో 100 మంది మాతృ మూర్తులకు నూతన వస్త్రాలు, పండ్లను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు...





**విజేత,భీమవరం ;** కనిపించే దైవం అమ్మ అని, ప్రపంచంలో అన్నిటి కంటే తల్లి ప్రేమ ఎంతో గొప్పదని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని మిత్ర మెడికేర్ హాస్పిటల్ భీమవరం వారి అధ్వర్యంలో 100 మంది మాతృ మూర్తులకు హాస్పిటల్లో నూతన వస్త్రాలను పండ్లు ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ సృష్టిలో అమ్మకు మించిన అద్భుతం లేదని, ఆమె ప్రేమకు మించిన ఆనందం ఉండదన్నారు. ప్రతీబిడ్డకు నిత్యస్ఫూర్తి మాతృమూర్తి అని, సహనం, త్యాగం, ప్రేమ మూర్తీభవించిన తల్లులందరికీ ఎమ్మెల్యే అంజిబాబు మదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. మాతృ దినోత్సవం సందర్భంగా మిత్ర హాస్పిటల్ మాతృ మూర్తులకు నూతన వస్త్రాలను అందించడం అభినందనీయమన్నారు. హాస్పిటల్ డాక్టర్లు డా చుండూరి సాయిబాబు, డా చుండూరి మల్లీశ్వరి, డా చుండూరి విక్రాంత్, డా చుండూరి ప్రియాంక మాట్లాడుతూ ప్రతిఒక్కరి జీవితంలో అమ్మ అనే పిలుపు ఒక అందమైన అనుభూతి అని, బ్రహ్మ సృష్టిలో మాతృ బంధం అద్భుతమైనదన్నారు. అమ్మ ప్రేమను వర్ణించలేమని, జీవితంలో తల్లి ప్రేమను పొందడం ఒక గొప్ప వరమని, పిల్లల కోసం తల్లి చేసే త్యాగం వెలకట్టలేనిదన్నారు. అనంతరం మాతృ మూర్తులకు నూతన వస్త్రాలను పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహారాణా ప్రతాప్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలో మహారాణా ప్రతాప్ సింగ్ విగ్రహ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. మహారాణా ప్రతాప్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చరిత్రలో అత్యంత ధైర్యవంతుడైన రాజుల్లో మహారాణా ప్రతాప్ ఒకరన్నారు. స్వామిమాణం దేశభక్తి ధైర్య సాహసాలకు ఆయన ప్రత్యేకగా నిలిచారని కొనియాడారు. మొగల్ చక్రవర్తి అక్బర్ ఆధిపత్యానికి ఎదురుగా నిలిచి స్వాతంత్రం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. ప్రధానంగా హల్దీ గాటి యుద్ధం ఆయన వీరత్వానికి గుర్తుగా నిలిచిందన్నారు. ఆయన రాజ్యం కోల్పోయిన ఆత్మగౌరవాన్ని కోల్పోలేదన్నారు. శత్రువులకు తలవంచకుండా అడవుల్లో కష్టాలు పడుతూ జీవించాలని గుర్తు చేశారు. నేటి యువత మహారాణా ప్రతాప్ సింగ్ జీవిత నాదశంగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొందిల రజక సంఘం అధ్యక్షుడు బొందిల బలరాం సింగ్, కార్యదర్శి నరేష్ సింగ్ కోశాధికారి మహేందర్ సింగ్, ఉపాధ్యక్షుడు తులసిరాం, విజయ్ సింగ్, రమేష్ సింగ్, లఖన్ సింగ్, బీజేపీ కార్పొరేటర్ మఠం పవన్, బంటు ప్రీతి ప్రవీణ్, నాయకులు పవన్ ముందడ, గోసేవ ప్రతినిధి ధాత్రిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంగ్టి గ్రామంలో భక్తి పారవశ్యం వేలాదిగా తరలివస్తున్న భక్తజనం

**విజేత, కంగ్టి :** సంగారెడ్డి జిల్లా కంగ్టి గ్రామం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతోంది. శ్రీ హేమారెడ్డి మల్లమ్మ ఆలయంలో గణపతి, సరస్వతి సమేత శ్రీ హేమారెడ్డి మల్లమ్మ విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవం నేడు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తున్నారు. గత వారం రోజులుగా ఆలయ ప్రాంగణంలో అఖండ హరినామ సప్తాహ కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భజనలు, కీర్తనలు, ఆధ్యాత్మిక ప్రవచనాలతో కంగ్టి గ్రామమంతా భక్తిరసమయంగా మారింది. వేద పండితుల మంత్రోచ్చారణలతో యజ్ఞాలు, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ పరిసరాలు పవిత్ర వాతావరణంతో నిండిపోయాయి. నేడు ప్రధాన ఘట్టంగా గణపతి, సరస్వతి సమేత శ్రీ హేమారెడ్డి మల్లమ్మ విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మహిళలు నిండు కలశాలతో మంగళహారతులు ఇస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భాజాభజంత్రీలు, డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాల నడుమ దేవతామూర్తుల ఊరేగింపు గ్రామ వీధుల్లో అంగరంగ వైభవంగా సాగింది. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో, పూలతో అలంకరించడంతో కంగ్టి గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు, తీర్థప్రసాదాల



పంపిణీ చేపట్టడంతో ఆలయ ప్రాంగణం జన సందోహంతో కిటకిటలాడుతోంది. ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు సమిష్టిగా కృషి చేస్తున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేపట్టారు. శ్రీ హేమారెడ్డి మల్లమ్మ ఆశీస్సులతో గ్రామానికి మరింత అభివృద్ధి, ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థిస్తున్నారు. ఈ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం కంగ్టి గ్రామ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలవనుందని గ్రామస్థులు



ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మిషన్ భగీరథ నీళ్లు నిలిచిపోవడంతో హర్కాయి గ్రామంలో తీవ్ర నీటి సంక్షోభం



రెండు రోజుల నుంచి, రాని మిషన్ భగీరథ నీళ్లు, ఎండి పోతున్న బావి.

తాగడానికి నీళ్లు లేక ఉక్కిరి బిక్కిరి అయితున్న హర్కాయి జనాలు.

మారు మూల గ్రామం లో నీళ్ల కష్టాలు.

తాగడానికి నీళ్లు లేక తీవ్ర ఇబ్బంది లో జనాలు.

మిషన్ భగీరథ నిర్వహణ లోపము తో సరఫరా లో అంతరాయం.

**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని మారుమూల గ్రామం హర్కాయిలో గత రెండు రోజులుగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండుతున్న ఎండలు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో గ్రామంలో నీటి కొరత మరింత తీవ్రమైంది. గ్రామస్తులు తాగునీటి కోసం పడుతున్న అవస్థలు ఆందోళన కలిగిస్తున్నాయి. హర్కాయి గ్రామంలో తాగునీటి కోసం ప్రధానంగా మిషన్ భగీరథ పథకంపైనే ప్రజలు ఆధారపడుతున్నారు.గ్రామంలో ఒకే ఒక్క బావి ఉండగా, ఎండల తీవ్రత కారణంగా భూగర్భ జలాల మట్టం రోజురోజుకూ పడిపోతోంది. దీంతో బావిలో నీటి మట్టం గణనీయంగా తగ్గిపోయి, గ్రామ ప్రజలకు సరిపడా నీరు అందడం లేదు. కొన్ని ప్రాంతాల్లో బావులు పూర్తిగా ఎండిపోయిన పరిస్థితి నెలకొంది. గత రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు తాగునీటి కోసం ఉదయం నుంచే బిందెలతో బావుల వద్ద బారులు తీరుతున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది గ్రామస్తులు దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది. తాగునీటి కొరతతో పాటు పశువులకు కూడా నీరు అందక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ



ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని ఆరోపిస్తున్నారు. వేసవి ప్రారంభంలోనే ఈ పరిస్థితి ఉంటే రానున్న రోజుల్లో సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హర్కాయి గ్రామానికి తక్షణమే ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేయాలని, మిషన్ భగీరథ పైపులైన్ లో తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామ ప్రజలు



ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అదేవిధంగా గ్రామంలో అదనపు బోర్లు త్రవ్వించి, శాశ్వత నీటి వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలను ముందుగానే గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం హర్కాయి గ్రామంలో నెలకొన్న పరిస్థితి గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంక్షోభానికి అద్దం పడుతోంది.

# స్పెషల్ లీవ్ పిటిషన్ వేయడం హేయమైన చర్య

2003 డియస్సి టీచర్లకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

పీఆర్ టీయూ టిఎస్ అసోసియేటెడ్ అధ్యక్షులు మల్లారెడ్డి

**విజేత,పాపన్నపేట :** 2003 డియస్సి ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (ఓపిఎస్) వర్తింప చేయాలని గౌరవ డివిజన్ బెంచ్ స్పష్టమైన తీర్పు ఇవ్వడం జరిగిందని, అయినప్పటికీ ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటిషన్ వేయడం హేయమైన చర్య అని పీఆర్టీయూ టిఎస్ రాష్ట్ర . అసోసియేటెడ్ అధ్యక్షులు ఎల్.మల్లారెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం మెదక్ లో మాట్లాడుతూ తేదీ 01-09-2004 కు ముందు నోటిఫికేషన్ జారీ చేసి, అనంతరం నియామకాలు పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని అమలు చేస్తోందని గుర్తు చేశారు. ఇదే విధంగా పలు రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు 57/4, 57/5



ప్రకారం అమలు చేశాయని, మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కోరారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారితో టిజిఈజేఏసీ నాయకత్వం జరిపిన చర్చల్లో కూడా ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.ఈ నేపథ్యంలో కోర్టు తీర్పులను, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్నీ పరిగణనలోకి తీసుకోకుండా అధికార యంత్రాంగం ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించడం సరికాదని వారు విమర్శించారు. ఉద్యోగుల పట్ల సానుభూతితో వ్యవహరించి, కోర్టు ఉత్తర్వుల ప్రకారం 2003 బాజ ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల న్యాయమైన హక్కుల కోసం పీఆర్ టీయూ టిఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమములో డియస్సి 2003 బాధితులు తాళ్ళ శ్రీనివాస్, సుంకరి కృష్ణ, రాఘవేందర్, అంజిబాబు, ఇమ్మడి సంతోష్ కుమార్, శిరేగే చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్





**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలంలోని నాగ్సాన్ పల్లి గ్రామ శివారులో మంజీరా నది నుంచి శుక్రవారం అర్ధరాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి వెళ్లి రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని ఠాణాకు తరలించినట్లు పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ట్రాక్టర్ లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.మండలంలో మంజీరా నది, చెరువుల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుకలు నిర్వహించేలా సహకరించాలి..!

ఖురేషీలతో సమావేశం నిర్వహించిన నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్



**విజేత మామడ:** బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట నిబంధనల అమలు,సామరస్య వాతావరణం కొనసాగింపుపై ఖురేషీలతో నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ ఇతర పోలీస్ అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పండుగ సమయంలో ప్రభుత్వ నిబంధనలు, జంతువుల అక్రమ రవాణా నివారణ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించారు.అలాగే చట్ట విరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుకలు నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు. ఈ సమావేశంలో నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, పట్టణ ఇన్స్పెక్టర్ సమ్మయ్య,ఇతర పోలీస్ అధికారులు, ఖురేషీ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్ లో మెరుగైన వైద్యం పొందవచ్చు

కిడ్నీ సమస్యలంటే భయం వద్దు సరైన సమయంలో స్పందిస్తే డయాలసిస్ నుండి విముక్తి పొందవచ్చు








**విజేత.దేవరకొండ :** కిడ్నీలు ఫెయిల్ అయ్యాయని తెలియగానే చాలామంది ప్రాణం పోయిందన్నంత భయపడతారు.కానీ అది నిజం కాదు,అని యశోద హాస్పిటల్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ చేతన్ వీరమనేని ధైర్యం చెప్పారు. దేవరకొండకు చెందిన 32 ఏళ్ల పద్మ అనే యువతికి జరిగిన విజయవంతమైన చికిత్స వివరాలను వెల్లడించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.గాజీనగర్ కు చెందిన పద్మ తీవ్రమైన జ్వరం,ఒళ్లంతా వాపులు, మూత్రం రాకపోవడం వంటి ఇబ్బందులతో మలక్‌పేట్ యశోద ఆసుపత్రికి వచ్చారు,ఆమె పరిస్థితి చూస్తే కిడ్నీలు వేగంగా దెబ్బతినే రాపిడ్లీ ప్రోగ్రెసివ్ రీనల్ ఫెయిల్యూర్ అనే ప్రమాదకర స్థితిలో ఉన్నారు.డాక్టర్ చేతన్ వీరమనేని మాట్లాడుతూ మేము ఆమెను చూడగానే మొదట భయం పోగొట్టి, కిడ్నీ ఎందుకు దెబ్బతింటుందో తెలుసుకోవడానికి అల్ట్రాసౌండ్ ద్వారా రీనల్ బయాప్సీ చేశాము. రిపోర్ట్స్ రాగానే ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పెషల్ నెఫ్రాలజీ ట్రీట్మెంట్ మొదలుపెట్టాం.?ఇక్కడ నేను ఒక విషయం గట్టిగా చెప్పాలి.డయాలసిస్ మొదలైన రోగుల్లో దాదాపు 50 నుండి 60 శాతం మందికి,సమస్యను మొదటి రోజే గుర్తిస్తే జీవితాంతం డయాలసిస్ అవసరం లేకుండానే కిడ్నీలను కాపాడవచ్చు. ముఖ్యంగా యువతలో కిడ్నీలు తిరిగి కోలుకునే శక్తి ఎక్కువగా ఉంటుంది. పద్మ విషయంలో కూడా అదే జరిగింది.ఇప్పుడు ఆమె పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అవుతున్నారు. యశోద ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్ మాట్లాడుతూ పల్లెటూర్ల నుండి వచ్చే చాలామంది రోగులు ఒకసారి డయాలసిస్ పడగానే ఇక అంతే అని వదిలేస్తున్నారు.కానీ అధునాతన వైద్యంతో అది నయం అవుతుందని నిరూపించడమే ఈ సక్సెస్ ఉద్దేశం.మలక్‌పేట్ యశోదలో ఉన్న అత్యాధునిక టెక్నాలజీ ఇలాంటి క్లిష్టమైన కేసుల్లో ప్రాణాలు కాపాడేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. కిడ్నీ సమస్యను త్వరగా గుర్తిస్తే శాశ్వత డయాలసిస్ తప్పించుకోవచ్చు.కిడ్నీ వ్యాధి అసలు కారణం తెలియాలంటే బయాప్సీ అవసరం.భయపడకుండా సరైన నెఫ్రాలజీ నిపుణులను సంప్రదించాలి.?ఈ సమావేశంలో యూనిట్ హెడ్ కె.శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# మే 11 నుంచి మోడల్ స్కూల్లో సమ్మర్ క్యాంప్ ప్రారంభం

అవకాశం సద్వినియోగం చేసుకోవాలి. మండల విద్యాధికారి పురందాస్





**విజేత చేవెళ్ల :** పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల చేవెళ్ళ లో ఈ నెల 11 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ ( వేసవి శిక్షణ శిబిరం) ఏర్పాటు చేయబడిందని పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నప్పరెడ్డి మరియు మండల విద్యాధికారి పురందస్ తెలిపారు. ఇట్టి సమ్మర్ క్యాంప్ లో 6వ తరగతి నుండి 9 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడానికి అర్హులన్నారు. ఇట్టి సమ్మర్ క్యాంప్ లో 100 మంది విద్యార్థులు పాల్గొనడానికి అవకాశం ఉందని ఇందులో చిత్రలేఖనం, సంగీతం, నృత్యం, యోగా, కరాటే, కంప్యూటర్ శిక్షణ, పర్సనాలిటీ డెవలప్మెంట్, సైన్స్ ప్రయోగాలు, క్విజ్ మొదలైన అంశాలు ఉంటాయని తెలిపారు. ఈ క్యాంప్ లో పాల్గొనే విద్యార్థులకు ప్రతి రోజు స్నాక్స్ అందజేస్తారని మండల విద్యఅధికారి పురందస్ అన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక అవగాహన మొదలైన లక్షణాలు పెంపొందించడానికి ఈ సమ్మర్ క్యాంప్ దోహదపడుతుంది అని అన్నారు. మండలంలోని 6 వ తరగతి నుండి 9 వ తరగతి చదివే విద్యార్థులు ఎవరైనా ఇట్టి సమ్మర్ క్యాంప్ లో ప్రవేశం పొందవచ్చు. ప్రవేశం పొందడానికి పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల చేవెళ్ళ లో సంప్రదించాలని పాఠశాల ప్రిన్సిపల్ కోరారు. ఈ ప్రవేశం పొందడానికి విద్యార్థి పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రాగలరని ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు. రాగలరని ప్రిన్సిపాల్ తెలిపారు.

# 12వ వార్డులో తాగునీటి సమస్యకు పరిష్కారం



**విజేత చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు ( మల్కాపూర్)లో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ అతెల్లి మనీషా అనంతరెడ్డి ఆధ్వర్యంలో కొత్త బోరు వేయించారు. శనివారం వారు బోరు ప్రారంభించారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ మనీషా అనంతరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడం మున్సిపాలిటీ ప్రధాన బాధ్యత అని, తాగునీటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ మాధవి యాదిరెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ శైలజ, ఇంద్రసేనారెడ్డి, యాదిరెడ్డి, జిలాని, సద్దాం, భుజంగారెడ్డి, రాజు, శ్రీశైలం, కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్థిక చోదకశక్తి కేసీఆర్



2014లో తెలంగాణ ఏర్పడ్డ నాడు వ్యవసాయం సంక్షోభంలో ఉన్నది. పవర్ హాలీడేలపై పరిశ్రమల యాజమాన్యాలు ఉద్యమిస్తున్నాయి. కరెంట్ కష్టాలతో రాష్ట్రం మొత్తం చీకటిలో మగ్గుతున్నది. ఉమ్మడి రాజధాని పేరిట హైదరాబాద్‌లో ఆంక్షలు అమలవుతున్నాయి. వలస పాలనలో 60 ఏండ్ల విధ్వంసం తర్వాత ఏది, ఎక్కడ, ఏ స్థితిలో ఉందో స్పష్టత లేని అయోమయ వాతావరణంలో కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ పునర్నిర్మాణ ప్రక్రియ మొదలైంది. తెలంగాణలో విద్యుత్తు సమస్యల పరిష్కారానికి రెండేండ్ల సమయం పట్టవచ్చని, అందరూ సహకరించాలని అంతకుముందు ఎన్నికల సభల్లోనే ప్రజలను కేసీఆర్ కోరారు. ఒకవైపు ఏడు మండలాలతో పాటు సీలేరు విద్యుత్తు కేంద్రాన్ని ఆంధ్రలో కలపడం, కాళ్లల్లో కట్టెలు పెట్టినట్టు విద్యుత్తు పీపీఏలను చంద్రబాబు రద్దు చేయడం వంటి అనేక సమస్యలు తొలి ప్రభుత్వానికి స్వాగతం పలికాయి. వాటన్నింటిని అధిగమించి రాష్ట్రం ఏర్పడిన అనతికాలంలోనే కేసీఆర్ విద్యుత్తు సమస్యను తీర్చారు. తద్వారా దేశంలో వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇచ్చిన తొలి రాష్ట్రంగా కీర్తి గడించారు. ఏదైనా సమస్యను పైపైన నామ్ కే వాస్తే అన్నట్టు అర్థం చేసుకుని, చూపే పరిష్కారం తాత్కాలికంగా తీవ్రతను తగ్గించినా దీర్ఘకాలికంగా ఆ సమస్య ఇంకా పెద్దదవుతుంది. కానీ, సమస్య మూలాల్లోకి వెళ్లి, కారణాలను విశ్లేషించి, మూలాల్లోంచి దాన్ని తొలగించేలా పరిష్కారం చూపితే క్రమంగా సమస్య తీవ్రత తగ్గుతుంది. కొంతకాలానికి ఆ సమస్యే కనుమరుగవుతుంది. కేసీఆర్ చేసింది ఇదే. కరెంట్ ఎప్పుడొస్తదని ఎదురుచూసే స్థితి నుంచి కరెంట్ పోతే వార్త అనే స్థాయికి తెలంగాణను తీసుకువచ్చారు కేసీఆర్. కరెంట్ కోసం ఇందిరాపార్కు వద్ద పరిశ్రమల యజమానులు ధర్నా చేసిన రోజుల నుంచి 2023 నాటికి తలసరి విద్యుత్తు వినియోగంలో జాతీయ సగటు (1,196 యూనిట్లు)ని మించి దాదాపు రెండింతలు (2,166 యూనిట్లు) పెరిగే స్థితికి చేర్చారు. ఈ ఆధునిక యుగంలో విద్యుత్తు ఒక నిత్యావసరం. మౌలిక వసతులతోపాటు డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లలో తీసుకొచ్చిన మార్పులు, క్వాలిటీని మెయింటెన్ చేయడం, గత పదేండ్లలో ఈ రంగంలో పెద్ద మొత్తంలో పెట్టిన మూలధన వ్యయంతో తెలంగాణ స్థాపిత విద్యుత్తు సామర్థ్యం 7,778 మెగావాట్ల నుంచి 25 వేల మెగావాట్లకు చేరుకున్నది. తెలంగాణను పవర్ బ్యాంక్‌గా మార్చిన ఘనత కేసీఆర్‌దే.

ఇక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయానికి వస్తే, 2014లో రూ.40 వేల కోట్ల రెవెన్యూ ఆదాయంతో సమస్యల వలయంలో మొదలైన తెలంగాణ ప్రయాణం 2023 నాటికి రూ.1.6 లక్షల కోట్ల రెవెన్యూ ఆదాయానికి చేరింది. ఈ దశాబ్ద కాలంలో ఏ రాష్ట్రం కూడా ఇంతటి రెవెన్యూ పెరుగుదలను చూడలేదు. దీని వెనుక కఠోర శ్రమ ఉంది. కేంద్రం మద్దతు లేకుండానే, కేంద్రం పెట్టే ప్రజాకంటక విధానాలను తట్టుకొని, వారిచ్చే తాయిలాల వంటి సబ్సిడీలకు ఆశపడకుండా కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ అద్భుతమైన ప్రగతిని చూసింది. బలమైన రాష్ట్రాలే బలమైన దేశానికి నాంది అని చెప్పే కేసీఆర్ ఫెడరల్ నినాదాన్ని ముందుగా తన పాలనలో, తన రాష్ట్రంలో అమలుచేసి చూపించారు. ప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టిపెట్టారు. గ్రామాల నుంచి మండలాలకు రోడ్లు, మండలాల నుంచి జిల్లా కేంద్రాలకు డబుల్ రోడ్లు, గ్రామ గ్రామాన పల్లె ప్రకృతి వనాలు, ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు, సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల పునరుద్ధరణ, సమయానికి చెరువులను నింపడం, చేప పిల్లల పంపిణీ, శ్మశానవాటికల నిర్మాణం, చెత్త సేకరణ, హరితహారం, 24 గంటల కరెంట్, చెక్ డ్యాంల నిర్మాణం, రైతు వేదికలు, గురుకుల పాఠశాలలు, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు.. ఇవన్నీ కేసీఆర్ ప్రభుత్వ ప్రగతి సాధ నాలు. ఇవే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేసి రాష్ట్ర రెవెన్యూ పెరుగుదలకు దోహదపడ్డాయి. కాలంతోపాటు అర్బన్ రెవెన్యూ పెరగడం ఎక్కడైనా సహజమే. కానీ, రూరల్‌లో ఈ స్థాయిలో రెవెన్యూ పెరగడమనేది కేవలం తెలంగాణలోనే, కేసీఆర్ పాలనలోనే సాధ్యపడింది. నైపుణ్యం గల మానవ వనరులున్న తెలంగాణలో మన మాంసం అవసరాలను రాష్ట్రంలోనే తీర్చుకోలేమా? ఎందుకు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద స్థాయిలో గొర్రెలను దిగుమతి చేసుకుంటున్నాం? అని కేసీఆర్ ప్రశ్నించుకున్నారు. ఆ ప్రశ్నల నుంచే గొర్రెల పంపిణీ పథకమనే సమాధానం పుట్టింది. ఆ పథకం మూలంగా రాష్ట్రంలో గొర్రెల సంఖ్యతోపాటే ఆయా వర్గాల ఉపాధి, వారి కొనుగోలు శక్తి పెరిగాయి. ఇవి రాష్ట్ర ప్రగతికి దోహదపడ్డాయి. గొర్రెల పెంపకంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచింది. అత్యధిక తలసరి మాంసం అందుబాటులో ఉన్న రాష్ట్రంగా అవతరించింది. (29.21 కిలోలు/సంవత్సరం).

తెలంగాణ చెరువుల్లో కనుమరుగైన ఎర్ర రొయ్యలు, మంచినీటి చేపలు, చెరువులను ఎల్లప్పుడూ నీటితో నింపడం ద్వారా గ్రామీణ వ్యవస్థకు ఒనగూడే ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాల గురించి కేసీఆర్ సూక్ష్మంగా చర్చించిన సందర్భాలెన్నో. ఒక్కొక్క పని చేస్తూ, ఒక్కో మెట్టు ఎక్కుతూ ఆయన చేసిన పనులు, తద్వారా గ్రామాల్లో జరిగిన ప్రగతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసింది. జనాభా ఎక్కువ ఉన్నచోట పెరిగిన మౌలిక వసతులు, ఉపాధి, సగటు గ్రామీణ తెలంగాణ కొనుగోలు శక్తే ప్రగతికి సూచికలు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్‌తో పాటు టైర్-2 నగరాలు, గ్రామాల్లో మూలధన పెట్టుబడిపై ఎక్కువగా దృష్టిసారించింది. అలాగే కేసీఆర్ హయాంలో సంక్షేమం కూడా అభివృద్ధికి దోహదపడే విధంగా సాగింది. సంక్షేమ పథకాలు పొందిన వర్గాల్లో మారిన వారి జీవనశైలి, పెరిగిన ఆత్మవిశ్వాసం, భవిష్యత్తుపై ఆశలతో మరింత మెరుగైన వృద్ధి వైపు అడుగులు వేసేలా చేశాయి. పెరిగిన సామాన్యుల జీవన ప్రమాణాలు ఆర్థిక వ్యవస్థకు మరింత దోహదం చేశాయి. ప్రతీ రంగంలోనూ ఉపాధికి కొత్త అవకాశాలు పుట్టుకొచ్చాయి. పింఛన్లు, రైతుబంధు, గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపి ణీ, దళిత బంధు, బీసీ బంధు, 24 గంటల కరెం ట్, గ్రామాలకు మ్యాచింగ్ గ్రాంట్లు, రైతు బీమా లాంటి పథకాల ద్వారా నేరుగా గ్రామాల్లోకి డబ్బును పంపించడంతో వలసలు ఆగాయి. వలసల వాపస్‌నూ మనం చూశాం. స్థానికంగా ఆర్థిక కార్యకలాపాలు పుంజుకున్నాయి. తాము ఉన్నకాడనే ఉపాధి దొరుకుతుందనే ధీమా ప్రజల్లో కలిగింది. ఇలాంటి భరోసా కల్పించడమే కదా ఇంటి పెద్దగా ప్రభుత్వం చేయాల్సిన పని. వ్యవసాయం విషయంలో చెప్పుకోవాలంటే చర్విత చరణమే. మన దగ్గర పంట కొనలేక కేంద్రమే చేతులెత్తేసింది. కేంద్రం మీద ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వమే ధర్నా చేయాల్సినంత పంట పండింది తెలంగాణలో. వలసల జిల్లాలని పేరుపడ్డ పాలమూరు, కరీంనగర్‌లలో పక్క రాష్ట్రాల కూలీలు వచ్చినా ఇంకా డిమాండ్ ఉందంటే వ్యవసాయ రంగంలో ఏ స్థాయిలో ఉపాధి పెరిగిందో అర్థం చేసుకోవాలి. అత్యధిక జనాభా ఆధారపడిన వ్యవసాయాన్ని తొలి ప్రాధాన్యంగా భావించి నీళ్లు, కరెంట్, మార్కెటింగ్‌తో పాటు పెట్టుబడి కోసం రూ.72 వేల కోట్లను రైతుబంధు రూపంలో ఇవ్వడంతో పంట ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తులు, ఉపాధి పెరగడం, వ్యవసాయ ఆధారిత రంగాల్లో ప్రగతితో తెలంగాణలో వచ్చినంత మార్పు.. ఈ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా రాలేదు.

తెలంగాణను ఎంఎస్ స్వామినాథన్ మెచ్చుకున్నారు. ఐక్యరాజ్యసమితి పొగిడింది. దేశం స్ఫూర్తిపొంది రైతుబంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథలను కాపీ కొట్టింది. కేసీఆర్ ప్రభుత్వం ఎంత నిశిత పరిశీలనతో, ప్రగతికాముకంగా పనిచేసిందో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. కమలనాథులు ఊదరగొట్టే గుజరాత్ మోడల్ నుంచి ఒక్కటంటే ఒక్క పథకాన్నీ దేశం ఈ స్థాయిలో ఆమోదించలేదు. కానీ, అనతికాలంలోనే తెలంగాణ మోడల్ అంటే ఏంటో దేశం చూసింది. దేశాన్ని మనవైపు చూసేలా చేశారు కేసీఆర్. ఆర్థికరంగ నిపుణులు డాక్టర్ జీఆర్ రెడ్డి లాంటి వారి సూచనలు, కేసీఆర్ సూక్ష్మ, దూరదృష్టితో తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ జీవన ప్రమాణాల్లో, మౌలిక సదుపాయాల కల్పనలో, ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపడంలో అద్భుత విజయం సాధించింది. ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో అద్భుత ప్రగతిని మనం చూశాం. 2014-2023 మధ్యకాలంలో తెలంగాణ జీఎస్డీపీ రూ.4.5 లక్షల కోట్ల నుంచి రూ.16 లక్షల కోట్లకు చేరింది. ఈ పెరుగుదలను మెట్రో నగరమున్న మరే రాష్ట్రం సాధించలేకపోయింది. సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లలాగా సాగిన కేసీఆర్ పాలనలో నగరాభివృద్ధితోపాటు గ్రామీణాభివృద్ధి జరగడంతోనే ఇది సాధ్యమైంది. నిజానికి తెలంగాణలో, ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో గత పదేండ్లలో జరిగిన పనులు అనేక పరిశోధనలకు కేంద్రంగా మారాయి. 'తెలంగాణ వెనుకబడ్డ ప్రాంతం కా దు, వెనుకవేయబడ్డ ప్రాంతం. తెలంగాణ ధనిక రాష్ట్రం, సాంస్కృతిక వైభవమున్న రాష్ట్రం' అని ఉద్యమంలో చెప్పిన ప్రతీ మాటను తన పాలనలో, పనితీరుతో, సాధించిన ఫలితాలతో దేశం ముందు నిరూపించి, తెలంగాణను ఒక అభివృద్ధి మోడల్‌గా ప్రపంచానికి పరిచయం చేశారు కేసీఆర్.

# సుంకాలతో వస్త్ర పరిశ్రమ కుదేలు!

డొనాల్డ్ ట్రంప్ సర్కార్ విధించిన సుంకాలు భారతీయ వస్త్ర పరిశ్రమ, ఎగుమతిదారులపై తీవ్రంగా పడింది. తమ ఆదాయం సగానికి పడిపోయినట్టు 34 శాతం వ్యాపార సంస్థలు నివేదించాయి. ఈ మేరకు కాన్ఫెడరేషన్‌ఆఫ్ ఇండియన్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ (సీఐటీఐ) నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. భారత వస్త్ర ఎగుమతుల కు అతిపెద్ద మార్కెట్ అమెరికా. మన దేశ మొత్తం వస్త్ర ఎగుమతుల్లో అమెరికా వాటా 10.8 బిలియన్ డాలర్లు కావడం గమనార్హం. భారత వస్త్ర ఎగుమతుల్లో ఇది సుమారు 30 శాతం. భారత ఎగుమతులపై ట్రంప్ సర్కార్ 25 శాతం అదనపు సుంకం, 25 శాతం జరిమానా, మొత్తంగా 50 శాతం సుంకం విధించింది. ఇది మన వస్త్ర ఎగుమతులను తీవ్రంగా దెబ్బతీసింది. సెప్టెంబర్-అక్టోబర్ నెలల్లో 60 అగ్ర వస్త్ర ఎగుమతిదారులు, పరిశ్రమల సంఘాలతో మాట్లాడి సీఐటీఐ ఈ నివేదికను విడుదల చేసింది. పోటీని తట్టుకుని నిలబడటానికి 25 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్నట్టు 67 శాతం ఎగుమతిదారులు తెలిపారు. ఈ క్రమంలో నష్టాలను భరించాల్సి వస్తున్నదని సీఐటీఐ సెక్రెటరీ జనరల్ చంద్రిమా ఛటర్జీ పేర్కొన్నారు. 'వస్త్ర పరిశ్రమ స్వల్ప మార్జిన్ కలిగిన వ్యాపారం. అయినప్పటికీ, వినియోగదారులను పోగొట్టుకోకుండా ఉండేందుకు చాలా కంపెనీలు డిస్కౌంట్లు ఇస్తూ నష్టాలను భరిస్తున్నాయి. అమెరికాతో చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఏదైనా ఉపశమనం కలుగుతుందని వస్త్ర పరిశ్రమలు ఆశిస్తున్నాయి' అని ఛటర్జీ పేర్కొన్నారు. భారతదేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 2.3 శాతం వాటా కలిగిన, 4.5 కోట్ల మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న వస్త్ర పరిశ్రమలు పెట్టుబడుల ప్రవాహం మందగించడం సహా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. దానికితోడు సుంకాల ప్రభావంతో అమ్మకాలు తగ్గిపోయి, ఆదాయాలు పడిపోయినట్టు భారతీయ వ్యాపారులు చెప్తున్నారు. అమెరికన్ల నుంచి డిస్కౌంట్ల కోసం అభ్యర్థనలు (30 శాతం), ఆర్డర్లను రద్దు చేయడం లేదా వాయిదా వేయడం (25 శాతం), ఆర్డర్ మొత్తంలో కోత (20 శాతం) తదితర కారణాల వల్ల ఆదాయాలు గణనీయంగా పడిపోయినట్టు పేర్కొంటున్నారు. ఆర్డర్ల మందగమనం కారణంగా గోదాంలలో స్టాక్ పేరుకుపోయి 85 శాతం కంటే ఎక్కువ మంది భారతీయ ఎగుమతిదారులు సతమతమవుతున్నారు. గతేడాది సెప్టెంబర్‌తో పోలిస్తే 2025 సెప్టెంబర్‌లో వస్త్రాల ఎగుమతులు 10.34 శాతం తగ్గడం ఏ మాత్రం ఆశ్చర్యపరచలేదు. తత్ఫలితంగా చాలా మంది ఎగుమతిదారులు, ముఖ్యంగా ఎంఎస్‌ఎంఈలు (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) తీవ్రమైన మూలధన వ్యయం కొరతను ఎదుర్కొంటున్నాయి. అంతేకాదు, మూలధన వ్యయం అవసరాలు 30 శాతానికి పైగా పెరిగినట్టు 40 శాతం మంది ఎగుమతిదారులు నివేదించారు. ఇది వస్త్ర రంగంలో పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడిని నొక్కిచెప్తున్నది.



భారతీయ వస్త్రాలపై అమెరికా సుంకాల ప్రభావం దేశవ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తున్నది. ఎగుమతిదారులు, ముఖ్యంగా ఎంఎస్‌ఎంఈలు ఆర్డర్ల రద్దుతోపాటు పోటీతత్వాన్ని తట్టుకునేందుకు భారీ డిస్కౌంట్లు ఇస్తున్నాయి. వియత్నాం, బంగ్లాదేశ్ వంటి తక్కువ సుంకం ఉన్న దేశాలతో పోటీపడుతున్నందున పెద్ద, చిన్న పరిశ్రమలు కూడా తీవ్ర ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నాయి. అంతా స్థిరపడిన తరుణంలో అకస్మాత్తుగా వచ్చిన మార్పు తమ వ్యాపారాలను నాశనం చేసిందని సూరత్‌కు చెందిన జేపీ కాచివాలా కంపెనీ డైరెక్టర్ ధర్మేష్ కాచివాలా ఆవేదన వ్యక్తం చేశారు. 'మేం పూర్తిగా అమెరికా మార్కెట్‌పై ఆధారపడ్డాం. యూఎస్ వినియోగదారులు కోరినట్టుగా అధిక నాణ్యతతో కూడిన వస్త్రాలను తయారు చేస్తాం. కాబట్టి, మా పెట్టుబడి ఎక్కువగా ఉంటుంది. సుంకాల నేపథ్యంలో దేశీయ మార్కెట్లపై దృష్టిసారించాలని ఇప్పుడు సలహా ఇస్తున్నారు. కానీ, పోటీ తీవ్రంగా ఉంది. అంతేకాదు, దేశీయ మార్కెట్ లాభదాయకం కాదు' అని ఆయన చెప్పారు. దేశంలోని వస్త్ర పరిశ్రమ కుదేలైంది. ఒక్క సూరత్‌లోనే ఉత్పత్తిలో 30-40 శాతం క్షీణత, రూ.7,200 కోట్లకు పైగా ఆదాయం కోల్పోయినట్టు అంచనా. ఈ నేపథ్యంలో కర్మాగారాలు పనిదినాలను తగ్గించుకుంటున్నాయి. డిమాండ్ పడిపోవడంతో వస్త్ర పరిశ్రమలు ప్రమాదంలో పడ్డాయి. పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో దేశీయ మార్కెట్‌లో ప్రస్తుతం డిమాండ్ ఎక్కువగా ఉంది. కానీ, ఇది మూణ్నాలుగు నెలల్లో తగ్గిపోతుందని కాచివాలా అంచనా వేశారు. 'మేం ఇతర ఎగుమతి మార్కెట్లను అన్వేషిస్తున్నాం. కానీ, కొత్త మార్కెట్లలో పాగా వేసేందుకు కనీసం ఆరు నెలల సమయం పడుతుంది. అమెరికాతో పోలిస్తే యూరోపియన్ మార్కెట్ల పరిమాణం చాలా తక్కువ. గత మూడు నెలలుగా మా పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు' అని ఆయన చెప్పారు. సుంకాల ప్రభావాన్ని అధిగమించడానికి ఎగుమతిదారులు గల్ఫ్, ఆగ్నేయాసియాలోనూ భారీ డిస్కౌంట్లను అందిస్తున్నారు. ప్రత్యామ్నాయ ఉత్పత్తి స్థావరాలను అన్వేషిస్తున్నారు. యూకేతో భారత్ చేసుకుంటున్న స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాలతో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. అయితే, అమెరికా సుంకాల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రస్తుత రుణాల చెల్లింపుపై తాత్కాలికంగా వెసులుబాటు ఇవ్వాలని, మూలధన వ్యయం కోసం పూచీకత్తు లేని రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని వస్త్ర పరిశ్రమలు కోరుతున్నాయి. ముడి పదార్థాల దిగుమతులపై ఉన్న ఆంక్షలు, దిగుమతి సుంకాలను తొలగించాలని అభ్యర్థిస్తున్నాయి. అంతేకాదు, సిబిల్ స్కోర్‌ను ప్రభావితం చేయకుండా రుణాలపై వడ్డీ మినహాయింపులను ఆశిస్తున్నాయి. ప్రభుత్వం ఉపశమన ప్యాకేజీని ప్రకటిస్తే తాత్కాలికంగా ఊపిరి పీల్చుకుంటామని, కార్మికుల ఉపాధిని కాపాడుకోగలమని పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి.



# జిన్‌పింగ్‌తో భేటీ అద్భుతంగా జరిగింది.. చైనాపై టారిఫ్‌లను తగ్గిస్తున్నా : ట్రంప్

అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరు దేశాల అధినేతలు భేటీ అయ్యారు. దక్షిణ కొరియా వేదికగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా చైనాకు ట్రంప్ గుడ్‌న్యూస్ చెప్పారు. చైనాపై విధించిన టారిఫ్‌లను 10శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. బుసాన్‌లో దాదాపు రెండు గంటల పాటూ జరిగిన భేటీలో పలు అంశాలపై ఇరువురూ చర్చించారు. ఇక భేటీ అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. జిన్‌పింగ్‌తో సమావేశం అద్భుతంగా జరిగిందని తెలిపారు. అనేక అంశాలపై చర్చించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఫెంటనిల్ పేరుతో చైనాపై విధించిన 20శాతం సుంకాలను 10శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఇక ఈ భేటీలో సోయాబీన్ కొనుగోళ్లను తిరిగి ప్రారంభించడం, అరుదైన ఖనిజాల ఎగుమతికి సంబంధించిన సమస్యలు పరిష్కారమైనట్లు ట్రంప్ తెలిపారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. ఆయన ఓ గొప్ప నేత అని కొనియాడారు. ఆయనకు 10కి 12 మార్కులు ఇస్తానని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# వందే భారత్? స్లీపర్?లో బ్లాంకెట్స్?

# చూడండి ఎలా ఉన్నాయో! ఓ ప్రయాణికుడి ఫస్ట్? రివ్యూ..




సాధారణంగా రైళ్లలో ఇచ్చే దుప్పట్ల పరిశుభ్రతపై ఫిర్యాదులను పరిష్కరించేందుకు, భారతీయ రైల్వే వినూత్న రీమూవబుల్ బ్లాంకెట్ కవర్?ను ప్రవేశపెట్టింది. దీనివల్ల ప్రయాణికులకు శుభ్రమైన దుప్పట్లు అందుబాటులో ఉంటాయి. ఆ విధంగా వందే భారత్? స్లీపర్? రైళ్లలో తీసుకొచ్చిన కొత్త రకమైన బ్లాంకెట్లపై ఓ ప్రయాణికుడు చేసిన రివ్యూ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ నెల 17న ప్రధాని నరేంద్ర మోదీ వందే భారత్? స్లీపర్? రైలును ప్రారంభించారు. కోల్?కతా -- గౌహతి మధ్య నడిచే రైలును ప్రధాని లాంచ్? చేశారు. భారతీయ రైల్వేలో ఎంతో ప్రత్యేకంగా నిలిచేలా ఈ వందే భారత్? స్లీపర్? రైలును రూపొందించారు. ముఖ్యంగా రాత్రిపూట, సుదూర ప్రయాణాల కోసం దీన్ని తీసుకొచ్చారు. సీటింగ్-ఓన్లీ కోచ్?లతో చిన్న ప్రయాణాలపై దృష్టి సారించిన మునుపటి వందే భారత్ సేవల మాదిరిగా కాకుండా, ఈ వెర్షన్ ఎయిర్ కండిషన్డ్ స్లీపర్ బెర్త్?లతో తీసుకొచ్చారు. రాత్రిపూట రైలు ప్రయాణాలను మరింత సౌకర్యవంతంగా చేయాలనే లక్ష్యంలో భాగంగా ఈ రైళ్లలో మరో ప్రత్యేకమైన ఏర్పాటు చేశారు. అదే రీమూవబుల్? బ్లాంకెట్?. సాధారణంగా రైళ్లలో రాత్రి వేళ సుదూర ప్రాణాలు చేసే వారికి ఇండియన్? రైల్వేస్? బ్లాంకెట్స్? అందజేస్తుంది. కానీ అనేక సందర్భాల్లో అవి మురికిగా ఉంటున్నాయని, వేరే వాళ్లు వాటిన బ్లాంకెట్లను తనకు ఇస్తున్నారని అనేక మంది ప్రయాణికులు ఫిర్యాదు చేసేవారు. ఇప్పుడు ఆ సమస్యను దృష్టిలో పెట్టుకొని వందే భారత్? స్లీపర్?లో డిఫరెంట్? ఐడియాతో ఇండియన్? రైల్వే ముందుకొచ్చింది. బ్లాంకెట్?ను ఓ అందమైన క్లాత్? కవర్?లో వేసుకొని హాయిగా కప్పుకోవచ్చు. ఆ బ్లాంకెట్? కవర్? ప్రతి ప్రయాణికుడికి కొత్తది ఇస్తారు. సో.. వాడిని బ్లాంకెట్? ఇస్తున్నారనే ఫిర్యాదులు ఇకపై రావు. అలాగే ఏదైతే మెయిన్? బ్లాంకెట్? ఉందో అది మురికి అవ్వదు. ఎందుకంటే దానిపై ఈ క్లాత్? కవర్? ఉంటుంది కనుక. అయితే. వందే భారత్? స్లీపర్?లో బ్లాంకెట్? ఎలా ఉంది అనే విషయంపై ఓ ప్రయాణికులు మొట్టమొదటి రివ్యూ ఇచ్చాడు. ఇంతకీ అతను దాని గురించి ఏమన్నాడంటే.. హౌరా -- కామాఖ్య (గువహతి) మధ్య నడిచే వందే భారత్ స్లీపర్ మార్గంలో ప్రయాణిస్తున్న సుకాంత్ షా అనే వ్యక్తి ఓ రీల్? షేర్? చేశాడు. రైలులో తనకు లభించిన దుప్పటిని చూపిస్తూ, అది సాధారణ దుప్పటి కంటే భిన్నంగా ఉందని అన్నాడు. దీనికి నీలం-ఆకుపచ్చ డిజైన్ ఉంది. ఉపయోగించిన దుప్పట్లు ఇస్తున్నారనే ప్రయాణీకుల ఫిర్యాదుల సమస్యను పరిష్కరించడానికి భారతీయ రైల్వేలు దుప్పటి కవర్లను అందిస్తున్నాయని అతను తెలిపాడు. దుప్పటి కవర్?పై నార్తర్న్ ఫ్రాంటియర్ రైల్వే (చీఖీ=) అధికారిక లోగో కూడా ఉందని అతను చూపించాడు. ఈ దుప్పటి కవర్లు రీమూవ??? చేయవచ్చు, శుభ్రపరచడానికి ఈజీగా ఉంటుంది. ఇవి వందే భారత్ ప్రయాణీకుల కోసం ప్రీమియం లినెన్ కిట్?లో భాగంగా వస్తాయని తెలిపాడు. ఇందులో కవర్?తో కూడిన దిండు, బెడ్?షీట్, హ్యాండ్ టవల్ కూడా ఉంటాయి. మొత్తానికి వందే భారత్? స్లీపర్?లోని బ్లాంకెట్? సౌకర్యాలు ప్రయాణికులను సంతృప్తి పరిచేలా ఉన్నాయన్న మాట.

# బంగారం ధరలపై బ్యాడ్?న్యూస్..

# మళ్లీ ధరలు పైపైకి.. ఈ రోజు ధరలు ఎలా ఉన్నాయంటే..?



అంతర్జాతీయంగా రాజకీయ అనిశ్చితి, దేశాల మధ్య ఉద్రిక్తతల క్రమంలో ప్రపంచవ్యాప్తంగా పసిడి ధరలు పెరుగుతున్నాయి. దీంతో దేశీయంగా కూడా గోల్డ్, సిల్వర్ రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి. మంగళవారం గోల్డ్ రేట్లు స్వల్పంగా పెరిగాయి. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో మంగళవారం బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. సోమవారం నుంచి ధరలు పెరుగుతూనే వస్తున్నాయి. గత వారంలో ఏకంగా రూ.3 వేలు పెరిగిన గోల్డ్ రేటు.. ఈ వారంలో కూడా హైక్ అవుతూనే ఉంది. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునేవారు షాక్?కు గురవుతున్నారు. నిన్న బంగారం ధర రూ.2 వేల మేర పెరగ్గా.. మంగళవారం కూడా పెరుగుదలను నమోదు చేశాయి. ఇవాళ స్వల్పంగానే బంగారం ధర పెరిగింది. దీంతో కొనుగోలుదారులు కాస్త ఊరట చెందుతున్నారు. జనవరి 20వ తేదీన తెలుగు రాష్ట్రాల్లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయో ఒక్కసారి చూద్దాం.

**గోల్డ్ రేట్లు ఇవే..**

హైదరాబాద్?లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,46,250 వద్ద కొనసాగుతోంది. సోమవారం ఈ ధర రూ.1,46,240గా ఉండగా.. నిన్నటితో పోలిస్తే రూ.10 మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ల ధర రూ.1,34,060 వద్ద కొనసాగుతోంది. సోమవారం దీని ధర రూ.1,34,050 వద్ద స్థిరపడింది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రేటు రూ.1,46,250గా ఉండగా..

**22 క్యారెట్ల బంగారం ధర రూ.1,34,060గా ఉంది.**

ఇక చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన గోల్డ్ రేటు రూ.1,46,740 వద్ద కొనసాగుతోంది.

సోమవారం ఈ ధర రూ.1,46,730 వద్ద స్థిరపడింది. ఇక 22 క్యారెట్ల రేటు రూ.1,34,510గా ఉండగా.. నిన్న దీని ధర రూ.1,34,500 వద్ద స్థిరపడింది. బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,250 వద్ద కొనసాగుతోండగా.. 22 బంగారం ధర రూ.1,34,060 వద్ద స్థిరపడింది.

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,400 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,34,210 వద్ద కొనసాగుతోంది

**వెండి ధరలు ఇలా..**

ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.3,05,100 వద్ద కొనసాగుతోంది. సోమవారం ఈ ధర రూ.3,05,000 వద్ద స్థిరపడింది. నిన్నటితో పోలిస్తే ఈ ధర రూ.100 పెరిగింది.

హైదరాబాద్?లో కేజీ వెండి ధర రూ.3,18,100 వద్ద కొనసాగుతోంది. నిన్న ఈ ధర రూ.3,18,000 వద్ద స్థిరపడింది.

చెన్నైలో కేజీ వెండి ధర రూ.3,18,100 వద్ద కొనసాగుతోండగా.. బెంగళూరులో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

## ట్యాక్స్? పేయర్లకు గుడ్?న్యూస్?..! వాటిలో మార్పు..

## ఏప్రిల్? 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టం?




ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ 2026 కేంద్ర బడ్జెట్?ను ప్రవేశపెట్టనున్నారు. పన్ను శ్లాబులలో మార్పులు, మధ్యతరగతికి ఉపశమనంపై అంచనాలున్నాయి. ప్రభుత్వం కొత్త పన్ను విధానంపై దృష్టి సారించింది, దీనిని మరింత ఆకర్షణీయంగా మార్చే ప్రయత్నంలో భాగంగా 2025లో రూ. 12 లక్షల వరకు ఆదాయం పన్ను రహితంగా చేసింది. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో 2026 కేంద్ర బడ్జెట్? ప్రవేశపెట్టనున్నారు. పన్ను శ్లాబులలో కచ్చితంగా మార్పు ఉంటుందని ట్యాక్స్? పేయర్లు ఆశగా ఉన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది జీతాలు, మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులు పన్ను శ్లాబులలో ఏదైనా మార్పును తెలుసుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**కొత్త పన్ను విధానం?**

ఆర్థిక మంత్రి ఆదాయపు పన్ను వ్యవస్థను సరళీకృతం చేయడం, మరింత పారదర్శకంగా మార్చడంపై దృష్టి పెట్టారు. కేంద్ర బడ్జెట్ 2020లో ప్రభుత్వం కొత్త పన్ను విధానాన్ని తీసుకువచ్చింది. ఇది పన్ను చెల్లింపుదారులకు తక్కువ పన్ను రేట్లకు బదులుగా తగ్గింపులు, మినహాయింపులను వదులుకునే అవకాశాన్ని కల్పించింది. సరళమైన మార్గాన్ని ఇష్టపడే, పెట్టుబడుల ద్వారా పన్నులను ఆదా చేసే సంక్లిష్ట ప్రక్రియ ద్వారా వెళ్లకూడదనుకునే పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించడం ఈ చర్య లక్ష్యం. అదనంగా కాలక్రమేణా కొత్త పాలనను మరింత ఆకర్షణీయంగా మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఆ విషయంలో కేంద్ర బడ్జెట్ 2025 ఈ దిశలో ఒక ప్రధాన మలుపుగా నిలిచింది. 2025 కేంద్ర బడ్జెట్?లో కొత్త పన్ను విధానంలో సంవత్సరానికి రూ. 12 లక్షల వరకు ఆదాయం పన్ను రహితంగా ఉంటుందని ప్రకటించడం ద్వారా ప్రభుత్వం మధ్యతరగతికి భారీ ఉపశమనం కల్పించింది. దానితో పాటు పన్ను స్లాబ్?లను సవరించడం ద్వారా ప్రాథమిక మినహాయింపు పరిమితిని రూ. 4 లక్షలకు పెంచారు. అదనంగా జీతం పొందే వ్యక్తులకు ప్రామాణిక మినహాయింపును ఇప్పటికే రూ. 75,000కి పెంచారు, ఇది జీతం పొందే తరగతికి ప్రత్యక్ష ఉపశమనం అందిస్తుంది.

**ఏప్రిల్ 1 నుండి..**

బడ్జెట్ 2026తో పాటు వచ్చే అవకాశం ఉన్న ఒక ముఖ్యమైన మార్పు ఏమిటంటే.. ఆదాయపు పన్ను చట్టం 2025, ఏప్రిల్ 1 నుండి అమల్లోకి రానుంది. ఇది దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానాన్ని భర్తీ చేయనుంది.

## 500 కి.మీ కంటే ఎక్కువ రేంజ్..

## టయోటా నుంచి కొత్త ఎలక్ట్రిక్ కారు!




క్యాబిన్ లేఅవుట్, ఫీచర్లు ఈ-విటారా మాదిరిగానే ఉంటాయి. టయోటా అర్బన్ క్రూయిజర్ ఈ ఫీచర్స్?తో వస్తుందని భావిస్తున్నారు. 10.1-అంగుళాల టచ్?స్క్రీన్ ఇన్ఫోటైన్?మెంట్ సిస్టమ్, వైర్?లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్?ప్లే, 10.25-అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్?ప్లే.. టయోటా అర్బన్ క్రూయిజర్ జుఎ భారతదేశంలో జనవరి 19, 2026 నుండి అందుబాటులోకి రానుంది. ఇది టయోటా సిగ్నేచర్ స్టైలింగ్?ను ప్రతిబింబించేలా కొన్ని కాస్మెటిక్ మార్పులతో రీబ్యాడ్జ్ చేసిన మారుతి సుజుకి ఇ విటారా. ఇది మిడ్-సైజ్ ఎలక్ట్రిక్ ాఖఎ విభాగంలో మహీంద్రా దీజు 6, హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్, లతో నేరుగా పోటీపడుతుంది. రాబోయే రోజుల్లో ధరలు ప్రకటించనున్నప్పటికీ, ఎలక్ట్రిక్ వాహనం బేస్ వేరియంట్ ధర దాదాపు రూ.21 లక్షలు, టాప్ వేరియంట్ ధర దాదాపు రూ.26 లక్షలు (ఎక్స్-షోరూమ్) ఉంటుందని అంచనా. అధికారిక పవర్?ట్రెయిన్ స్పెసిఫికేషన్లు, ఫీచర్లు, ఇతర వివరాలు ప్రస్తుతం రహస్యంగా ఉన్నాయి. అయితే కొత్త టయోటా ఎలక్ట్రిక్ ాఖఎ వ-ఎఖీథీ లాగానే 49ెఔష్ట్ర, 61ెఔష్ట్ర బ్యాటరీ ప్యాక్?లను ఉపయోగించే అవకాశం ఉంది. రెండు బ్యాటరీలు ఫ్రంట్-యాక్సిల్ మౌంటెడ్ ఎలక్ట్రిక్ మోటారుతో జత చేస్తుంది. చిన్న బ్యాటరీ ప్యాక్ గరిష్టంగా 144 శక్తిని ఉత్పత్తి చేస్తుంది. పెద్దది 174 శక్తిని ఉత్పత్తి చేస్తుంది. టయోటా అర్బన్ క్రూయిజర్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 500ెఎ కంటే ఎక్కువ డ్రైవింగ్ రేంజ్?ను అందిస్తుందని భావిస్తున్నారు.

**అద్భుతమైన డిజైన్:**

కొత్త టయోటా ఎలక్ట్రిక్ ాఖఎలో ఐ=ాలతో కూడిన హెడ్?లైట్లు, మధ్యలో టయోటా సిగ్నేచర్ బ్యాడ్జ్?తో కూడిన మందపాటి నలుపు ట్రిమ్ ఉంటుందని తాజా టీజర్ ధృవీకరిస్తుంది. చివరి వేరియంట్ గత సంవత్సరం ఇండియా మొబిలిటీ షోలో ప్రదర్శించిన దాదాపు పూర్తి మోడల్?ను పోలి ఉంటుంది.

**కారులో శక్తివంతమైన ఫీచర్లు :**

క్యాబిన్ లేఅవుట్, ఫీచర్లు ఈ-విటారా మాదిరిగానే ఉంటాయి. టయోటా అర్బన్ క్రూయిజర్ జుఎ ఈ ఫీచర్స్?తోచవతీతీచ వస్తుందని భావిస్తున్నారు. 10.1-అంగుళాల టచ్?స్క్రీన్ ఇన్ఫోటైన్?మెంట్ సిస్టమ్, వైర్?లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్?ప్లే, 10.25-అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్?ప్లే, ఇన్ఫినిటీ సౌండ్ సిస్టమ్, వైర్?లెస్ ఫోన్ ఛార్జర్, గ్లాస్ రూఫ్, లెవల్ 2 ఏడు ఎయిర్?బ్యాగులు, ముందు, వెనుక పార్కింగ్ సెన్సార్లు, బ్లైండ్?స్పాట్ మానిటర్?తో కూడిన 360-డిగ్రీ కెమెరా, ఆటో హోల్డ్?తో కూడిన ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్.

## ఈ 4 ప్రభుత్వ బ్యాంకుల్లో కారు కోసం చౌకైన రుణాలు.. నాలుగేళ్లకు రూ.12 లక్షల రుణానికి EMI ఎంత?




దీఖుఅని ఋతీ ాశీఖఅ: చాలా మందికి కారు కొనాలనే కల ఉంటుంది. కానీ అందరికి సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే దగ్గర తగినంత డబ్బు లేకపోవడం. మీరు కారు కొనాలంటే ప్లాన్ చేస్తుంటే ఈ నాలుగు ప్రభుత్వ బ్యాంకులుతక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నాయి.. మీరు కొత్త కారు కొనడానికి రూ.12 లక్షల రుణం తీసుకోవాలని ప్లాన్ చేస్తుంటే, అలాగే అతి తక్కువ జువీ× రేట్లు ఉండాలనుకుంటే కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇప్పటికీ అత్యంత ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. అనేక ప్రధాన ప్రభుత్వ రంగ బ్యాంకులు జనవరి 2026లో 7.40% నుండి ప్రారంభమయ్యే పోటీ కార్ లోన్ వడ్డీ రేట్లను అందించాయి. ముఖ్యంగా మంచి క్రెడిట్ స్కోర్?లు ఉన్న కస్టమర్లకు. ఈ తక్కువ వడ్డీ రేటు మీ నెలవారీ జువీ×ని తగ్గించడమే కాకుండా మీ మొత్తం వడ్డీ చెల్లింపును గణనీయంగా తగ్గిస్తుంది. ఈ బ్యాంకుల నుండి ప్రస్తుత రేట్లను తెలుసుకుందాం.

**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్:**

ప్రభుత్వ రంగ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ప్రస్తుతం సంవత్సరానికి 7.60 శాతం వడ్డీ రేటుతో కొత్త కారు రుణాన్ని అందిస్తోంది. ఈ రుణాన్ని 84 సమాన నెలవారీ వాయిదాలలో తిరిగి చెల్లించవచ్చు. ఈ రుణం జీవిత భాగస్వాములు, కొడుకులు, కుమార్తెలు, తండ్రులు, తల్లులకు అందుబాటులో ఉంది. (తండ్రి, తల్లి ఆదాయాన్ని జోడించి రుణం తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని నిర్ణయించవచ్చు).

**కెనరా బ్యాంకు:**

మీరు కెనరా బ్యాంక్ నుండి వాహన రుణం కోసం చూస్తున్నట్లయితే మీకు 7.95% వార్షిక వడ్డీకి కారు రుణం అందిస్తోంది. ఈ బ్యాంక్ నుండి కారు రుణాలపై గరిష్ట పరిమితి లేదు. కొత్త వాహనాలకు 90% వరకు ఫైనాన్సింగ్ అందుబాటులో ఉంది. ముందస్తు చెల్లింపు జరిమానా లేదు. అంతేకాకుండా సెకండ్? హ్యాండ్? వాహనాలకు ఫైనాన్సింగ్ అందుబాటులో ఉంది.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా:**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ప్రస్తుతం 7.50 శాతం నుండి ప్రారంభమయ్యే వడ్డీ రేటుకు కార్ లోన్?లను అందిస్తోంది. మీకు అద్భుతమైన జ×దీ×ూ స్కోరు ఉంటే, ఇతర అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే మీరు ఈ సరసమైన రేటుకు కార్ లోన్ పొందవచ్చు. కొత్త ఫోర్ వీలర్ కొనుగోలు చేయడానికి రుణాల కోసం, మీరు ప్రాసెసింగ్ ఫీజుగా ఫ్లాట్ రూ.1,000, +ూ చెల్లించాలి.

**బ్యాంక్ ఆఫ్ ఇండియా:**

ప్రభుత్వ రంగ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రస్తుతం కొత్త కార్ల కొనుగోళ్లకు 7.60% నుండి ప్రారంభమయ్యే వడ్డీ రేటుతో రుణాలను అందిస్తోంది. వడ్డీ రేటు రోజువారీ తగ్గింపు బ్యాలెన్స్ ఆధారంగా లెక్కిస్తారు. మీరు రుణ మొత్తంలో 0.25 శాతం వరకు ప్రాసెసింగ్ రుసుము చెల్లించాల్సి రావచ్చు. ఇది రూ.2,500 నుండి రూ.10,000 వరకు ఉంటుంది. మీరు ఎలక్ట్రిక్ వాహనాన్ని కొనుగోలు చేస్తుంటే వర్తించే ప్రాసెసింగ్ రుసుముపై మీకు 50% తగ్గింపు లభిస్తుందని బ్యాంకు తెలిపింది.

**4 సంవత్సరాలకు రూ. 12 లక్షల EMI:**

మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి 4 సంవత్సరాల కాలానికి 7.50 శాతం ప్రారంభ వడ్డీ రేటుతో కారు రుణం తీసుకుంటే మీ నెలవారీ జువీ× రూ.29,014.68 అవుతుంది. ఈ లెక్కింపు ఆధారంగా మీరు ఈ రుణంపై వడ్డీగా రూ.1,92,704.75 చెల్లిస్తారు, ఫలితంగా బ్యాంకుకు మొత్తం రూ.13,92,704.75 చెల్లిస్తారు.

## మీరు నెలకు రూ.2000 డిపాజిట్?

## చేస్తే మెచ్యూరిటీ తర్వాత ఎంత వస్తుందో తెలుసా?



ఈ పథకం కింద అనేక వర్గాల వ్యక్తులు ఖాతాను తెరవవచ్చు. పెద్దలతో పాటు 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మైనర్లు కూడా వారి స్వంత పేరుతో ఖాతాను తెరవవచ్చు. ఉమ్మడి ఖాతాలు కూడా అందుబాటులో ఉన్నాయి.. పోస్ట్ ఆఫీస్ సాధారణ ప్రజల కోసం అనేక చిన్న పొదుపు పథకాలను అందిస్తుంది. వాటిలో ముఖ్యమైనది నేషనల్ సేవింగ్స్ రికరింగ్ డిపాజిట్ ఖాతా. భారత ప్రభుత్వం మద్దతుతో ఈ పోస్ట్ ఆఫీస్ =ఐ పథకం క్రమశిక్షణ కలిగిన, సురక్షితమైన పొదుపు ఎంపిక. ఇది హామీ ఇచ్చిన రాబడిని అందిస్తుంది. మీరు తక్కువ మొత్తంతో పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. అలాగే కొంతకాలం పాటు గణనీయమైన మూలధనాన్ని నిర్మించవచ్చు.

**ఆ పథకం ఏమిటి?**

పోస్ట్ ఆఫీస్ ఆర్?డీ పథకం అనేది నెలవారీ పెట్టుబడి పథకం. దీనిలో మీరు ప్రతి నెలా 5 సంవత్సరాల (60 నెలలు) కాలానికి స్థిర మొత్తాన్ని జమ చేస్తారు. ఈ డిపాజిట్ త్రైమాసిక చక్రవడ్డీని సంపాదిస్తుంది. తక్కువ-రిస్క్, స్థిరమైన రాబడిని కోరుకునే వారికి ఇది మంచి ఎంపిక. ఈ పథకం మార్కెట్-లింక్డ్ కాదు. అందుకే ఇది స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గుల ద్వారా ప్రభావితం కాదు. చీ=×లు (నాన్-రెసిడెంట్ ఇండియన్స్) ప్రస్తుతం ఈ పథకం కింద ఖాతాలను తెరవడానికి అనుమతి ఉందని గుర్తుంచుకోండి.

**పథకం ముఖ్య లక్షణాలు:**

పోస్ట్ ఆఫీస్ ఆర్?డీ పథకం ప్రస్తుతం సంవత్సరానికి 6.7% వడ్డీ రేటును అందిస్తుంది (త్రైమాసికంగా కలిపి). పెట్టుబడి కాలం 5 సంవత్సరాలు (60 నెలలు). మీరు నెలకు రూ.100తో (రూ.10 గుణిజాలలో) పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. గరిష్ట మొత్తం పరిమితి లేదు. మీరు నగదు, చెక్ లేదా ఆన్?లైన్ బదిలీ ద్వారా డబ్బును డిపాజిట్ చేయవచ్చు. ఇంకా మీరు ఒకేసారి 5 సంవత్సరాల వరకు వాయిదాల చెల్లింపులు చేయవచ్చు. మీరు మీ పొదుపు ఖాతాను కూడా లింక్ చేయవచ్చు. మీ నెలవారీ వాయిదాను స్వయంచాలకంగా డెబిట్? అవుతుంది.

**పోస్ట్ ఆఫీస్ ఆర్?డీ ఖాతాను ఎవరు తెరవగలరు?**

ఈ పథకం కింద అనేక వర్గాల వ్యక్తులు ఖాతాను తెరవవచ్చు. పెద్దలతో పాటు 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మైనర్లు కూడా వారి స్వంత పేరుతో ఖాతాను తెరవవచ్చు. ఉమ్మడి ఖాతాలు కూడా అందుబాటులో ఉన్నాయి.

**నెలకు రూ.2000 పెట్టుబడి పెట్టడం వల్ల వచ్చే రాబడి:**

పోస్ట్ ఆఫీస్ =ఐలపై వడ్డీ త్రైమాసికానికి ఒకసారి చక్రవడ్డీ అందుతుంది. అంటే ప్రతి మూడు నెలలకు వడ్డీ జోడించడంతో అసలు మొత్తం పెరుగుతుంది. మీరు 5 సంవత్సరాల పాటు ఈ పథకంలో నెలకు రూ.2,000 జమ చేస్తే, పోస్ట్ ఆఫీస్ =ఐ కాలిక్యులేటర్ ప్రకారం, మీరు చివరికి రూ.22,732 రాబడిని అందుకుంటారు. గణన ఆధారంగా మీరు 60 నెలల్లో మొత్తం రూ.1,20,000 కూడబెట్టుకుంటారు. అంటే మీరు చివరికి రూ.1,42,732 మొత్తం కార్పస్?ను అందుకుంటారు.

# బీసీలపై కపట ప్రేమ



రాష్ట్రంలో గత కొంతకాలంగా బీసీ రిజర్వేషన్ల అంశంపై రగడ కొనసాగుతున్నది. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు పరస్పరం నెపాలను మోపుకొంటున్నాయి. కులగణన మొదలు అసెంబ్లీలో బిల్లుల ఆమోదం.. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన బంద్ ఫర్ జస్టిస్ వరకూ ఇదే వరుస. ఇక్కడే అసలు ప్రశ్న ఎదురవుతున్నది. దేశాన్ని 75 ఏండ్లుగా పాలించింది ఆ రెండు పార్టీలే. మరెందుకు ఇప్పటివరకు వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు కల్పించలేదు? ఆ ప్రయత్నం చేయలేదు? అందుకు కారణం సుస్పష్టం. బీసీలపై ఈ రెండు పార్టీలదీ కపట ప్రేమనే. ఓటు బ్యాంకు రాజకీయమే. ఇప్పుడూ పరస్పరం పోటీ పడుతున్నదీ అందుకోసమే తప్ప మరేమీ లేదు. పాలనా విధానాల పరంగా.. వెనుకబడిన వర్గాల ప్రయోజనాలను వ్యతిరేకించడంలో బీజేపీ, కాంగ్రెస్‌లది ఒకే విధానం. పేరుకే వేర్వేరు పార్టీలు కానీ పాలనా రీతులు, ఆచరించే మూల ప్రమాణాలు ఒక్కటే. ఓబీసీలను, ఎస్సీలను, ఎస్టీలను వంచించడంలో ఈ రెండు పార్టీలు దొందూ దొందే. ఒకే కుటిల నీతి. రాజ్యాధికారాన్ని సుస్థిరం చేసుకునే ఎత్తులే తప్ప బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అప్పగించే యోచనే వీటికి లేదనేది స్పష్టం. ఈ రెండు జాతీయ పార్టీలు ఆడుతున్న రాజకీయ క్రీడల్లో పావులుగా మిగులుతున్నది, దశాబ్దాలుగా దగా పడుతున్నది ఓబీసీలే. జాతీయ పార్టీల ఆ విధానాల ఫలితంగా ఓబీసీ వర్గాలు ప్రాంతీయ పార్టీలకు పట్టుకొమ్మలై నిలిచాయి. ఆ ప్రాంతీయ పార్టీలు సైతం ఓబీసీ వర్గాలకు పెద్దపీట వేశాయి. దేశంలో ఓబీసీ వర్గాలు ఎంతో కొంత రాజకీయ అవకాశాలను పొందాయంటే అది ప్రాంతీయ పార్టీల నాయకత్వంలోనే. ఇకనైనా బీసీ సంఘాలు సత్యాన్ని గ్రహించాలి. జాతీయ పార్టీలతో అంటకాగడం మానాలి. బెల్లం మాటలకే జబ్బలు చరచుకోవడం మాని వాస్తవ దృష్టితో ముందుకుసాగాలి. భావితరాలకు వాటిల్లబోయే ప్రమాదాన్ని గుర్తెరగాలి. అంతఃకలహాలతో చీలిపోక ఏకతాటిపై నిలబడాలి. అంతేకాదు, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవాలి. అవకాశాలను అందివ్వగల, అభ్యున్నతికి బాటలు వేస్తున్న, హక్కుల సాధనకు బీసీలకు బాసటగా నిలుస్తున్న, గొంతు కలుపుతున్న నూతన శక్తులతో ఏకం కావాలె. బీసీ హక్కులకు స్పష్టమైన హామీనిచ్చే ప్రజాస్వామిక, ప్రగతిశీలక పార్టీల వెంట నడవాలి. అది ఓబీసీ వర్గాలకు అత్యవసరం. జాతీయ పార్టీల వంచనను ఢీకొట్టే పాశుపతాస్త్రం. అదే దశాబ్దాల ఆకాంక్షల సాకారానికి అనుసరణీయ మార్గం.

# ఎస్వీ యూనివర్సిటీలో చిరుత సంచారం.. విద్యార్థులు అప్రమత్తంగా ఉండండి



తిరుపతి ఘాట్ రోడ్డు మార్గంలో, మెట్ల మార్గంలో అడవి జంతువులు కనిపించడం చూశాం. కానీ, ఈసారి శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ ఆవరణలో చిరుతపులి ప్రత్యక్షమైంది. శుక్రవారం సాయత్రం ప్రాంగణంలోని భవన నిర్మాణ ప్రాంతంలో కుక్కను చిరుత తరుముతున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. యూనివర్సిటీ ప్రాంగణంలోకి చిరుత రావడంతో విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. దాంతో, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వర్సిటీ అధికారులు ఆదేశించారు. బ్లాక్‌ల నుంచి విద్యార్థులెవరూ బయట ఒంటరిగా తిరగవద్దని హెచ్చరించారు. ఒకవేళ బయటకు రావాల్సి వస్తే శబ్దం చేస్తూ వెళ్లాలని సూచించారు.

# కార్తిక పౌర్ణమి రోజున ఆంక్షలు.. నిరాశలో వెనుదిరిగిన భక్తులు



హిందూ మహిళలకు పవిత్రమైన పూజల్లో ఒకటైన కార్తిక పౌర్ణమి రోజున పోలీసులు ఆంక్షలువిధించడంతో భక్తులు నిరాశకు గురయ్యారు. ప్రతియేట వేలాదిమంది ప్రజలు కార్తికపౌర్ణమి రోజున ఏపీలోని బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్‌లో సముద్ర స్నానాల కోసం భక్తులు తరలివస్తారు. ఈసారి మాత్రం పోలీసులు ఆంక్షలతో వారిని అడ్డుకున్నారు. ఇటీవల మొంథా తుపాన్ కారణంగా సముద్ర తీరాల ప్రాంతాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. వాటిలో తీర ప్రాంత గ్రామాలు, లంకల్లోకి నీరు చొచ్చుకురావడం, సముద్రపు ఒడ్డున ప్రమాదకర గోతులు ఏర్పడడంతో అధికారులు ముందస్తుగా బీచ్‌ను మూసి వేశారు. బుధవారం ఉదయం బీచ్‌కు వచ్చేందుకు యత్నించిన భక్తులను పోలీసులు అడ్డుకుని తిరిగి వెనక్కి పంపించి వేశారు. స ముద్రపు ఒడ్డున గోతులు ఏర్పడడంతో ప్రమాదాలకు ముప్పు ఉంటుందని భక్తులకు పోలీసులు వివరించారు. బాపట్ల జిల్లాలోని రామాపురం, ఓడరేవు, సూర్యలంక, పాండురంగాపురం బీచ్‌లలోకి భక్తులు, యాత్రికులు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.

# అమరావతి నిర్మాణానికి మరో 32,500 కోట్ల అప్పు చేస్తున్న ఏపీ ప్రభుత్వం..



ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంపై చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిగా దృష్టి సారించింది. రాజధాని ప్రాంత నిర్మాణం కోసం రూ.32,500 కోట్ల రుణం తీసుకోవాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో వరల్డ్ బ్యాంక్-ఏడీబీ నుంచి రూ.14వేల కోట్లను రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) రుణంగా తీసుకోనుంది. నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ నుంచి రూ.10 వేల కోట్లు, నాబార్డు నుంచి రూ.7 వేల కోట్లను రుణం తీసుకోనుంది. ఇదిలా ఉంటే ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఏపీపీఎఫ్‌సీ) నుంచి రూ.1500 కోట్ల రుణానికి సంబంధించి ఇప్పటికే సీఆర్‌డీఏ ఒప్పందం చేసుకుంది. మిగతా సంస్థలతోనూ సంప్రదింపులు జరపగా, రుణం మంజూరుకు అంగీకారం తెలిపినట్లు సమాచారం. కాగా, అమరావతి అభివృద్ధి కోసం సీఆర్‌డీఏ ఇప్పటికే వరల్డ్ బ్యాంక్, ఏడీబీల నుంచి రూ.15 వేల కోట్లు, హడ్కోనుంచి 11 వేల కోట్లు కలిపి మొత్తంగా రూ.26 వేల కోట్ల రుణం తీసుకుంది.

# ప్రొ బయోటిక్ ఆహారాలు అంటే ఏమిటి..? వీటి వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి..?



మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవ్వాలన్నా, జీర్ణ సమస్యలు లేకుండా ఉండాలన్నా జీర్ణ వ్యవస్థ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా లేకపోతే కేవలం జీర్ణ సమస్యలు మాత్రమే కాకుండా పలు ఇతర వ్యాధులు కూడా వస్తాయి. మనం తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అవకపోతే అజీర్తి వస్తుంది. అంతేకాకుండా ఆహారం కొవ్వుగా మారి పేరుకుపోతుంది. దీంతో అధిక బరువు పెరుగుతారు. ఇలా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం ఇతర వ్యాధుల వ్యాప్తికి కూడా అనుసంధానమై ఉంటుంది. కనుక జీర్ణ వ్యవస్థను ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంచుకునే ప్రయత్నం చేయాలి. అయితే అందుకు మంచి బ్యాక్టీరియా ఎంతో మేలు చేస్తుంది. మన జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా, చెడు బ్యాక్టీరియా రెండూ ఉంటాయి. కానీ మనం తినే పలు ఆహారాల వల్ల వీటి స్థాయిలు మారుతాయి. ఈ క్రమంలోనే చెడు బ్యాక్టీరియా తగ్గాలన్నా, మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందాలన్నా పలు ఆహారాలను మనం రోజూ తీసుకోవాల్సి ఉంటుంది.

### ప్రొ బయోటిక్ ఆహారాలు ఇవే..

పాలు లేదా పాల ఉత్పత్తులను ప్రో బయోటిక్ ఫుడ్స్‌గా చెబుతారు. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేయవచ్చు. రోజూ భోజనం చివర్లో పెరుగు తింటుండాలి. లేదా మజ్జిగను సైతం తాగవచ్చు. అలాగే రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలను తాగాలి. ఉదయం పరగడుపునే ఒక టీస్పూన్ నెయ్యిని తినాలి. ఈ విధంగా ఆయా ఆహారాలను తీసుకుంటుంటే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే పులిసిన ఆహారాలను తీసుకుంటున్నా ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా ఇడ్లీలు, దోశలకు పెట్టే పిండి పులిసేలా చూడాలి. అలాంటి పిండితో తయారు చేసిన ఆహారాలను తింటున్నా కూడా మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేయవచ్చు. అలాగే సోయా ఉత్పత్తులు, ఊరగాయలు, కొంబుచా టీ వంటి ఆహారాలను రోజూ తీసుకుంటున్నా కూడా మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది.

### రోగ నిరోధక వ్యవస్థకు..

మంచి బ్యాక్టీరియాను వృద్ధి చెందించే ఆహారాలను ప్రొ బయోటిక్ ఫుడ్స్‌గా పిలుస్తారు. ఇవి కేవలం జీర్ణ వ్యవస్థకు మాత్రమే కాకుండా ఇతర అవయవాలకు కూడా లాభాలను అందిస్తాయి. ప్రొ బయోటిక్ ఆహారాలను తింటుంటే అధిక బరువును చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. అలాగే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల పేగులు ఆరోగ్యంగా ఉంటాయి. జీర్ణ వ్యవస్థలో ఉండే అల్సర్లు నయం అవుతాయి. కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. పేగులకు ఉండే ఇన్‌ఫెక్షన్లను సైతం తగ్గించుకోవచ్చు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఈ ఆహారాలను రోజూ తీసుకుంటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది.

### పోషకాల శోషణకు..

ప్రొ బయోటిక్ ఆహారాలను తీసుకోవడం వల్ల హెచ్‌ఐవీ పాజిటివ్ ఉన్న వారిలో మంటను తగ్గించుకోవచ్చు. రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. ఈ విషయాలను సైంటిస్టులు ఒక అధ్యయనంలో వెల్లడించారు. ప్రొ బయోటిక్ ఆహారాలను తీసుకోవడం వల్ల అంటు వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. రోగాల నుంచి త్వరగా కోలుకుంటారు. ఇన్‌ఫెక్షన్లు త్వరగా తగ్గుతాయి. మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ముఖ్యంగా విటమిన్ ఇ, ఐరన్, సెలీనియం వంటి పోషకాలను శరీరం సరిగ్గా గ్రహిస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఇలా ప్రొ బయోటిక్ ఆహారాలు మనకు ఎంతో మేలు చేస్తాయి. కనుక వీటిని రోజూ తీసుకోవాల్సి ఉంటుంది.

# తేనెను పలు ఇంటి చిట్కాల్లో ఇలా ఉపయోగించండి.. మీ ముఖ సౌందర్యం పెరుగుతుంది..!



తేనెను మనం తరచూ ఉపయోగిస్తూనే ఉంటాం. దీన్ని పలు రకాల పానీయాల్లో కలిపి సేవిస్తుంటారు. కొందరు తేనెను నేరుగా తింటుంటారు కూడా. ఆయుర్వేద ప్రకారం తేనె అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. తేనెను రోజూ తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. పలు వ్యాధులకు తేనె ఔషధంగా పనిచేస్తుంది. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల తేనె మనకు అనేక లాభాలను అందిస్తుంది. అయితే తేనె వల్ల వ్యాధులు నయం అవడమే కాదు, చర్మ సౌందర్యం కూడా మెరుగు పడుతుంది. చర్మానికి సంబంధించి మనకు కలిగే అనేక రకాల సమస్యలను, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో తేనె పనిచేస్తుంది. ఇందుకు గాను పలు పదార్థాలతో కలిపి తేనెను పలు ఇంటి చిట్కాల్లో ఉపయోగించాల్సి ఉంటుంది. దీంతో చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

### తేనె, ఆలివ్ ఆయిల్..

ఒక టీస్పూన్ తేనెను తీసుకుని ముఖానికి రాసి 30 నిమిషాల పాటు అలాగే ఉంచి తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. రోజూ ఇలా చేయడం వల్ల ముఖం కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ఉండే మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. వృద్ధాప్య ఛాయలు తొలగిపోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే ఒక టేబుల్ స్పూన్ మజ్జిగ, ఒక టీస్పూన్ తేనె, ఒక గుడ్డు పచ్చ సొన కలిపి మిశ్రమంగా చేసి దాన్ని ముఖానికి రాయాలి. 20 నిమిషాల తరువాత కడిగేయాలి. వారంలో 2-3 సార్లు ఇలా చేస్తుండాలి. దీని వల్ల కూడా ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ చిట్కాను పాటిస్తుంటే ముఖ సౌందర్యం పెరుగుతుంది. చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. అదేవిధంగా కొద్దిగా తేనె, ఆలివ్ నూనెలను తీసుకుని కలిపి మిశ్రమంగా చేయాలి. దాన్ని ముఖానికి రాసి కొంత సేపటి తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుండడం వల్ల ముఖంపై ఉండే మొటిమలు, ముడతలు తగ్గి ముఖం ప్రకాశిస్తుంది.

### బాదంపప్పు పొడితో..

రెండు టేబుల్ స్పూన్ల బాదం పప్పు పొడి, అంతే మోతాదులో తేనెలను కలిపి మిశ్రమంగా చేసి ముఖంపై రాయాలి. తరువాత కొంత సేపు ఆగి గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా చేస్తుండడం వల్ల ముఖంపై ఉండే మృతకణాలు పోతాయి. చర్మానికి తేమ లభిస్తుంది. పొడి చర్మం ఉన్నవారికి ఇది మేలు చేస్తుంది. చర్మం తేమగా మారి కాంతివంతంగా ఉంటుంది. అదేవిధంగా ఒక టీస్పూన్ తేనె, ఒక టీస్పూన్ ఆలివ్ ఆయిల్, నిమ్మరసంలను కలిపి ముఖంపై రాయాలి. 20 నిమిషాల తరువాత కడిగేయాలి. తరచూ ఇలా చేస్తుంటే చర్మం మృదువుగా, తేమగా మారుతుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. అదేవిధంగా ఒక టేబుల్ స్పూన్ తేనె, పావు టీస్పూన్ పసుపు, అర టీస్పూన్ పెరుగును తీసుకుని కలిపి ముఖానికి రాయాలి. 15 నిమిషాల పాటు ఉంచాక కడిగేయాలి. ఈ చిట్కాను తరచూ పాటిస్తుంటే ముఖంపై ఉండే ఎరుపుదనం పోతుంది. ఎండ వల్ల కందిపోయిన చర్మం తిరిగి సాధారణ స్థితికి వస్తుంది. మొటిమలు తగ్గిపోతాయి.

### తేనె, నిమ్మరసం..

తేనె, ఓట్స్‌ను ఉపయోగించి కూడా ముఖ సౌందర్యాన్ని పెంచుకోవచ్చు. ఇందుకు గాను ఒక టేబుల్ స్పూన్ తేనె తీసుకుని అందులో అంతే మోతాదులో ఓట్స్ పొడి, 1 టీస్పూన్ నీళ్లు లేదా పాలను వేసి కలిపి మెత్తని పేస్ట్‌లా తయారు చేయాలి. దీన్ని ముఖానికి రాసి 10 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఈ చిట్కా వల్ల ముఖంపై ఉండే మృత చర్మ కణాలు తొలగిపోతాయి. అతిగా ఉండే నూనె తొలగిపోతుంది. జిడ్డు చర్మం ఉన్నవారికి ఈ చిట్కా మేలు చేస్తుంది. ముఖం కాంతివంతంగా మారుతుంది. అదేవిధంగా ఒక టీస్పూన్ తేనె, అర టీస్పూన్ నిమ్మరసం తీసుకుని కలిపి మిశ్రమంగా చేసి దాన్ని ముఖానికి రాయాలి. 10 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఈ చిట్కా వల్ల ముఖానికి తేమ లభిస్తుంది. చర్మం మృదువుగా మారి కాంతివంతంగా కనిపిస్తుంది. ఇలా తేనెతో పలు చిట్కాలను పాటించడం వల్ల ముఖ సౌందర్యాన్ని సులభంగా పెంచుకోవచ్చు.

# ఏడేండ్ల పోరాట ఫలితం



ఇద్దరికి మించి పిల్లలుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధనను ఎత్తివేస్తూ గత నెల 23న రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఆమోదించడం హర్షణీయం. రాష్ట్రంలో స్థానికసంస్థల ఎన్నికల్లో పోటీచేసే వారికి ఇద్దరు పిల్లల నిబంధన సెక్షన్: 21/3. చట్టం, 1995, మే 31 (2018)ను రద్దు కోసం ఏడేండ్లుగా పోరాటం చేస్తున్నాను. నా ఏడేండ్ల పోరాటం ఇన్నాళ్లకు విజయం సాధించినందుకు ఆనందంగా ఉన్నది. ఇద్దరికి మించి పిల్లలున్న నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత నా లాంటి ఇద్దరికంటే ఎక్కువ పిల్లలున్న తల్లిదండ్రులకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో పలు రాజకీయ పార్టీలలో మేం కార్యకర్తలుగానే మిగిలిపోయాం. ఇంకో విచిత్రమేమంటే.. రాష్ట్రంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, రాజ్యసభ సభ్యులకు, మంత్రులకు, ముఖ్యమంత్రి, గవర్నర్ లాంటి చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించే, పదవులు అనుభవించే వీళ్లకు జనాభాను నియంత్రించవలసిన అవసరం లేదట. ఎంతమంది పిల్లలున్నా వీరు ఎన్నికల్లో యథేచ్ఛగా పోటీ చేయవచ్చు, పదవులు అనుభవించవచ్చట. ఈ చట్టాన్ని నాటి పాలకులు తమకు చుట్టంగా మార్చుకున్నారు. కానీ, ఎలాంటి చట్టాలు చేసే అవకాశం లేని వార్డుమెంబర్లు, సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, నీటి తీరువా, డైరెక్టర్, చైర్మన్ పదవులకు పోటీ చేసేవారు మాత్రమే రాష్ట్ర జనాభాను తగ్గించాలంటూ దురుద్దేశంతో దుర్మార్గపు జీవో జారీచేయటం విడ్డూరం. ఈ జీవో కారణంగా ఎంతోమంది యువతీ యువకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అర్హతను కోల్పోయారు. పోటీచేయడం కోసం రేషన్‌కార్డ్‌లో ముగ్గురు పిల్లలు కలిగినా ఇద్దరే పిల్లలున్నారని చెప్పి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసినవారు కోకొల్లలు. మూడోసారి భార్య గర్భం దాల్చితే అబార్షన్లు చేయించినోళ్లు ఉన్నారు. మూడో సంతానాన్ని అమ్ముకున్నోళ్లూ ఉన్నారు. ఇంకొందరు ఇద్దరు పిల్లల తర్వాత కు.ని. ఆపరేషన్లు చేయించుకున్నోళ్లూ ఉన్నారు. అలా కు.ని. చేయించుకున్న వాళ్లు తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటాలు చేసినవారే. వారు గ్రామాల్లో పోటీచేస్తే సునాయాసంగా గెలిచే సత్తా ఉన్నప్పటికీ పిల్లల నిబంధన ఉండటంతో ప్రజాప్రతినిధులు అయ్యే అవకాశాన్ని వాళ్లు కోల్పోయారు. నేనే కాదు, నాతో పాటు చాలామందే రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అవకాశాన్ని కోల్పోయారు. మా లాంటి దౌర్భాగ్య స్థితి రాబోవు తరాలవారికి రాకూడదనే ఉద్దేశంతోనే నేను స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అవకాశాన్ని కల్పించాలని పోరాడాను. ఇద్దరు పిల్లల నిబంధనను ఖండించాను. రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని ఎత్తివేయాలని పోరాడాను.

# రైలు వెనుక ఉండే ఈ ‌ఁ మార్క్ అనేది చిన్న కథ కాదు..! అది ఒక లైఫ్ సేవింగ్ సిగ్నల్! తెలిస్తే ఔరా అనాల్సిందే..




మనం రైల్వే స్టేషన్‌లో ఉన్నప్పుడు లేదా రైలు వెళ్తున్నప్పుడు గమనిస్తే, చివరి బోగీ వెనుక పసుపు రంగులో పెద్ద ఁ గుర్తు కనిపిస్తుంది. చాలా మంది ఇది కేవలం ఒక అలంకరణ లేదా గుర్తు అనుకుంటారు. కానీ, భారతీయ రైల్వే వ్యవస్థలో దీనికి అత్యంత ప్రాధాన్యత ఉంది. ఇది రైల్వే సిబ్బందికి, ప్రయాణికుల భద్రతకు సంబంధించిన ఒక కీలకమైన సంకేతం. అదేంటో ఇప్పుడు చూద్దాం.. మనం రైలు ప్రయాణం చేస్తున్నప్పుడు లేదా ప్లాట్‌ఫారమ్ మీద నిలబడినప్పుడు వెళ్తున్న రైలు చివరి బోగీ వెనుక పసుపు రంగులో ఉండే పెద్ద ఁ గుర్తును చూసే ఉంటాం. చాలా మంది ఇది కేవలం రైలు ముగిసిందని చెప్పే గుర్తు అనుకుంటారు. కానీ, రైల్వే పరిభాషలో దీనికి ఒక లోతైన, కీలకమైన భద్రతా అర్థం ఉంది. ఇది కేవలం ఒక గుర్తు మాత్రమే కాదు, రైల్వే అధికారులకు, సిబ్బందికి ఇచ్చే ఒక ముఖ్యమైన సంకేతం. అదేంటంటే.. రైలు చివరి బోగీపై ఉండే పెద్ద ఁ గుర్తు భారతీయ రైల్వే అనుసరించే అతి ముఖ్యమైన భద్రతా సంకేతం. ఈ పసుపు రంగు గుర్తు, రైలు తన అన్ని బోగీలతో కలిసి పూర్తిస్థాయిలో ప్రయాణిస్తోందని స్టేషన్ సిబ్బందికి సూచిస్తుంది. రైలు పట్టాలపై ప్రయాణిస్తున్నప్పుడు కొన్నిసార్లు సాంకేతిక కారణాల వల్ల లేదా లింక్ విఫలమవ్వడం వల్ల మధ్యలో బోగీలు విడిపోయే ప్రమాదం ఉంటుంది. ఒకవేళ రైలు ఇంజిన్ కొన్ని బోగీలను లాక్కెళ్లి, మిగిలినవి పట్టాలపైనే ఉండిపోతే వెనుక వచ్చే రైలు వాటిని ఢీకొనే అవకాశం ఉంది. స్టేషన్ మాస్టర్ లేదా గేట్ మ్యాన్ రైలు వెళ్తున్నప్పుడు ఈ ఁ గుర్తును గమనిస్తారు. ఈ గుర్తు కనిపిస్తే, రైలు క్షేమంగా అన్ని బోగీలతో దాటిందని వారు నిర్ధారించుకుంటారు.

ప్రమాద హెచ్చరిక:

ఒకవేళ రైలు వెనుక ఈ X గుర్తు కనిపించకపోతే, అధికారులు వెంటనే అప్రమత్తమవుతారు. దాని అర్థం రైలు మధ్యలో విడిపోయిందని. వెంటనే ఆ మార్గంలో వచ్చే ఇతర రైళ్లను నిలిపివేసి, విడిపోయిన బోగీలను వెతికే చర్యలు చేపడతారు. ఈ చిన్న గుర్తు పెద్ద రైలు ప్రమాదాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. గుర్తుతో పాటు, మీరు గమనిస్తే ఒక చిన్న బోర్డుపై ూఎ అని రాసి ఉంటుంది. దీనికి అర్థం ూఖర్ ఎవవ్రఱఙ్రీవ (చివరి వాహనం). రాత్రి వేళల్లో ఈ X గుర్తు లేదా ూఎ బోర్డు కంటికి కనిపించవు. అందుకే రైలు వెనుక భాగంలో ఒక ఎరుపు రంగు లైట్ నిరంతరం బ్లింక్ అవుతూ ఉంటుంది. ఇది రాత్రి పూట సిబ్బందికి, వెనుక వచ్చే రైలు డ్రైవర్లకు అది చివరి బోగీ అని సూచిస్తుంది. భారతీయ రైల్వేలో ఎన్నో అత్యాధునిక సాంకేతిక మార్పులు వచ్చినప్పటికీ, దశాబ్దాలుగా వస్తున్న ఈ X గుర్తు సంప్రదాయం ఇప్పటికీ అత్యంత నమ్మదగిన భద్రతా పద్ధతిగా కొనసాగుతోంది. తదుపరి సారి మీరు రైలును చూసినప్పుడు, ఈ చిన్న పసుపు రంగు గుర్తు వెనుక ఉన్న ఇంతటి పెద్ద బాధ్యతను తప్పక గుర్తు చేసుకోండి.

# ఎండ నుంచి రాగానే ఏసీ గదిలోకి వెళ్తున్నారా? ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాల్సిన విషయాలు




మండుతున్న ఎండల్లో బయట తిరిగి రాగానే ఏసీ గదిలోకి వెళ్తే వచ్చే ఆ కిక్కే వేరు. కానీ ఆ హాయి వెనుక కొన్ని ఆరోగ్య సమస్యలు పొంచి ఉన్నాయని మీకు తెలుసా.? ఎండ నుంచి రాగానే చల్లటి ఏసీ రూమ్‌లోకి వెళ్లడం వల్ల.. మనం తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో ఈ కథనంలో తెలుసుకోండి. వేసవి కాలం వచ్చిందంటే చాలు.. ఎండ వేడికి తట్టుకోలేక అంతా ఏసీలకు అలవాటు పడిపోతుంటారు. బయట తిరిగి రాగానే వెంటనే ఏసీ స్విచ్ ఆన్ చేసి దాని ముందు కూర్చుంటే చాలా రిలీఫ్‌గా అనిపిస్తుంది. అయితే, ఈ చిన్న అలవాటు మీ ఆరోగ్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా మన శరీరం బయట ఉన్న ఉష్ణోగ్రతకు అనుగుణంగా తనను తాను సర్దుబాటు చేసుకుంటుంది. మనం ఎండలో ఉన్నప్పుడు చెమట పట్టడం, రక్తనాళాల వ్యాకోచం వంటి ప్రక్రియల ద్వారా శరీరం స్థిరమైన ఉష్ణోగ్రతను మెయింటెన్ చేస్తుంది. ఇది మన శరీరంలో ఉండే ఒక సహజమైన రక్షణ మెకానిజం. ఎండ నుంచి రాగానే ఒక్కసారిగా అతి తక్కువ ఉష్ణోగ్రత ఉండే ఏసీ గదిలోకి వెళ్లినప్పుడు, మన శరీరంలోని ఆ రక్షణ మెకానిజమ్స్ దెబ్బతింటాయి. టెంపరేచర్‌లో వచ్చే ఈ ఆకస్మిక మార్పుల వల్ల జలుబు, దగ్గు లాంటి సమస్యలతో పాటు తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా, ఇది మన రోగనిరోధక శక్తిపై కూడా ప్రభావం చూపుతుంది.

**ఏం చేయాలి?**

ఎండ నుంచి ఇంటికి వచ్చిన వెంటనే కాసేపు నీడలో లేదా ఫ్యాన్ కింద కూర్చోవాలి. శరీర ఉష్ణోగ్రత కాస్త సాధారణ స్థితికి వచ్చిన తర్వాత మాత్రమే ఏసీ గదిలోకి వెళ్లడం సురక్షితం. అలాగే ఏసీ గదిలోకి వెళ్ళే ముందే అతిగా చల్లగా ఉన్న నీటిని తాగడం కూడా మంచిది కాదు. కొద్ది నిమిషాల వ్యవధి ఇచ్చి వెళ్లడం వల్ల మీరు ఆరోగ్య సమస్యల బారిన పడకుండా ఉంటారు.

# ప్రపంచంలోనే అత్యంత వెడల్పైన సొరంగం ఎక్కడుందో తెలుసా? మన దేశంలోనే..!



ఔఱఎవర్ ఎబఅఅవశ్రీ: ప్రపంచంలోనే అత్యంత వెడల్పైన భూగర్భ సొరంగాన్ని నిర్మించి హైదరాబాద్‌కు చెందిన నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది. ఈ ప్రాజెక్టులో అత్యంత క్లిష్టమైన నిర్మాణాలను చేపట్టింది: జంట సొరంగాలు: 10.67 కిలోమీటర్ల పొడవైన ఐదు వరుసల.. తెలుగు రాష్ట్రాల ఇంజినీరింగ్ సత్తా ప్రపంచ వేదికపై మరోసారి చాటిచెప్పబడింది. మహారాష్ట్రలోని ముంబయి-పుణె ఎక్స్‌ప్రెస్ వే 'మిస్సింగ్ లింక్' ప్రాజెక్టులో భాగంగా, ప్రపంచంలోనే అత్యంత వెడల్పైన భూగర్భ సొరంగాన్ని నిర్మించి హైదరాబాద్‌కు చెందిన నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది.

**ఏమిటీ మిస్సింగ్ లింక్ ప్రాజెక్టు?**

ముంబయి పుణె నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం 13.3 కిలోమీటర్ల పొడవైన 'మిస్సింగ్ లింక్' ప్రాజెక్టును చేపట్టింది. ఈ మార్గం అందుబాటులోకి రావడం వల్ల సమయం ఆదా అవుతుంది. ప్రయాణ కాలం దాదాపు 30 నిమిషాలు తగ్గుతుంది.

ట్రాఫిక్ కష్టాలకు స్వస్తి: ఖండాలా ఘాట్లలో ఎదురయ్యే విపరీతమైన ట్రాఫిక్ రద్దీని, ప్రమాదాలను తప్పించుకోవచ్చు.

ప్రాజెక్టు అద్భుతాలు : నవయుగ ఇంజినీరింగ్ ఈ ప్రాజెక్టులో అత్యంత క్లిష్టమైన నిర్మాణాలను చేపట్టింది: జంట సొరంగాలు: 10.67 కిలోమీటర్ల పొడవైన ఐదు వరుసల (5-శ్రీఱఅవం) జంట సొరంగాలను నిర్మించారు.

ప్రపంచ రికార్డు: ఈ సొరంగాల వెడల్పు 22.33 మీటర్లు. ఇది ప్రపంచంలోనే అత్యంత వెడల్పైన సొరంగ మార్గంగా రికార్డు సృష్టించింది.

సహ్యాద్రి పర్వతాల్లోని కఠినమైన బసాల్ట్ శిలలను ఛేదించి, 85 లక్షల టన్నుల రాతిని తవ్వి తీశారు. దీనికోసం ఇంజినీర్లు, కార్మికులు సుమారు 90 లక్షల పనిగంటలు వెచ్చించారు.

సామగ్రి: 7,600 టన్నుల ఉక్కును, 1.1 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్‌ను ఈ నిర్మాణం కోసం వినియోగించారు. హైదరాబాద్ సంస్థ నవయుగ నిర్మించిన ఈ సొరంగ మార్గం భారతదేశ మౌలిక సదుపాయాల రంగంలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. ఇది కేవలం ఒక దారి మాత్రమే కాదు, మన ఇంజినీర్ల పట్టుదలకు నిదర్శనం.

# 30 ఏళ్ల రుణాన్ని కేవలం 17 ఏళ్లలోనే తీర్చేయొచ్చు ఎలాగో తెలిస్తే ఆశ్చర్యపోతారు..!












మీరు బ్యాంకు నుంచి హోమ్ తీసుకుంటే ఏళ్ల తరబడి చెల్లించాల్సిన పరిస్థితి ఉంటుంది. కానీ చిన్నపాటి ట్రిక్స్‌తో 30 ఏళ్ల పాటు చెల్లించే రుణాన్ని కేవలం 17 ఏళ్లలోనే చెల్లించే పద్ధతి గురించి తెలిస్తే మీరే ఆశ్చర్యపోతారు. అది ఎలా సాధ్యమో తెలుసుకుందాం..

చాలా మంది సొంత ఇల్లు అనే కలను నెరవేర్చుకోవడానికి ఇల్లు కట్టుకోవడానికి లేదా కొనడానికి బ్యాంకుల నుండి గృహ రుణాలు తీసుకుంటారు. అయితే, ఆ రుణ భారం దాన్ని తిరిగి చెల్లించేటప్పుడే తెలుస్తుంది. రుణాన్ని త్వరగా, సులభంగా ఎలా తిరిగి చెల్లించాలో తెలియక చాలా మంది ఇబ్బంది పడుతుంటారు.

**1 / 5**

సాధారణంగా బ్యాంకులు అందించే గృహ రుణాలపై అధిక వడ్డీ రేట్లు ఉంటాయి. దీని కారణంగా రుణాన్ని తిరిగి చెల్లించడానికి చాలా సంవత్సరాలు పడుతుంది. ఈ పరిస్థితిలో 30 సంవత్సరాల రుణాన్ని 17 సంవత్సరాలలో ఎలా తిరిగి చెల్లించాలో, వడ్డీని తగ్గించడం ద్వారా తక్కువ ఎలా చెల్లించాలో చూద్దాం.

**2 / 5**

ఉదాహరణకు.. ఒక వ్యక్తి రూ. 50 లక్షల గృహ రుణం తీసుకున్నారని అనుకుందాం. ఆ రుణంపై 8 శాతం వడ్డీ రేటు, 30 సంవత్సరాల తిరిగి చెల్లింపు వ్యవధి ఉందని అనుకుందాం. ఈ సందర్భంలో నెలవారీ వాయిదా రూ. 36,688 అవుతుంది.

**3 / 5**

దీని అర్థం ఏమిటంటే.. ఒకవేళ ఆ వ్యక్తి 20 సంవత్సరాలలో రుణాన్ని తిరిగి చెల్లించాలని నిర్ణయించుకుంటే అతను నెలవారీ వాయిదాలలో రూ. 41,822 చెల్లించాల్సి ఉంటుంది. తిరిగి చెల్లించే కాలాన్ని 30 సంవత్సరాల నుండి 20 సంవత్సరాలకు తగ్గించడం ద్వారా తిరిగి చెల్లించే కాలం తగ్గడమే కాకుండా, వడ్డీ కూడా గణనీయంగా తగ్గుతుంది. దీనికి అదనంగా ప్రతి నెలా ఒక అదనపు వాయిదా చెల్లించడం వల్ల మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయి.

**4 / 5**

సంవత్సరానికి 12 నెలవారీ వాయిదాలకు అదనంగా మరో నెలవారీ వాయిదా చెల్లించడం వల్ల మీ రుణాన్ని వేగంగా తీర్చవచ్చు. అంటే, సంవత్సరానికి 12 నెలవారీ వాయిదాలకు బదులుగా 13 నెలవారీ వాయిదాలు చెల్లించడం వల్ల 30 ఏళ్ల రుణాన్ని కేవలం 17 ఏళ్లలోనే తిరిగి చెల్లించవచ్చు.

# సింగిల్ ఛార్జ్‌తో 710 కి.మీ. రేంజ్ 9 నిమిషాల్లో 97% ఛార్జ్ అమ్మకాల్లో దుమ్మురేపుతున్న ఎలక్ట్రిక్ కారు..!



కొలతల పరంగా ఈ కారు 4,850 మిమీ పొడవు, 1,910 మిమీ వెడల్పు, 1,670 మిమీ ఎత్తు ఉంటుంది. దీని వీల్‌బేస్ (చక్రాల మధ్య దూరం) 2,840 మిమీగా ఉండి, లోపల మరింత స్థలాన్ని అందిస్తుంది. చైనాలో ఇది టెస్లా మోడల్ వై, ఎక్స్‌పెంగ్.. ఎలక్ట్రిక్ కార్లు వాటి అద్భుతమైన రేంజ్, వేగవంతమైన ఛార్జింగ్ కారణంగా ప్రసిద్ధి చెందుతున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ దీ్ఱ, చైనాలో తన కొత్త సాంగ్ అల్ట్రా జుఎని విడుదల చేసింది. ఈ ఎలక్ట్రిక్ ూఖఎ మార్కెట్లోకి వచ్చిన వెంటనే సంచలనం సృష్టించింది. ఈ కారుకు ఒక నెలలోనే 60 వేలకు పైగా ఆర్డర్లు వచ్చాయి. దీని అతిపెద్ద ప్రత్యేకత దాని సూపర్ ఫాస్ట్ ఛార్జింగ్. ఇది స్మార్ట్‌ఫోన్‌లాగా కారును కనురెప్పపాటులో ఛార్జ్ చేస్తుంది. ఈ ఎలక్ట్రిక్ కారును 9 నిమిషాల్లో 97% వరకు ఛార్జ్ చేయవచ్చని, అలాగే ఒకే ఛార్జ్‌పై 710 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదని కంపెనీ చెబుతోంది. దీని ఫీచర్ల గురించి తెలుసుకుందాం.

పొడవు, వెడల్పు, ఎత్తు:

కొలతల పరంగా ఈ కారు 4,850 మిమీ పొడవు, 1,910 మిమీ వెడల్పు, 1,670 మిమీ ఎత్తు ఉంటుంది. దీని వీల్‌బేస్ (చక్రాల మధ్య దూరం) 2,840 మిమీగా ఉండి, లోపల మరింత స్థలాన్ని అందిస్తుంది. చైనాలో ఇది టెస్లా మోడల్ వై, ఎక్స్‌పెంగ్ జి6 వంటి కార్లతో పోటీపడుతుంది.

మే 2న అందరి ఫోన్‌లలో సైరన్ శబ్దం.. ఎందుకు? కంగారు పడకండి.. అసలు

ఎలెక్ట్రెక్ నివేదిక ( రిఫరెన్స్ ) ప్రకారం.. బీవైడీ ఈ కారు ప్రారంభ ధరను కేవలం 151,900 యువాన్‌లుగా నిర్ణయించింది. భారతీయ రూపాయలలో ఇది సుమారు రూ.2.1 మిలియన్లకు సమానం. ఇది చాలా ఆకర్షణీయమైన ధర. అందుకే ఈ ఎలక్ట్రిక్ కారు విడుదలైన మొదటి వారంలోనే 10,000కు పైగా ఆర్డర్‌లను, ఒక నెలలో 61,240 బుకింగ్‌లను పొందింది.

**5 నిమిషాల సూపర్ ఫాస్ట్ ఛార్జింగ్**

BYD కొత్త బ్లేడ్ బ్యాటరీ 2.0, ఫ్లాష్ ఛార్జింగ్ టెక్నాలజీని ఉపయోగించే ఈ ఎలక్ట్రిక్ కారు ఛార్జింగ్ వేగం దీని ప్రధాన ఆకర్షణ.

ఫ్లాష్ ఛార్జింగ్ కారు కేవలం 5 నిమిషాల్లో 10% నుండి 70% వరకు ఛార్జ్ అవుతుంది. 97% ఛార్జ్ అవ్వడానికి కేవలం 9 నిమిషాలు పడుతుంది. చల్లని వాతావరణంలో సమర్థవంతమైనది. 30 డిగ్రీల సెల్సియస్ అంతటి చల్లని ఉష్ణోగ్రతలలో కూడా ఛార్జ్ అవ్వడానికి కేవలం 12 నిమిషాలు పడుతుంది.

**శక్తివంతమైన బ్యాటరీ, రేంజ్:**

ఈ SUV రెండు బ్యాటరీ ఆప్షన్‌లతో వస్తుంది. అవి ఈ కింది విధంగా ఉన్నాయి.

68.4 kWh ప్యాక్ -- ఒకే పూర్తి ఛార్జ్‌తో 605 కి.మీ.ల వరకు ప్రయాణించగలదు.

82.7 kWh ప్యాక్ -- ఈ మోడల్ ఒకే ఛార్జ్‌పై 710 కి.మీ.ల ప్రయాణ పరిధిని అందిస్తుంది.

శక్తి -- దీని వెనుక భాగంలో 362 ఠ్రజూ శక్తిని ఉత్పత్తి చేసే శక్తివంతమైన ఎలక్ట్రిక్ మోటార్ ఉంది.

హై-టెక్ ఫీచర్లు, ఇంటీరియర్స్

స్క్రీన్ : కారు లోపల, డ్రైవర్ కోసం ఒక పెద్ద 15.6-అంగుళాల టచ్‌స్క్రీన్, 10.25-అంగుళాల డిజిటల్ డిస్‌ప్లేతో పాటు, 26-అంగుళాల హెడ్-అప్ డిస్‌ప్లే కూడా ఉంది.

స్మార్ట్ డ్రైవింగ్: ఇందులో గాడ్స్ ఐ అనే ఒక ప్రత్యేకమైన వ్యవస్థ ఉంది. దీనిలో 27 సెన్సార్లు, LiDAR ఉన్నాయి. ఇది కారును హైవేలపై, నగరంలో స్వయంప్రతిపత్తితో (లెవెల్ 3 ADAS) నడపడానికి, దానంతట అదే పార్క్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

# హైదరాబాద్‌లో ఫ్లాట్ కొంటున్నారా.? మీరు ఫైనాన్సియల్ సూసైడ్ చేసుకున్నట్టే..



ముప్పై ఏళ్లు రాకముందే సొంత ఇల్లు, లగ్జరీ లైఫ్ స్టైల్.. వినడానికి చాలా బాగుంది కదా? కానీ ఇదే మీ జీవితంలో అతిపెద్ద ఫైనాన్షియల్ తప్పు కావచ్చని మీకు తెలుసా? మిడిల్ క్లాస్ వాళ్లు చేస్తున్న పొరపాట్లను కళ్ళకు కట్టినట్లు బిజినెస్ నిపుణులు వివరించారు. ఈ రోజుల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం రాగానే అందరూ చేస్తున్న మొదటి పని హోమ్ లోన్ తీసుకుని ఇల్లు కొనడం. కానీ, ఇది సంపదను సృష్టించడం కాదు, ఒక లైఫ్ లాంగ్ లయబిలిటీని(అప్పును) నెత్తిన వేసుకోవడమే అంటున్నారు బిజినెస్ నిపుణులు. ఫైనాన్షియల్ ప్లానింగ్ అంటే కేవలం డబ్బు దాచుకోవడం కాదు, సరైన సమయంలో సరైన చోట పెట్టుబడి పెట్టడం.

**అపార్ట్‌మెంట్ కొంటున్నారా? జాగ్రత్త!**

హైదరాబాద్ లాంటి నగరాల్లో హై-రైజ్ అపార్ట్‌మెంట్లలో కోట్లు పెట్టి ఫ్లాట్లు కొనేవారు ఒక విషయాన్ని గమనించాలి. మీరు కోటిన్నర పెట్టి కొన్న ఫ్లాట్‌లో మీకు వచ్చే అన్ డివైడెడ్ ల్యాండ్ షేర్(ఖఱూ) కేవలం 15-18 గజాలు మాత్రమే. అంటే రేపు ఆ బిల్డింగ్ పాతబడితే, మీ దగ్గర మిగిలేది ఆ కొద్దిపాటి భూమి మాత్రమే. అపార్ట్‌మెంట్ అనేది డిప్రిషియేటింగ్ అసెట్(విలువ తగ్గే ఆస్తి). దీనివల్ల మీరు ధనవంతులు అవ్వడం కంటే, అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదమే ఎక్కువ అని హెచ్చరించారు.

**అత్యాశే అసలు శత్రువు..**

ట్రేడింగ్‌లో రాత్రికి రాత్రే కోట్లు సంపాదించాలనే అత్యాశ వల్ల చాలామంది ఉన్నది పోగొట్టుకుంటున్నారు. రూపాయి వడ్డీ వచ్చే చోట పది రూపాయల వడ్డీ ఆశించడం అంటే మీ గొయ్యి మీరే తవ్వుకోవడమే. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు 40 ఏళ్ల తర్వాత తమ ఉద్యోగం ఉంటుందో లేదో తెలియని పరిస్థితిలో, భారీ హోమ్ లోన్లు పెట్టుకోవడం "ఫైనాన్షియల్ సూసైడ్" వంటిదేనని బిజినెస్ నిపుణులు ఘాటుగా విమర్శించారు.

**సరైన ప్లానింగ్ అంటే ఏంటి?**

పెళ్లి, పిల్లల చదువు, రిటైర్మెంట్.. ఇవన్నీ ఒక పద్ధతి ప్రకారం జరగాలి. పెళ్లికి ముందే ఇల్లు ఉండాలనే సొసైటల్ ప్రెషర్ వల్ల యువత జీవితాలను రిస్క్‌లో పడేస్తున్నారు. పెళ్లి చేసే ముందు అబ్బాయికి ఆస్తి ఉందా అని చూడటం కంటే, రేపు ఉద్యోగం పోతే కనీసం రెండు ఏళ్లు ఇబ్బంది లేకుండా బతకడానికి అవసరమైన 'లిక్విడ్ క్యాష్' ఉందా అనేది చూడటం ముఖ్యమని నిపుణులు సూచించారు.

# జీక్యూ కవర్‌పేజీపై కృతి స్టన్నింగ్ లుక్





వెండితెరపై తన అద్భుత నటనతో కోట్లాదిమంది అభిమానుల మనసు గెలుచుకున్న నటి కృతి సనన్ ఇప్పుడు వ్యాపార రంగంలోనూ అప్రతిహతంగా దూసుకుపోతోంది. ఇటీవల ముంబైలో జరిగిన ప్రతిష్టాత్మక -ఫెమినా బ్యూటీ అవార్డ్స్ 2026- వేడుకలో -బ్యూటీ అంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్- పురస్కారాన్ని అందుకున్నారు. కేవలం గ్లామర్ ప్రపంచానికే పరిమితం కాకుండా.. ఒక పారిశ్రామికవేత్తగా కృతి సాధిస్తున్న విజయాలు సినిమా రంగానికి ఆవల తనకు ఉన్న బలమైన పనితనాన్ని నిరూపిస్తున్నాయి. స్కిన్ కేర్ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ కృతి ప్రారంభించిన వ్యాపార ప్రయాణం ఇప్పుడు ఒక మైలురాయిని చేరుకుంది. కృతి సనన్ స్థాపించిన స్కిన్ కేర్ బ్రాండ్ -హైఫన్- అనతి కాలంలోనే సౌందర్య సాధనాల పరిశ్రమలో బలమైన ముద్ర వేసింది. సాధారణంగా సెలబ్రిటీలు బ్రాండ్ అంబాసిడర్లుగా మాత్రమే వ్యవహరిస్తుంటారు.. కానీ కృతి మాత్రం అందుకు భిన్నంగా ఉత్పత్తుల అభివృద్ధి.. బ్రాండ్ విజన్ .. క్వాలిటీ కంట్రోల్ వంటి విషయాల్లో స్వయంగా పాల్గొంటున్నారు. శరీరతత్వాన్ని బట్టి హై-పెర్ఫార్మింగ్ సన్‌స్క్రీన్‌లు, బారియర్ రిపేర్ క్రీమ్‌లు - గ్లో బూస్టింగ్ సీరమ్స్ వంటి వినూత్న ఉత్పత్తులను పరిచయం చేస్తూ వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకున్నారు. తన వ్యాపారాన్ని సామాన్యులకు చేరువ చేయడంలో కృతి అనుసరిస్తున్న వ్యూహాలు అద్భుతమనే చెప్పాలి. ఈ రంగంలో ఇప్పటికే పోటీపడుతున్న దీపిక పదుకొనే, కత్రిన లాంటి సీనియర్లకు భిన్నంగా కృతి తన బ్రాండ్ ని సక్సెస్ చేయడంలో సఫలమైంది. సామాన్యుల చర్మ సమస్యలను అర్థం చేసుకుంటూ.. అందరికీ అందు బాటులో ఉండే ధరలలో నాణ్యమైన ఉత్పత్తులను అందిం చడంలో విజయ వంతమైంది. ఈ పారదర్శకతే తనను ఒక సక్సెస్ ఫుల్ అంట్రప్రెన్యూర్‌గా నిలబెట్టింది. వ్యాపారవేత్తగా బిజీగా ఉన్నా.. కృతి తన గ్లామర్ ప్రపంచాన్ని ఏమాత్రం విస్మరించడం లేదు. తాజాగా ప్రఖ్యాత -జీక్యూ- (+ు) మ్యాగజైన్ కవర్ పేజీపై అదిరిపోయే డిజైనర్ లుక్ తో మెరిసిపోయింది. కృతి రెడ్ టాప్- షార్ట్స్ ధరించి ఇచ్చిన పోజులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సమ్మర్ కి అనుగుణంగా ఉండే విభిన్నమైన డిజైనర్ దుస్తులను ధరించి ఫోజులిచ్చింది. ఈ బ్యూటీ ఆకర్షణీయమైన రూపంతో పాటు .. తను షేర్ చేస్తున్న వ్యక్తిగత విషయాలు కూడా నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. తాను మనసున్న -రొమాంటిక్- వ్యక్తినని, ప్రేమ - సంబంధాల విషయంలో నమ్మకానికి, నిబద్ధతకు, నిజాయితీకి తాను అత్యంత ప్రాధాన్యతనిస్తానని ఈ సందర్భంగా కృతి వెల్లడించారు. ూశ్రీంశీ =ఘుఃు - రెండు సినిమాలకే సూపర్‌స్టార్లా? జెన్‌్గకి అమీషా కోటింగ్! సినిమా రంగంలో అగ్ర హీరోయిన్‌గా రాణిస్తూనే.. వ్యాపార రంగంలో నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతున్న కృతి సనన్ ప్రయాణం బహుముఖ ప్రజ్ఞకు నిదర్శనం. ఒకవైపు కళాత్మక రంగం.. మరోవైపు సాంకేతికతతో కూడిన స్కిన్ కేర్ బిజినెస్.. రెండింటినీ సమతుల్యం చేస్తూ ఈ బ్యూటీ సాగిస్తున్న ప్రస్థానం నేటి యువతకు గొప్ప స్ఫూర్తినిస్తోంది. పట్టుదల.. స్పష్టమైన విజన్ ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని కృతి సనన్ నిరూపిస్తున్నారు. 2026లో కృతి అందుకున్న ఈ పురస్కారం కెరీర్‌లో మరొక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది. కాక్ టెయిల్ 2లో కృతి సనన్ నయా గ్లామర్‌లి 2026 జూన్ 19న విడుదల కాబోతున్న -కాక్ టెయిల్ 2- చిత్రంలో కృతి సనన్ అల్లీ అనే అత్యంత స్టైలిష్- బోల్డ్ పాత్రలో కనిపిస్తోంది. ఈ సినిమా 2012 నాటి ఒరిజినల్ చిత్రానికి సీక్వెల్ కాకపోయినా అదే తరహా ఆధునిక స్నేహబంధాలు.. క్రిటికల్ ప్రేమ కథాంశంతో రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రోమోలలో కృతి లుక్స్ చూస్తుంటే తన కెరీర్‌లోనే అత్యంత గ్లామరస్ పాత్రను పోషిస్తున్నట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా షాహిద్ కపూర్‌తో ఈ బ్యూటీ ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఇది వీరిద్దరి కలయికలో వస్తున్న రెండో చిత్రం కావడం విశేషం. హోమీ అదజానియా దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో కృతి పాత్ర కేవలం అందానికే పరిమితం కాకుండా.. భావోద్వేగాల పరంగా కూడా ఎంతో డెప్త్ తో ఉంటుందని సమాచారం. రష్మిక మందన్నతో కలిసి కృతి చేసే సందడి .. నేటి తరం యువత ఆలోచనా ధోరణిని ప్రతిబింబించే నటన సినిమాపై భారీ అంచనాలను పెంచేసింది. అల్లీ పాత్ర తో కృతి సనన్ ఒక అర్బన్ ఐకాన్‌గా తనదైన ముద్ర వేయడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద తన సత్తాను మరోసారి చాటుకోవడానికి సిద్ధమవుతోంది.

## థియేటర్లోనే కాదు ఓటీటీలో కూడా దూసుకుపోతున్న డెకాయిట్..

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన క్రేజీ యాక్షన్ డ్రామా 'డెకాయిట్' బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. థియేటర్లలో రూ. 50 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ చిత్రం, ఇప్పుడు ఓటీటీలోనూ అదే జోరు చూపిస్తోంది. అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ మూవీ, విడుదలైన తక్కువ సమయంలోనే టాప్-1 పొజిషన్‌కు చేరుకొని రికార్డులు సృష్టిస్తోంది. ఈ రొమాంటిక్ రివేంజ్ డ్రామాకు ఆడియన్స్ బ్రహ్మరథం పడుతున్నారు.

ఆ విశేషాలు చూద్దాం .. ప్రైమ్‌లో నంబర్ వన్ ట్రెండింగ్:

నిన్నటి నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ మొదలైన 'డెకాయిట్' సినిమా, ప్రస్తుతం ఇండియాలోనే నంబర్ వన్ మూవీగా దూసుకుపోతోంది. థియేటర్లలో మిస్ అయిన వారితో పాటు, ఇప్పటికే చూసిన వారు కూడా శేష్ పెర్ఫార్మెన్స్ కోసం మరోసారి ఓటీటీలో వీక్షిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ సినిమా టాప్ ట్రెండింగ్‌లో నిలవడం విశేషం.

బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ: ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ మొదటి రోజే రూ. 15 కోట్లు రాబట్టి ట్రేడ్ వర్గాలను విస్మయానికి గురిచేసింది. కేవలం మూడు రోజుల్లోనే రూ. 34.77




కోట్లు వసూలు చేసిన ఈ సినిమా, ఫుల్ రన్‌లో రూ. 50 కోట్లకు పైగా కలెక్ట్ చేసి నిర్మాతలకు భారీ లాభాలను అందించింది. అడివి శేష్ కెరీర్‌లో మరో అద్భుతమైన హిట్ సినిమాగా ఇది నిలిచిపోయింది.

శేష్ నటన.. మృణాల్ గ్లామర్: సినిమా ఇంత పెద్ద సక్సెస్ కావడానికి ప్రధాన కారణం అడివి శేష్ అద్భుతమైన యాక్షన్, మృణాల్ ఠాకూర్ గ్లామర్ అని చెప్పాలి. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ విలన్‌గా తనదైన నటనతో సినిమాకు వెయిట్ పెంచారు. ఇక ప్రకాష్ రాజ్, సునీల్ వంటి అనుభవజ్ఞులైన నటులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. డెకాయిట్' చిత్రంలో హరిదాస్ పాత్ర కోసం అడివి శేష్ తన బాడీ లాంగ్వేజ్‌ను పూర్తిస్థాయిలో మార్చుకుని ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. మదనపల్లి యాసలో ఆయన పలికిన డైలాగులు, యాక్షన్ సీన్స్‌లో చూపించిన పౌరుషం వెండితెరపై అద్భుతంగా పండాయి. ఇక జూలియట్‌గా మృణాల్ ఠాకూర్ తన కళ్లతోనే భావోద్వేగాలను పండిస్తూ మరోసారి నటిగా మెస్మరైజ్ చేసింది .

భీమ్స్ మ్యూజిక్ హైలైట్: సినిమాకు భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం ఒక పెద్ద ఎసెట్. ముఖ్యంగా 'చిచ్చు బుడ్డి' సాంగ్ యూట్యూబ్‌లో ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉంటూ మాస్ ఆడియన్స్‌ను ఉర్రూతలూగిస్తోంది. ఇక బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాలోని యాక్షన్ సీన్లను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లింది. అన్నపూర్ణ స్టూడియోస్ మరియు ఎస్ఎస్ క్రియేషన్స్ సంయుక్తంగా ఈ భారీ చిత్రాన్ని నిర్మించాయి. మొత్తానికి 'డెకాయిట్' మూవీ అడివి శేష్ ఖాతాలో మరో గర్వించదగ్గ సినిమాగా చేరిపోయింది. థియేటర్లలో సృష్టించిన ప్రభంజనం కంటే ఓటీటీలో వస్తున్న రెస్పాన్స్ చూసి ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక వరుసగా ఆరు విజయాలను అందుకున్న అడివి శేష్, ఈ 'డెకాయిట్' మూవీతో తన సక్సెస్ స్ట్రీక్‌ను కొనసాగిస్తూ థియేటర్లలోనే కాకుండా ఇప్పుడు ఓటీటీలో కూడా రికార్డులు సృష్టిస్తున్నారు. ఇక మీరు కనుక పక్కా రొమాంటిక్ రివేంజ్ డ్రామాను చూడాలనుకుంటే వెంటనే అమెజాన్ ప్రైమ్‌లో 'డెకాయిట్' చూసేయండి.

## రౌడీ జనార్ధన్: గుండెలపై కాలుమోపిన ప్రేయసి..
## ఆకట్టుకుంటున్న స్పెషల్ పోస్టర్!

విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా 'రౌడీ జనార్ధన' చిత్రం నుండి విడుదలైన స్పెషల్ పోస్టర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. రవికిరణ్ కోలా దర్శకత్వంలో వస్తున్న ఈ రూరల్ యాక్షన్ డ్రామాలో విజయ్ ఊరమాస్ లుక్‌లో కనిపిస్తున్నారు. వర్షంలో తుపాకీ పట్టుకున్న విజయ్ గుండెలపై హీరోయిన్ కీర్తి సురేష్ కాలు పెట్టిన తీరు, సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ప్రేమ ముందు ఎంతటి రౌడీ అయినా తలవంచక తప్పదని ఈ పోస్టర్ చెప్పకనే చెబుతోంది. ఆ విశేషాలు చూద్దాం.. బర్త్ డే స్పెషల్ అదిరిపోయింది: రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ పుట్టినరోజు అంటే ఫ్యాన్స్‌కు పండగే. ఈసారి ఆ పండగను రెట్టింపు చేస్తూ 'రౌడీ జనార్ధన' టీమ్ ఒక అదిరిపోయే పోస్టర్‌ను వదిలింది. "ప్రపంచంతో పోరాడే వ్యక్తి.. ప్రేమకు మాత్రమే లొంగిపోతాడు" అనే క్యాప్షన్‌తో వచ్చిన ఈ పోస్టర్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. గత ఏడాది 'కింగ్‌డమ్' సినిమాతో మెప్పించిన విజయ్, ఇప్పుడు ఈ సరికొత్త లుక్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. గుండెలపై కాలు.. ఆసక్తికరమైన లుక్: ఈ స్పెషల్ పోస్టర్‌లో ఒక వైపు వర్షం కురుస్తుంటే, విజయ్ దేవరకొండ తుపాకీ పట్టుకుని చాలా సీరియస్‌గా కూర్చుని ఉన్నారు. అయితే అందరి దృష్టిని ఆకర్షించింది మాత్రం




విజయ్ గుండెలపై ఉన్న హీరోయిన్ కీర్తి సురేష్ కాలు. కేవలం ఇక కాలును మాత్రమే చూపిస్తూ మేకర్స్ క్రియేట్ చేసిన ఈ ఇంట్రెస్టింగ్ షాట్, వీరిద్దరి మధ్య సినిమాలో ఎలాంటి కెమిస్ట్రీ ఉండబోతుందోనని ఆడియన్స్ చర్చించుకునేలా చేస్తోంది. మాస్ యాక్షన్ మూవీ: ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన గ్లింప్స్‌లో విజయ్ బాడీ లాంగ్వేజ్, కండలు తిరిగిన దేహం, ఒళ్లంతా రక్తపు మరకలతో కనిపించి అందరినీ భయపెట్టారు. "గాయపడిన వ్యక్తి యొక్క జీవిత చరిత్ర" అనే ట్యాగ్‌లైన్ చూస్తుంటే, ఇది ఒక పవర్‌ఫుల్ రివెంజ్ డ్రామా అని అర్థమవుతోంది. ఇక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పెళ్లి తర్వాత వరుస సినిమాలు: ఈ ఏడాది విజయ్ దేవరకొండకు చాలా ప్రత్యేకం. రష్మిక మందన్నతో పెళ్లి చేసుకుని వార్తల్లో నిలిచిన విజయ్, ఇప్పుడు వృత్తిపరంగా కూడా ఫుల్ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఇక ఆయన చేతిలో 'రణబలి'తో పాటు 'రౌడీ జనార్ధన' వంటి భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ రెండు సినిమాలు కూడా ఇదే ఏడాది విడుదల కానుండటంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. మొత్తానికి 'రౌడీ జనార్ధన' పోస్టర్ చూస్తుంటే విజయ్ దేవరకొండ తన మార్క్ యాక్షన్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసేలా కనిపిస్తున్నారు. డిసెంబర్ 2026లో విడుదల కానున్న ఈ సినిమా కోసం సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. మరి ఈ రౌడీ జనార్ధన తన ప్రేయసి ముందు ఎలా లొంగిపోతాడో చూడాలంటే సినిమా వచ్చే వరకు ఆగాల్సిందే!

## 'ప్రేమం' నుంచి 'రామాయణం' వరకు
### - సాయిపల్లవి సూపర్ జర్నీ!

టాలీవుడ్ క్వీన్ సాయి పల్లవి గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. గ్లామర్ హంగామాకు దూరంగా, కేవలం తన సహజసిద్ధమైన నటనతో కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్న నటి. మలయాళ చిత్రం 'ప్రేమం'తో మొదలైన ఆమె ప్రయాణం, నేడు బాలీవుడ్ భారీ ప్రాజెక్ట్ 'రామాయణం' వరకు చేరింది. డాన్స్‌లో అద్భుతమైన గ్రేస్, పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్‌తో 'లేడీ పవర్ స్టార్'గా ఎదిగిన సాయి పల్లవి పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఆమె సక్సెస్ ఫుల్ కెరీర్ గురించి ఆసక్తికర విశేషాలు మీకోసం. డాన్స్ షో నుంచి డాక్టర్ వరకు: సాయి పల్లవి ప్రయాణం చాలా ఆసక్తికరంగా సాగింది. చిన్నతనం నుంచే డాన్స్ అంటే ప్రాణం కావడంతో పలు రియాలిటీ షోలలో పాల్గొని తన ప్రతిభను చాటుకుంది. అయితే, కేవలం సినిమాలకే పరిమితం కాకుండా చదువులోనూ రాణించింది. జార్జియాలో ఎంబీబీఎస్ పూర్తి చేసి డాక్టర్ పట్టా పుచ్చుకుంది. డాక్టర్‌గా సేవలు అందించాల్సిన ఈమె, అనుకోకుండా సినీ రంగంలోకి అడుగుపెట్టి స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. 'మలర్' టీచర్‌గా మెప్పించి.. 'భానుమతి'గా ఫిదా చేసి: ఇక 2015లో వచ్చిన 'ప్రేమం' సినిమాలో మలర్ టీచర్ పాత్రతో దక్షిణాది మొత్తం తన వైపు తిప్పుకుంది సాయి పల్లవి. మేకప్ లేకుండా, సహజంగా కనిపిస్తూనే ప్రేక్షకులను మాయ చేసింది. ఇక ఆ తర్వాత శేఖర్ కమ్ముల 'ఫిదా' చిత్రంతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. ఇందులో తెలంగాణ యాసలో మాట్లాడుతూ, "హైబ్రిడ్ పిల్ల"గా తెలుగు ఆడియన్స్‌ను తన నటనతో, డాన్స్‌తో నిజంగానే ఫిదా చేసేసింది. గ్లామర్ షోకు దూరం.. నటనకే ప్రాధాన్యం: సాయి పల్లవి రూటే సెపరేట్. ఇతర హీరోయిన్లలాగా గ్లామర్ పాత్రలకు ఆమె ప్రాధాన్యత ఇవ్వదు. తన పాత్రకు కథలో ఎంత ఇంపార్టెన్స్ ఉంది అనేదే చూస్తుంది. అందుకే ఆమెను అభిమానులు గౌరవంగా 'లేడీ పవర్ స్టార్' అని పిలుచుకుంటారు. గత ఏడాది 'అమరన్', 'తండేల్' వంటి చిత్రాలతో వరుస విజయాలను అందుకుని టాలీవుడ్, కోలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా దూసుకుపోతోంది. బాలీవుడ్ ఎంట్రీ.. సీతమ్మగా సాయి పల్లవి: ప్రస్తుతం సాయి పల్లవి క్రేజ్ దేశవ్యాప్తంగా పెరిగింది. నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం'లో ఆమె సీతగా నటిస్తోంది. ఇక మే 1న విడుదలైన 'ఏక్ దిన్' (తెలుగులో ఒక రోజు) బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా, ఆమె నటనకు మాత్రం మంచి మార్కులే పడ్డాయి. డబ్బు, గ్లామర్ కంటే విలువలున్న సినిమాలకే ప్రాధాన్యత ఇచ్చే సాయి పల్లవి, నేటి తరం నటీమణులకు ఒక రోల్ మోడల్. 'ప్రేమం' నుంచి 'రామాయణం' వరకు ఆమె సాగించిన ఈ ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకం. రాబోయే రోజుల్లో సీతమ్మగా ఆమె వెండితెరపై ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలని ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. హ్యాపీ బర్త్ డే సాయి పల్లవి.



## షోకేస్‌లో బొమ్మలా మిల్కీ బ్యూటీ
## నేటి తరానికి సవాల్ విసిరే ఈ భామ ఫ్యాషన్ సెన్స్...



దశాబ్దాలు గడిచినా... పోటీలో ఎందరు తారలు ఉన్నా -మిల్కీ వైట్ బ్యూటీ- తమన్నా భాటియా క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. నేటి తరానికి సవాల్ విసిరే ఈ భామ ఫ్యాషన్ సెన్స్... ఎప్పటికప్పుడు తనను తాను కొత్తగా ఆవిష్కరించుకునే తీరు తమన్నాను అగ్రస్థానంలో నిలబెడుతున్నాయి. ముంబై నుంచి టాలీవుడ్ వరకు సాగిన ఈ బ్యూటీ ప్రయాణంలో ఎన్నో పరిణతి చెందిన పాత్రలతో ప్రేక్షకులను మైమరిపించింది. ప్రస్తుతం తెలుగు, తమిళంతో పాటు బాలీవుడ్‌లోనూ వరుస ప్రాజెక్టులతో ఈ మిల్కీ బ్యూటీ బిజీగా గడుపుతోంది. ఇటీవల ప్రముఖ డిజైనర్ రాహుల్ మిశ్రా రూపొందించిన ఐవరీ పర్ల్ కేప్ డ్రెస్‌లో తమన్నా మెరిసిన తీరు ఫ్యాషన్ ప్రపంచాన్ని అబ్బురపరిచింది. ముత్యాల మధ్య మంచి ముత్యంలా మిల్కీ లుక్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. కోర్సెట్-స్టైల్ బాడీస్ - ముత్యాలతో అలంకరించిన కేప్ తమన్నాకు ఒక ప్రత్యేకమైన హుందాతనాన్ని తెచ్చిపెట్టాయి. ఈ అవుట్‌ఫిట్‌లో తమన్నా షోకేస్‌లో ఉంచిన అందమైన బొమ్మలా కనిపిస్తూ ఫ్యాషన్ ప్రియుల నీరాజనాలు అందుకుంటోంది. తమన్నా మేకప్ - స్టైలింగ్ కూడా ఈ లుక్‌కు మరింత అందాన్ని జోడించాయి. సింపుల్ మేకప్, లూజ్ వేవీ హెయిర్‌స్టైల్.. మెరిసే తెల్లటి హీల్స్ తమన్నాలోని యూనిక్ నెస్‌ని ఎలివేట్ చేశాయి. కేవలం అందం మాత్రమే కాదు... తన ఆహార్యంలో తమన్నా చూపే వైవిధ్యం తనను గ్లోబల్ ఐకాన్‌గా మారుస్తోంది. రెండు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో తమన్నా సాధించిన ఈ ఎత్తు కచ్చితంగా తన పట్టుదలకు... ఫ్యాషన్ పై తనకు ఉన్న అభిరుచికి నిదర్శనం. తమన్నా ప్రస్తుత సినిమా విషయానికి వస్తే.. ఈ సంవత్సరం తమన్నా కెరీర్‌లో అత్యంత కీలకమైనదిగా మారుతోంది. తమన్నా నటించిన -ఓ రోమియో- ఫిబ్రవరిలో విడుదలైన సంగతి తెలిసిందే. షాహిద్ సరస నటించిన ఈ చిత్రానికి మిశ్రమ స్పందనలు వచ్చినా... తమన్నా గ్లామర్ కి మంచి గుర్తింపు దక్కింది. తదుపరి ఆగస్టులో విడుదల కానున్న -వివాన్ - ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్-, అజయ్ దేవగన్ తో చేస్తున్న -రేంజర్-పై చాలా ఆశలే పెట్టుకుంది. రేంజర్ డిసెంబర్ 4న విడుదల కానుంది. వీటితో పాటు తమిళంలో యేన్ ఎండ్రు కాదల్ ఎన్బెన్, పురుషన్ లాంటి చిత్రాలలో నటిస్తోంది.



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com